16 పేజీలు అణా: సం|| చందా రు 4: R. No. M. 3152.

# జమీన్ రైతు

పల్లెటూళ్లకు వార్తల నందిచ్చే జాతీయ వార పత్రిక.

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 22—3—40. | సంచిక 12

# అజదు అధ్యక్షోపన్యాసం

## ఇండియా హక్కు ఏమిటి అనేదే మన సూటి ప్రశ్న-

### బ్రిటిషువారు విడదీసి పాలించుపద్ధతిని వదలలేదు

### ముస్లిములు హిందువులు ఒక జాతివారే!

భారతదేశ విజయం "ఐకమత్యం, క్రమశిక్షణ, గాంధి నాయకత్వమందు పూర్తి విశ్వాసం మీద నాధారపడివుంది"

"నేడు మనం చాలా క్లిష్టపరిస్థితుల్లోవున్నాము. సరియైనమార్గంలో అడుగువేస్తే పరమావధిక దగ్గిరచేరగలము. తప్పటడుగులువేస్తే మరికొన్ని చిక్కులు కలుగుతాయి. మత సమస్యను రాజకీయ సమస్యతో ముడిపెట్టి యుద్ధాన్ని బ్రిటిషువారు మరుగు పరుస్తున్నారు. పరాధీనదశ నింకను కొంత కాలము జరుగనిమ్మని ఇండియా వూరుకోనదు. అల్పసంఖ్యాక సమస్యా పరిష్కారానికి కాంగ్రెసు సూచించిన మార్గానికి మించినది లేదు"—

### ప్రస్తుత పరిస్థితి.

మనం పరమావధికి దగ్గిర పడుతూన్నకొద్దీ మన పోరాటం మరింత తీవ్రస్వరూపం దాల్చుతుంటుంది. పరిస్థితులు త్వరితగమనంతో సాగుతున్నందున మనం పరమావధిక దగ్గిరగా చేరుతున్నాముగాని ఇందువలన మనకు క్రొత్తచిక్కులు యేర్పడు తున్నాయి. నేడు మనం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నాము. సరియైన మార్గంలో ఒక్క అడుగువేస్తే పరమావధికి దగ్గిర చేరగలము. లేక తప్పటడుగువేస్తే మరికొన్ని చిక్కులు సంభవించగలవు.

ప్రస్తుతం మనం విశ్వపౌరులుగా ఉన్నప్పటికిన్నీ బయటి ప్రపంచంలో జరుగుచుండే రాజకీయాలతో సంబంధం లేకుండా వుండజాలము. స్వదేశ పరిమితులలో జరుగుచుండే విషయాలకే కట్టుబడి వుండకుండా ప్రపంచంలోని బయటి పరిస్థితులనుకూడా కనిపెట్టుతుండాలి. బయటి దేశాలలోని పరిస్థితులవలన భారతదేశ పరిస్థితులలోకూడా మార్పు యేర్పడక తప్పదు.

### విసుగెత్తింది.

నాజీ, ఫాసిస్టు తత్వాలను భారతదేశం సహించలేదుగాని బ్రిటిషు సామ్రాజ్యతత్వంతో నేదేశం విసుగెత్తిపోయింది. ఇలాగ భారతదేశం సహజమైన స్వాతంత్ర్య హక్కు లేకుండా వున్నంత కాలమూ, బ్రిటిషు సామ్రాజ్య తత్వం అన్ని లాంఛనాల తోనూ సంపూర్ణ వికాసం పొందగలదు కాబట్టి బ్రిటిషు సామ్రాజ్య తత్వ ఉన్నతికోసం భారతదేశం ఎన్నడూ సహాయం చేయదు! కాంగ్రెసు తీర్మానాలలో ఈవిషయం స్పష్టం చేయబడుతూవుంది.

1935 ఇండియా చట్టాన్ని బ్రిటిషు ప్రభుత్వం నిర్బంధంగా భారతీయుల నెత్తిన రుద్దింది. కాని ఈసమయంలో కాంగ్రెసుపోరాటం సలుప పూనలేదు. ఒక స్థిరమైన షరతుమీదనే కాంగ్రెసు మంత్రివర్గాలు యేర్పడ్డాయి. కాని బ్రిటిషువారి పద్ధతులలో అణుమాత్రం మార్పుకూడా కనుపడలేదు. భారతదేశాభిప్రాయాన్ని తెలుసుకోడానికి అవకాశమైనా యివ్వకుండా బ్రిటను యుద్ధాన్ని ప్రకటించింది.

### ఇండియా అధోగతి.

బ్రిటిషు సామ్రాజ్యంలోని యితర దేశాలకు యుద్ధంగురించి నిర్ణయించుకోడానికి స్వాతంత్ర్యం యివ్వబడివుంది. కనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు, దక్షిణఆఫ్రికా, ఐర్లాండు దేశాలు యుద్ధవిషయంలో బయటివారి జోక్యం లేకుండా స్వతంత్రంగా నిర్ణయించుకున్నాయి. ఐర్లాండు తటస్థంగా వుండిపోయింది. కాని ఇండియాను తెలుపకుండానే యుద్ధంలోకి లాగివేయబడింది.

### గతమహాసంగ్రామ ఫలితం.

గత మహాసంగ్రామా నంతరం ఇంగ్లాండు ఫ్రాన్సులు విజయంతో మత్తెక్కిపోయి ప్రతీకారానికి దారితీసే చర్యను అవలంబించినాయి. ఆ ప్రతీకారమే రామరామ ఇటలీలో ఫాసిజముగాను, జర్మనీలో నాజీతత్వంగాను ప్రబలినాయి. పశుబలంతో కూడుకున్న నియంతృత్వాలు పట్టపగ్గాలులేకుండా చెలరేగి ప్రపంచశాంతిని, స్వాతంత్ర్యాన్ని సవాలుచేయడం ప్రారంభించినాయి. ఈవిధంగా ప్రపంచం రెండు శత్రుపక్షాలుక్రింద యేర్పడిపోయింది. చెంబర్లేను ప్రభుత్వానికి ఫాసిస్టు ఇటలీ, నాజీ జర్మనీలకన్నా సోవియటు రష్యా ఉండడం చాలా అనర్థకంగావుంది. అంతేకాకుండా బ్రిటను ఫాసిస్టు, నాజీతత్వాలు అభివృద్ధిచెందడానికే అవకాశం ఇచ్చినట్లు స్పష్టంగా దానివైఖరినిబట్టి తెలుస్తూనేవుంది. అబిసీనియా, స్పెయిను, ఆస్ట్రియా, జెకోస్లావేకియా ఆల్బేనియా అనే స్వతంత్రదేశాలు మాయమై పోయినాయి. గ్రేటు బ్రిటను అనిశ్చిత వైఖరితో స్వాతంత్ర్య విధ్వంసనకే తోడుపడింది. ఇదివరలో చిన్నజాతుల స్వాతంత్ర్యకోసం గావిస్తున్న మొరలను బ్రిటను మానివేసి స్వాతంత్ర్యం, ప్రజాశాంతి, ప్రజాపాలన ఉద్ధరణ అని క్రొత్త వాక్యాలు ప్రయోగిస్తూంది.

### ఇండియా కోరిక.

సెప్టెంబరు 3-వ తేదీన యుద్ధ ప్రకటన జరిగింది. కాని కాంగ్రెసు అతి జాగ్రత్తగా హృదయాన్ని, మనస్సును కనిపెట్టుతూ, ఉద్యమాన్ని చురుకు చెయ్యాలన్న వాంఛలను అణచివేసుకుంటూ వస్తూ, ప్రతి అంశాన్ని విస్పష్టంగా ఆలోచించుకొని నేటిదినం చర్య తీసుకొనింది. దీనివల్ల ఇదే సరియైనచర్య అని భారతదేశం తల యెత్తి ప్రపంచానికి చెప్పగలుగుచున్నది.

క్రిందటి యుద్ధంలో జరిగినట్లుగాక ఇప్పుడు అనర్థంకలుగకుండా స్వాతంత్ర్యం, ప్రజాపాలన, శాంతి. వీటిని రక్షించి నూతన ప్రపంచవ్యవస్థ యేర్పరచడమే బ్రిటనుకు ఉద్దేశమైనట్లయితే యీ యుద్ధ ఫలితంగా భారతదేశ భవిష్యత్తు ఏమవుతుందో అడిగి తెలుసుకోడానికి భారతదేశానికి హక్కు ఉంది.

### కాంగ్రెసు కోరిక.

కాంగ్రెసు వర్కింగుకమిటీ తన కోర్కెను ఒక ప్రకటన రూపంగా సెప్టెంబరు 14 తేదీన తెలిపింది. ఈప్రకటన సత్యం, న్యాయం మీద ఆధారపడివుంది గనుక దానిని ఎవ్వరూ కాదనలేరు. సైన్యబలం ఉన్నన్ని గర్వం దాంకేనే ఈ ప్రకటనను నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. స్వాతంత్ర్యం, ప్రజాక్షేమం, చిన్నజాతుల స్వతంత్రం, స్వయం నిర్ణయం, ఆయుధ విసర్జన, నానాజాతిసమితి, అంతర్జాతీయ శాంతి, మొదలైన పెద్దపెద్ద పేర్లుచెప్పి, దాయిచేసి ప్రపంచాన్ని వంచించినారు. చివరకి ఆమాటలన్నీ అసత్యాలని తేలిపోయినాయి. మరల జాతుల నన్నిటిని రక్తంలోనూ, యుద్ధజ్వాలలోనూ ముంచుతున్నారు. అయితే మనం న్యాయాన్ని కనిపెట్టుకొని, యిదంతా ఎందుకు జరుగుతుందనీ, దీనివలన మన భవిష్యత్తు ఎలాగ ఏర్పడుతుందనీ మనం అడుగకూడదా?

కొరవ ప్రక్క పేజీలో—

# అజాదు అధ్యక్షోపన్యాసం

## బ్రిటిష్ సమాధానం.

కాంగ్రెసు కోర్కెకు సమాధానంగా బ్రిటిష్ తరఫున అనేక ప్రకటనలు వరుసగా బయలుదేరినాయి. రాజప్రతినిధిగావించిన ప్రకటన డొంకతిరుగుడుగావుంది. 'స్వాతంత్ర్యం', 'ప్రజాపాలన' అనేపదాలు కూడ దానిలో లేవు. 1919 చట్టం, 1935 చట్టంలోని ఉపోద్ఘాతాలలో తెలుపబడిన విషయాలే మరల వల్లించబడ్డాయిగాని, యేలాటి అభివృద్ధిగాని, మార్పుగాని కనిపించలేదు. దాని మూలకంగా కాంగ్రెసు మంత్రులు రాజీనామా యిచ్చారు.

## ఇంగ్లండు దృక్పథం.

ఇంగ్లాండు దృక్పథం యేమాత్రం మారలేదని మనకు స్పష్టంగా జవాబువచ్చింది. సామ్రాజ్యవాద వైఖరిలో మార్పులేదు. సాధ్యమైనంత త్వరలో ఇండియా అధినివేశ పతిపత్తి పొందాలని బ్రిటిష్ ప్రభుత్వం కోరుచున్నదని మనలను నమ్మమన్నారు. బ్రిటిష్ప్రభుత్వం లోగడ యీకోరికతో గాని, దాని తీవ్రతతో గాని మనకు తెలుపును ఇప్పుడు వీరుచాలాఆదుర్దాగావున్నారని తెలుసుకుంటున్నాము. అయితే బ్రిటన్ కోరికతో గాని, దాని తీవ్రతతో గాని మనకు పనిలేదు. మన మూలమైన ప్రశ్న ఇండియా హక్కు ఏమిటి అనేది. తన భావిని తాను నిర్ణయించుకోవాలనే ప్రశ్నమీదనే మిగిలిన అన్ని ప్రశ్నలూ ఆధారపడుతాయి. ఇండియా సమస్యకు ఇదే పునాదిరాయి.

ఇప్పుడు వేసిన అడుగునుంచి ముందుకు పోవడమా, వెనక్కి పోవడమా అనేది నేటిప్రశ్న. అడుగువేసినతర్వాత మరి ఆగడం వుండదు. ఆ పని మనంచేయం. కాబట్టి మనం ముందుకే పోతాం.

## క్రొత్త చైతన్యం.

ఏరాజ్యంకూడా తన చేతిలోని అధికారాన్ని తప్పనిసరి అయితేనేకాని వదలదని చరిత్ర తెల్పుచున్నది. న్యాయానికీ, హేతువాదానికీ బదులు హక్కుల నిర్ధారణలో పశుబలానిదే పైచేయిగా వుంది. లోకంలో ఈవిషాద దృశ్యం కనబడుచున్నప్పటికిన్నీ మరొక ఆశాపూరిత దృశ్యం కూడా లేకపోలేదు. కోట్లకొలది మానవుల హృదయాల్లో ఒకనూతన చైతన్యం త్వర త్వరగా వ్యాపించడం జూస్తున్నాము. ఈపరిస్థితులలో చరిత్ర కొత్తఅడుగు వేస్తుందనుటకు అవకాశం లేకపోలేదు. ఇప్పుడున్న పాలితులుగానూ, పాలకులుగానూ వున్న రెండు గొప్పజాతులు హేతువాదంమీద, న్యాయంమీదా, శాంతి మీద ఆధారపడిన ఒక కొత్త సమాధానానికి రావడానికి వీలులేదా? గౌరవప్రదమైన పరస్పర సమాధానానికి ఏ అవకాశం దొరకినా వినియోగించుకోడానికి గాంధిజీ సిద్ధంగా ఉంటాడు.

## మైనారిటీ సమస్య.

భారతీయుల స్వాతంత్ర్యం జన్మహక్కనే విషయాన్ని ఎదిరించగల భారతీయుడు ఒక్కడూ లేడు. తమ ప్రత్యేక హక్కులకు ప్రాకులాడేవారూ, మార్పుజరిగితే అవి పోతాయేమోనని భయపడేవారూ కాలానికి అనుగుణ్యంగా మసులుతున్నారు. వారు గూడా కాంగ్రెసు గమ్యస్థానాన్ని అంగీకరిస్తున్నారు. కాని ఇంగ్లాండులోను, ఇండియాలోను మతసమస్యను రాజకీయ సమస్యతో ముడిపెట్టి యదార్థాన్ని మరుగుపరచడానికి అనేక ప్రయత్నాలు జరిగినాయి. ఇండియా రాజకీయసమస్యను పరిష్కరించడానికి మతసమస్యలే అడ్డువస్తున్నాయని లోకాన్ని నమ్మించడానికి పదే పదే ప్రయత్నాలు జరిగినాయి.

## విడదీసి పాలించుట.

150 యేండ్లనుంచీ విడదీసి పరిపాలించే విధానం బ్రిటిష్వారు అవలంబించారు. రాజకీయంగా ఇండియా బానిసత్వంలో వున్నందున ఇట్టిస్థితి తప్పదు. దీనికి మనం చింతించి లాభంలేదు. కాని బ్రిటిషు సామ్రాజ్యతత్వం అంతరించిందని మనతో చెప్పి లోకాన్ని నమ్మమని కోరుతూ, బ్రిటిష్వారు యిప్పుడు మనలోవున్న మత విభేదాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం బాగులేదు. బ్రిటన్ యీ పనిని మానుతుందని యింతట్లో ఆశించడానికి వీలులేదు.

మనలో సాంఘిక సమస్య వున్నదనుటసత్యం. కాని అది వున్నంతమాత్రాన భారత జాతీయ విమోచనానికి దానిని అడ్డుగా పెట్టకూడదు.

## మైనారిటీ సమస్య.

కాంగ్రెసు మొదటినుంచీ భారత దేశాన్ని ఒకజాతిగా భావిస్తూ, మొత్తంగా జాతి క్షేమాన్ని కాపాడడానికి ప్రయత్నిస్తువుంది.

సాంఘిక సమస్యా పరిశీలనకు మూడు విషయాలు మాత్రమే వుండగలవు. అది నిజంగా వున్నట్లు గుర్తించడం, దాని ప్రాముఖ్యత, పరిష్కార మార్గం.

ఈసమస్య నిజంగా వుంగనే కాంగ్రెసు ఎల్లప్పుడూ ఒప్పుకుంటున్నది. దీని ప్రాముఖ్యతను కాంగ్రెసు యెన్నడూ పాటించకుండా వుండలేదు. ఈసమస్యా పరిష్కారానికి ఆయా పరిస్థితులకు తగినట్టుగానే నడుచుకుంటున్నది. అంతకంటే మంచిమార్గాన్ని కనిపెట్టడం కష్టం.

రెండు ప్రధానసూత్రాలను కాంగ్రెసు ఎప్పుడూ అనుసరిస్తువుంది. (1) భారతదేశానికి యేలాంటి రాజ్యాంగాన్ని నిర్ణయించినా అట్టి రాజ్యాంగంలో మైనారిటీల హక్కులకు రక్షణ యుండాలి (2) మైనారిటీలకు ఎట్టిరక్షణలు అవసరమో మైనారిటీలే నిర్ణయించుకోవాలి. దానిని మెజారిటీ నిర్ణయించకూడదు.

మైనారిటీ సమస్య ప్రత్యేకంగా ఇండియాకు సంబంధించినదికాదు. ప్రపంచంలో ఇతర దేశాల్లో కూడా వుండనేవుంది. గత 19 యేండ్ల నుంచీ నేను కాంగ్రెసులో వున్నాను. ఈ కాలంలో నేను సూచించిన మార్గానికి భిన్నంగా కాంగ్రెసు ఎన్నడూ నడుచుకోదు.

బ్రిటిషువారు మనలో విభేదాలను పుట్టించి వాటిని ప్రోత్సహించి, అట్టివిభేదాలకు మనమీద నింద మోపుచున్నారు. మనసాంఘిక విభేదాలను అంతం చేసుకోవాలని బోధిస్తున్నారేగాని అందుకు మనకు అవకాశం యివ్వకున్నారు. మన ప్రయత్నాలను భగ్నపరచడానికి బుద్ధిపూర్వకంగా ఆటంకాలు కల్పిస్తున్నారు. కాని ఎట్టి ఆటంకాలు కల్పించినా మనం ధైర్యంతో వాటిని దాటడానికి ఎవరూ అడ్డుపడజాలరు.

## ముస్లిములు - వారిభవిష్యత్తు

చిన్న మైనారిటీ సంఘాలు భయపడవచ్చుగాని ముస్లిములు తమ భవిష్యత్తును గురించి భయపడవలసినంత అల్పసంఖ్యాకులుగారేరు. ఈ కొసనుండి ఆకొసను అపారసంఖ్యాకులైన ముస్లిములు మైనారిటీగా నిస్సహాయులై నిలుచున్నారంటే అది తమ్ముతాము మోసగించుకోవడమే అవుతుంది. ముస్లిములు 7 రాష్ట్రాలలో మైనారిటీగావుంటే 5 రాష్ట్రాల్లో మెజారిటీగా వున్నారు. అలాంటప్పుడు మైనారిటీ అనుకొని ఎందుకు బాధపడాలో కారణం కనబడదు.

నేను మహమ్మదీయుణ్ణి. మహమ్మదీయ మతస్థుడనని గర్విస్తానుకూడాను. 13 వందల యేండ్ల ఇస్లాంమతంయొక్క బోధనలూ, మహమ్మదీయ మతచరిత్ర, ఇస్లాముకళలు, మహమ్మదీయ మత సాహిత్యమూ, ఇస్లాం విద్యతా, నాగరికత, నాఆస్తూ, నాసౌభాగ్యమూను. వాటిని సంరక్షించడం నావిధి.

## భారత జాతి

అనేకమైన మానవజాతులూ, విజ్ఞానాలూ, మతాలూ, ధర్మాలూ భారతదేశంలోనికి వచ్చి నిలచిపోయినాయి. భారతదేశం అందరికిని స్వాగతం యిచ్చి తన ఒడిలో చేర్చుకున్నది. ఈ విధంగా వచ్చినవారిలో ముస్లిములు ఒకరు. 11 శతాబ్దాలుగా భారతదేశపు మట్టిమీద హిందూ మతానికి యెంత హక్కున్నదో, ముస్లిం మతానికీ అంతిగొప్ప హక్కున్నది. 11 వందల యేండ్లనుంచీ ఉభయ మతాలవారమూ కలసి చరిత్రను రచించాము. దేశాన్ని భాగ్యవంతం చేశాము. మన భాషలూ, మన కవిత్వమూ, మన సారస్వతమూ, మన విజ్ఞానము, మన కళలూ, మనదుస్తులు, మన ఆచారాలూ, సాంప్రదాయాలూ, మన నిత్యజీవనంలోని అసంఖ్యాకమైన సంఘటనలు అన్నిటా మన సంయుక్త ప్రయత్నాలముద్ర పడేవుంది. ఈవిధంగా వెయ్యేండ్లుగా కలిసి సంయుక్త జీవనం గడుపుటవల్ల మనం ఒక్కజాతిగా యేర్పడ్డాము. ఇది కృత్రిమంగా జరిగేపనికాదు. విధి యీసమ్మిళిత భారతజాతిపై తనముద్రను వేసింది.

మనకిష్టమున్నా లేకపోయినా సరే మన మిప్పుడు ఒక భారతజాతి అయినాము. ఏభేద జనితమగు వూహవలనా, కృత్రిమమగు దురూహవలనా యీఐక్యాన్ని భగ్నపరచడం వీలుకాదు. హిందూ మహమ్మదీయులను వేరుచేయడం, విభజించడం యిక కుదరనిపని. యదార్థముయొక్క చరిత్రయొక్క హేతువాదాన్ని మనం ఆమోదించాలి. మనం మనభవిష్యత్తును, కర్మను నిర్మించుకొనే ప్రయత్నంలో లగ్నం కావాలి.

## మూడు విషయాలు.

మనవిజయం మూడువిషయాలపై ఆధారపడివుంది. (1) ఐకమత్యం (2) క్రమశిక్షణ (3) గాంధిజీ నాయకత్వంయందు సంపూర్ణ విశ్వాసం. ఆయన నాయకత్వంవల్లనే మనఉద్యమంయొక్క ప్రతిభావంతమైన గతచరిత్ర యేర్పడింది. మళ్లీ ఆతని నాయకత్వంక్రిందనే మన భావివిజయం ఆధారపడివుంది.

మనకు పరీక్షాసమయం సన్నిహితమై యుంది. ప్రపంచదృష్టిని మన మిదివరకే ఆకర్షించాము. అర్హులమని ఋజువు చేసుకొనేలాగున పాటుపడదాము.

---

# సాంఘిక సమస్య పరిష్కారానికి కాంగ్రెసుఅధ్యక్షుని ప్రయత్నము.

అఖిలభారత కాంగ్రెసు సభ్యులలో నుండు, కాంగ్రెసు ప్రతినిధులనుండి వివిధరాష్ట్రప్రతినిధులను కొందరిని రాంఘరులో ఒకసభకు కాంగ్రెసు అధ్యక్షుడు అజాదుగారు ఆహ్వానించిరని తెలియుచున్నవి. దీనివలన రాష్ట్రప్రచారకుల అభిప్రాయాలు బాగా తెలుసుకోడానికి అవకాశం కలుగును.

---

# కుంభవృష్టి

రాంఘరులో కుంభవృష్టి కురియుటవలన 19 తేది సా. 5 గంటలకు జరుగవలసిన కాంగ్రెసు మహాసభకు యిబ్బందికలిగి ఆగిపోవలసి వచ్చినది. ఈవిధంగా ఆగిపోవడం కాంగ్రెసుచరిత్రలో యిదే ప్రథమం. ప్రేక్షకులు, ప్రతినిధులు తడిసి ముద్దయిపోయినా ఒక్కరుకూడా పెండాలులోనుంచి వెళ్ళిపోలేదు. స్త్రీలకు ఇబ్బంది కలుగకుండా వుండడానికి భూమిమీద పరుపబడిన గడ్డిమొట్టలను కప్పుకోడానికి దేశసేవికలు పరికిచ్చారు. సభారంభానికి ఊరేగింపులో రావలసిన కాంగ్రెసు అధ్యక్షుడు మొదలగు నాయకులు నడిచివచ్చారు. అధ్యక్షోపన్యాసము, ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం రెండు చదివినట్లుగనే అనుకోమన్నారు. విషయనిర్ణయ సభలో ఆమోదించబడిన పాట్నా తీర్మానాన్ని జవహరిలాలు ఉపపాదించాడు. ఆచార్యకృపాలనీ బలపరిచాడు. ఇంతటితో సభ ఆగిపోయిందని మరునాడు జరుగుతుందని అధ్యక్షుడు ప్రకటించాడు.

వర్షంవలన మూడుగంటలలోపుగ మహాసభ పెండాలు ఒకపెద్ద చెరువుగా మారిపోయింది. కాంగ్రెసునగరంతా నీటిమయమైపోయింది. కుటీరాలపై కప్పుమీద బెంగాలునుంచి తెచ్చిన హుల్లా గడ్డిరెడికలు వేయనందువలన పైనుంచి ఒక్కవాన చినుకైనా లోపలపడలేదు. పెనువర్షంవలన ఆహ్వానసంఘంవారి యేర్పాట్లు తారుమారైనాయి.

తే 20 ది ఉదయం 8 గంటలకు మహాసభ పెండాలులోగాక జెండా చౌకు మైదానంలో జరిగింది.

---

# కాంగ్రెసు మహాసభలో గాంధీజీ ఉపన్యాసం

20 తేది ఉదయం కాంగ్రెసు మహాసభలో తీర్మానాలు పూర్తికాగా, గాంధిజీ ½ గం. సేపు ప్రేక్షకులకూ, ప్రతినిధులకు ఉపన్యసించాడు.

కాంగ్రెసువారు తనయందు సంపూర్ణ విశ్వాసముంచి తనషరతులన్నీ నెరవేరిస్తేనేగాని సత్యాగ్రహం ప్రారంభించి వుద్యమం నడపు బాధ్యత వహించజాలననీ, సత్యాగ్రహోద్యమానికి రాట్నము, ఖద్దరు, అహింస మూడు ఉక్కుస్థంభాలని తెలిపినాడు.

---

# రైతుల ప్రదర్శనం.

రాంఘరులో కాంగ్రెసు నగరుకు మైలు దూరంలో వుండే రాజీ ప్రతికూలసభ పెండాలులో 19 తేది ఉదయం రైతుల ప్రదర్శనం జరిగింది. అనేకమంది రైతులు పాల్గొన్నారు.

---

# ఫార్వర్డు బ్లాకు

అఖిలభారత ఫార్వర్డుబ్లాకు కార్యవర్గ సమావేశము రాంఘరులో బోసు అధ్యక్షతను జరిగి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించి ఏమియూ నిర్ణయించలేదు. కాని వెంటనే అసలు పోరాటం ప్రారంభించ వలెనను అభిప్రాయం సభ్యులలో ప్రబలి యున్నదని తెలియుచున్నది.

# ఒకే తీర్మానం:

## పాట్నా తీర్మానం అత్యధిక మెజారిటీతో ఆమోదించారు-

### ప్రతికూలురు 16 మంది మాత్రమే

అఖిలభారత కాంగ్రెసుమహాసభలో ప్రతిపాదింపబడవలసిన తీర్మానాలు ముందుగ విషయనిర్ణయ సభలలో ప్రతిపాదింపబడి చర్చింపబడాలి. అఖిల భారత కాంగ్రెసుకమిటీయే విషయనిర్ణయసభగా వ్యవహరిస్తుంది. ఈ విషయ నిర్ణయసభకు వర్కింగుకమిటీవారు అధికారరీత్యా తీర్మానాలు సూచిస్తారు. ఇతర సభ్యులుకూడా ప్రత్యేకంగా తమ యిష్టమొచ్చిన తీర్మానాలను ప్రతిపాదింపవచ్చును.

వర్కింగుకమిటీవారు అధికారరీత్యా పాట్నా తీర్మాన మొక్కదానినే సూచించారు.

విషయనిర్ణయసభ తే 17 ది సా॥ 4 గం॥లకు అబ్దుల్ కలామ్ఆజద్‌గారి అధ్యక్షతన ప్రారంభమైంది. బాబు రాజేంద్రప్రసాదుగారు పాట్నా తీర్మానాన్ని ప్రతిపాదించారు. జవహరిలాల్ బలపరిచాడు.

తీర్మానాన్ని రాజేంద్రబాబు ప్రతిపాదిస్తూ గావించిన ఉపన్యాసంలో యీ విధముగా చెప్పాడు:—

"బ్రిటనుమీద మనకేవిధమైన ద్వేషమును లేదు....కాని మనదేశం పైకివస్తే ఇంగ్లీషువారు తాము క్రిందికి పడిపోతారని భయపడితే దానికి మనం ఏమి చేయగలము? ఇంక పోరాటమునకు సంసిద్ధం గావడమే మనకర్తవ్యం. ప్రజాబాహుళ్యంమీద వుద్యమం రావాలంటే ఐక్యత, శిక్షణ అవసరం.

నెహ్రూగారు తీర్మానాన్ని బలపరుస్తూ యిలా చెప్పాడు:—

"డొమినియను ప్రతిపత్తి మనకు పనికేరాదు. బ్రిటిషు సామ్రాజ్య ఆర్థికవిధానం విదేశనీతికి సంబంధం గల్గివుండే రాజకీయస్థితి మనకు సరిపోదు. సంపూర్ణ స్వాతంత్ర్యం పొందేమార్గం కష్టసాధ్యమైనప్పటికి బ్రిటిషు కర్తల కటార్ల రక్షణ నేనెన్నటికీ కోరను. నాజీతత్వాన్ని నాశనం చేయడానికి గాదు. తన సామ్రాజ్యరక్షణకే బ్రిటను యుద్ధం చేస్తున్నదని నావిశ్వాసము.... కనక పోరాటం తప్పనిసరి అవుతున్నది......దేశం బాగా సిద్ధంగా వున్నప్పుడే పోరాటం ప్రారంభించవలెను"

మార్చి 18 వ తారీఖున మరల మధ్యాహ్నం 2½ గంటలకు విషయనిర్ణయసభ సమావేశమయింది. గాంధీజీ ఈ సమావేశంలో పాల్గొంటాడని తెలిసి ప్రేక్షకుల నేకులు వచ్చికూర్చున్నారు.

వర్కింగుకమిటీవారి పాట్నా తీర్మానానికి 27 సవరణలు వచ్చినాయి.

యం. యన్. రాయిగారి సవరణలు రెండు. మొదటిది- "సంపూర్ణస్వాతంత్ర్యము పొందుటే కాంగ్రెసు ఉద్దేశము. అనగా ఏవిధమైన షరతులులేక బ్రిటిషుసామ్రాజ్యంతో అన్ని సంబంధాలు త్రెంచుకొనుట"

రెండవసవరణలో భారత రాజ్యాంగ ప్రణాళికలో వుదహరించవలసిన సంగతుల పట్టీ వకటి వివరింపబడి వున్నది. (1) స్వంతఆస్తి రద్దుచేయబడవలెను. (2) నైజసంపత్తు యావత్తు సార్వజనిక ఆస్తిగా ప్రకటింపబడవలెను. (3) ప్రభుత్వం పెత్తనం వహించి దేశమును పారిశ్రామిక మొనర్చి, జాతీయ, ఆర్థికజీవనమును అధునాతనముగా జేయవలెను, (4) కార్మికులకు సరియైన జీవనభృతి, 42 గంటలపని, (5) పురుషులకు స్త్రీలకు సమానమగు హక్కులు (6) పత్రికావాక్స్వాతంత్ర్యములు సంపూర్ణ ప్రజాస్వామిక రాజ్యతంత్ర ప్రణాళికయం దిమిడ్చి దానిని దేశమంతటా ప్రచారం జేయవలెను.

కమ్యూనిస్టుల తరఫున శ్రీ భారద్వాజగారు సత్యాగ్రహసమరం వెంటనే ప్రారంభించవలెననియూ, సర్కారువారు జాతీయోద్యమ శక్తిని ముక్కలు చెక్కలు జేసేవరకు వేచియుండ రాదనియూ, సవరణను ప్రతిపాదించిరి.

డాక్టరు భూపేంద్రదత్తుగారు ప్రజాప్రబోధ నిమిత్తం రాజ్యాంగప్రణాళిక జేయుటకై ఒక ఉపసంఘమును నియమించవలసినదని కోరినారు. దత్తు, రాయిగార్ల సవరణల మొత్తరు సవరణనే రాజకుమార చక్రవర్తిగారు ప్రతిపాదించిరి. తక్షణమే భారతదేశ స్వాతంత్ర్య ప్రకటన గావించవలెనని యస్. చటర్జీగారు కోరిరి.

ఈసమయమున అనగా 4 ఘంటలకు గాంధీగారు సభలోకి వచ్చినారు. వారిని చూడగనే ప్రేక్షకులు సభ్యులు హర్షధ్వనులు మిన్నుముట్ట, గాంధీమహాత్మునికి జై యని కేకలు వేసిరి.

శ్రీరామకృష్ణనుగారొక సవరణను ప్రతిపాదిస్తూ, "శాసనోల్లంఘనం" అను పదానికిముందు 'ప్రజా' అని చేర్చుమన్నారు. కృష్ణానందగారు తక్షణమే సత్యాగ్రహం ప్రారంభించమన్నారు.

గోపాలసింగు క్వాయముగారు తమ సవరణనుపపాదిస్తూ హాస్యప్రసంగం చేసినారు. పోరాటానికి దేశమంతా సిద్ధంగా వున్నదని జెప్పి, గాంధిగారిని జూపించి, ఆయన సిద్ధంగాలేదు గనక, మిగతవా రెవరు సిద్ధంగా లేరన్నాడు.

రంగాగారు "సాంఘిక అన్యాయము" పదములకు ముందు "ఆర్థిక" అనేమాట చేర్చవలసిందిగా సవరణ ప్రతిపాదించారు. ఈ తీర్మానం పూర్వపు తీర్మానాలకంటే ముందడుగుదని అంగీకరించినా, రైతులకు సంబంధించి నంతవరకు తగినంత దూరము పోవుటలేదనిన్నీ, అందువల్ల తృప్తికరంగాలేదని తెలిపినాడు.

కాంగ్రెసు సామ్యవాదుల వైఖరిని మెహరల్లీగారు తెలియజేసి దీర్ఘప్రకటన గావించాడు. ఈసమయంలో అందరూ ఒక్కటిగా డిసిప్లిను ప్రకారం నడుచుకోవాలె గనక పాట్నా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం మంచిదని, ఈయుద్ధం బ్రిటిషు సామ్రాజ్యాభివృద్ధి కోసమే జరుగు తున్నదని, ప్రజా పరిపుష్టి సూత్రమును బోధించవలెనని బ్రిటిషువారి సామ్రాజ్యకాంక్షను యెదుర్కొనడానికి త్వరలోనే సత్యాగ్రహమును ప్రారంభించడానికి ప్రజలు సిద్ధంగా వుండాలి ఆనే వాక్యాన్ని తీసివేయుమనిచెప్పే రాయిగారి సవరణ ఆమోదింప తగినది కాదని తమ సవరణ నంగీకరించకపోతే ప్రధాన తీర్మానానికి ప్రతికూలంగా వోటుచేసే కమ్యూనిస్టుల పద్ధతి హర్షింపదగినది గాదని తెలిపినాడు.

తర్వాత నరేంద్రదేవుగారు అతివాద వుపన్యాసకులను ఆక్షేపించి, బ్రిటిషు సామ్రాజ్యవాదంమీదగాక కాంగ్రెసులోని దక్షిణ పక్షం వారిమీద సవాలుజేయడం ఉచితంగాదని మందలించినారు.

పిమ్మట వల్లభాయి పటేలు, రాజేంద్ర ప్రసాదుగార్లు సభ్యులకు గాంధీమహాత్ముని నాయకత్వ ప్రాముఖ్యత, అహింసా విధానములను గురించి వుద్బోధ జేసినారు. ప్రధాన తీర్మానం నెగ్గింది. పదిమంది మాత్రమే ప్రతికూలురు.

### 32 అనధికార తీర్మానాలు

వర్కింగుకమిటీవారి పాట్నా తీర్మానంగాక సభ్యులు 32 తీర్మానాలకు నోటీసిచ్చారు. వీటిలో 16 తీర్మానాలు కాంగ్రెసునిర్మాణాన్ని సవరించడానికి సంబంధించనవికాబట్టి వీటిని అఖిల భారత కాంగ్రెసు సంఘంలో ప్రతిపాదించమని అధ్యక్షుడు కోరినమీదట యీ తీర్మానాలు ఉపసంహరింపబడ్డాయి.

పాట్నాతీర్మానం ప్యాసుఅయినందున అనేక తీర్మానాలు అనవసరంగా తేలిపోయినాయి. 4 తీర్మానాలు తప్ప మిగత అన్నీ తీర్మానాలు ఉపసంహరింపబడ్డాయి.

ఈ నాలుగు తీర్మానాల్లో ఒకటి జాతీయ గీతానికి సంబంధించినది. వందేమాతరం గీతానికి ప్రత్యామ్నాయంగా మరొకగీతం లభించలేదు గాన యీతీర్మానంను చర్చించనవసరంలేదని అధ్యక్షుడు త్రోసివేసినాడు.

రెండవతీర్మానం త్రిపురి కాంగ్రెసునుండి గావించబడిన డిసిప్లినరి చర్యలను రద్దుచేయమని హెచ్. యస్. సామ్వానిగారు తెచ్చినది. కాంగ్రెసు పోరాటం సాగించే సంస్థకాబట్టి, క్రమశిక్షణలేనిదే ఏ పోరాడేసంస్థ పనిచేయలేదుగాన రద్దుచేయడానికి వీలులేదనీ, డిసిప్లినరీచర్యతీసుకోబడినవారు బహిరంగంగా విప్లవానికి దారితీస్తున్నారని అధ్యక్షుడు తెలిపాడు. సామ్వానిగారు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

మూడవదాన్ని అధ్యక్షుడు త్రోసివేశాడు. నాలుగవదాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘానికి తెలియపరచమన్నాడు.

### కాంగ్రెసు మహాసభ.

విషయ నిర్ణయ సభవారు ఆమోదించిన పాట్నా తీర్మానాన్ని కాంగ్రెసు మహాసభలో పండిత జవహరిలాలుగారు ప్రతిపాదించారు. కమ్యూనిస్టుల తరఫున ఛిటేల్ గారును, గోపాలసింగుగారు (పంజాబు) తమ సవరణలపై మాట్లాడారు.

జవహరిలాలుగారు సవరణలకు జవాబిచ్చి ఏ నిమిషములోనైనను పోరాటం ప్రారంభం కావచ్చుననీ, క్రమశిక్షణ వుండాలనీ, వెలిగోట్లందరుమ భేదాభిప్రాయలేక వుండాలనీ వుద్బోధించినాడు. సవరణలన్నీ ఓటుకు పెట్టబడి ఓడిపోయినాయి. ఏ సవరణకుగానీ అనుకూలంగా 30 మంది కంటే అధికంగా ఓటు చేయలేదు.

పాట్నాతీర్మానం అత్యధిక మెజారిటీతో ఆమోదింపబడింది. ప్రతికూలురు 16 మంది మాత్రమే.

### నూతన వర్కింగు కమిటీ.

కాంగ్రెసు అధ్యక్షుడు క్రిందివారిని రాబోవు సంవత్సరానికి వర్కింగుకమిటి సభ్యులుగా ఎన్నుకొన్నాడు:-

(1) బాబూ రాజేంద్రప్రసాదు, (2) జవహరిలాల్, (3) సి. రాజగోపాలాచారి, (4) పటేల్ (5) ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, (6) ప్రొఫెసర్ పి. సి. ఘోష్, (7) సరోజినికేనా, (8) శంకరరావు దేవో, (9) భూలాభాయి దేశాయి, (10) జమ్నలాల్ బజాజ్, (11) అసఫ్ అలీ, (12) డాక్టరు సయ్యద్ మహమ్మద్, (13) ఆచార్య కృపాలిని.

జవహరిలాల్, కృపాలిని గారలు కార్యదర్శులుగా నుందురు.

ఒక స్థానం ఖాళీగా వున్నది. నాలుగైదు రోజుల్లో భర్తీ చేయబడుతుంది.

★

### మరు కాంగ్రెసెక్కడ?

30 తేది మధ్యాహ్నం జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటి సమావేశంలో మరుకాంగ్రెసు పంజాబు, నార్తువెస్టు ఫ్రాంటియరు, మద్రాసు, నాగపూరు ప్రదేశాల్లో జరుపవలెనని ఆయా రాష్ట్రీయులు ఆహ్వానించారు. మద్రాసు పక్షాన రాజాజీ సత్యమూర్తి గారలు ఆహ్వానించారు. మద్రాసు రాష్ట్రంలో హిందూ ముస్లిం ప్రశ్న శాంతి వాతావరణంలో వుంది గనుక యీప్రశ్న యిచ్చటనే పరిష్కారం కావాలనీ, కాంగ్రెసు యిక్కడజరిగితే మద్రాసు రాష్ట్రీయులు హిందూస్థానీ భాష ప్రాముఖ్యత గుర్తించగలరనీ వీరు తెలిపిరి. జవహరిలాలు, ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ గారలు నార్తువెస్టు ఫ్రాంటియర్ లో జరగాలని కోరారు. వర్కింగు కమిటీవారు ఆలోచించి స్థలనిర్ణయం చేయాలని తీర్మానింపబడింది.




లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

కేసరికుటీరం — మద్రాసు.

గుండాల

బంగారు, వెండి నగలు సిద్ధంగా వున్నవి—

నమ్మకమైన నగల వర్తకులు—

వెంకటసుబ్బారెడ్డి

మీ కోరిక ప్రకారం యిస్తే అన్నీ చేసి యిస్తాము—

బజారు - నెల్లూరు.

# త్రిపురి నుండి రాంఘర్ వరకు సింహావలోకనం

రాంఘర్ కాంగ్రెసు జరుగుసమయంలో గత త్రిపురీమహాసభ నాటినుండి నేటివరకును జరిగిన విషయాలను దేశంలో జరిగిన మార్పులను ఒక మాటు సింహావలోకనం చేసుకోవటం అవసరం. త్రిపురికాంగ్రెసు 1939 మార్చి నెల 2 వ వారంలో చాల విషాదపూరిత వాతావరణంలో జరిగింది. అధ్యక్షుడు సుభాసు బోసుగారు చాలా అనారోగ్యంతో వున్నందున అంబ్యులెన్సుకారులో తెచ్చి డోలీలో కాంగ్రెసు మహాసభలోనికి తీసుకవచ్చారు. వర్కింగుకమిటీ గాంధిజీ కోరిక ప్రకారమే నియమింపబడాలనీ, దేశాన్ని విజయవంతంగా నడుపగలవాడు గాంధిజీ ఒక్కడే అని గోవిందవల్లభపంతు తెచ్చిన తీర్మానానికి విషయ నిర్ణయసభలో 318 అనుకూలంగాను 135 మంది ప్రతికూలంగాను ఓటు చేయుటచేత తీర్మానం నెగ్గింది. సోషలిస్టుపార్టీ వారు కూడా యీతీర్మానాన్ని బలపరిచారు. కాంగ్రెసుమహాసభలోకూడా యీతీర్మానం నెగ్గింది. ఈఒక్క తీర్మానం తప్ప మరోతీర్మానం ప్యాసుకాలేదు.

✶

పై తీర్మానం ననుసరించి గాంధిజీ యిష్ట ప్రకారము వర్కింగు కమిటీని నియమించడానికి సుభాసుబోసుకు యిష్టంలేనందున ఏప్రెల్ ఆఖరువారంలో కలకత్తాలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశం వరకును వర్కింగుకమిటీ నియమింపబడలేదు. కలకత్తా సభలో వర్కింగు కమిటీలో కొత్తవారికి అవకాశం యివ్వాలని బోసు పట్టుబట్టాడు. గాంధి పక్షీయులంతా పాతవారే వుండాలన్నారు. జవహరిలాల్ గూడా గాంధి పక్షీయులను బలపరిచాడు. బోసు విధిలేక కాంగ్రెసు అధ్యక్షతకు ఆ 30 దీన రాజీనామా యిచ్చాడు. ఆయనస్థానే రాజేంద్రప్రసాదును అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. బోసు కాంగ్రెసు అధ్యక్షతకు రాజీనామా ఇచ్చాక ఫార్వర్డు బ్లాకును స్థాపించాడు. జూన్ తే 22 దీన బొంబాయిలో జరిగిన ఫార్వర్డుబ్లాకు మహాసభలో సత్యాగ్రహం ప్రారంభించడానికి అవసర యేర్పాట్లు చేయాలని ఫార్వర్డు బ్లాకు ఒక తీర్మానం గావించింది.

★

జూన్ ఆఖరువారంలో బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీలో రాష్ట్ర సంఘంయొక్క అనుమతిలేనిదే ఏరాష్ట్రంలోనూ ఏ కాంగ్రెసు వాదిగాని ఏ విధంగాగానైనా సత్యాగ్రహం చేయగూడదని, ఒక సంవత్సరం సభ్యుడుగా వుంటేతప్ప కొత్తగాచేరే ప్రాథమిక సభ్యులు కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొనరాదని తీర్మానాలు గావించబడ్డాయి. ఈసత్యాగ్రహ తీర్మానంగురించి బోసు దేశమంతటా తీవ్రముగు ఆందోళన గావించాడు. జూలై తే 9 వ దేశమంతటా ప్రతికూల సభలుగావించి అఖిలభారత కాంగ్రెసు కమిటీవారి తీర్మానాన్ని ఖండించారు.

జవహరిలాల్ ఫార్వర్డుబ్లాకువారి ప్రవర్తనను తీవ్రంగా విమర్శించాడు. పిలోనులో ఉపన్యసిస్తూ ఫార్వర్డుబ్లాకు అధికార వ్యామోహంతో ఏ ఎండకాగొడుగు పట్టేతత్వం కలదన్నాడు.

★

బోసు ప్రవర్తన కాంగ్రెసుకమిటీల నిర్ణయాన్ని అవిధేయతగా వుంది కాబట్టి యీవిధంగా ప్రతికూలంగా యేమని చేయకూడదని కాంగ్రెసుఅధ్యక్షుడు రాజేంద్రబాబు బోసుకు తెలిపాడు. బోసు యేమాత్రం తొణకనందున ఆగస్టు 9 వ తేదీన వార్ధాలో జరిగిన వర్కింగుకమిటి సమావేశంలో బోసుపై డిసిప్లినరి ఆక్షన్ తీసుకొని 3 యేండ్లు యే కాంగ్రెసుకమిటి కార్యనిర్వాహకులుగ నుండరాదని తీర్మానించారు.

✶

యూరోపులో సెప్టెంబరు 1 వ తేదీని యుద్ధం ఆరంభమై పోలండుమీదికి జర్మనీ దండెత్తింది. ఈనెల మొదటివారంలో గాంధిజీ వైస్రాయిని సందర్శించి తన సానుభూతి అంతా మిత్రమండలి వైపుననే వుందన్నాడు. సెప్టెంబరు 2 వ వారంలో వర్కింగుకమిటీవారు వార్ధాలో సమావేశమై ప్రజాప్రభుత్వం ఇంపీరియలిజం విషయమై బ్రిటిషు ప్రభుత్వంవారు తమ ఉద్దేశాన్ని స్పష్టంగా తెలిపి భారతదేశ హోదాను ప్రకటించాలనీ, బ్రిటిషువారు యుద్ధంలో ప్రజాప్రతినిధి సూత్రానికి పోరాడుతుంటే భారతదేశంలో సంపూర్ణ ప్రజాప్రతినిధి ప్రభుత్వమేర్పడాలనీ ప్రకటించారు. యుద్ధంపట్ల తమ అభిప్రాయాన్ని మాత్రం స్పష్టీకరించలేదు. యుద్ధవిషయైక సమస్యలను పరిష్కరించడానికి జవహరిలాల్, మౌలానా అబ్దుల్ కలామ్ అజద్, పటేలుగారలు గల ఒక ఉపసంఘాన్ని నియమించారు. సత్యాగ్రహం జరపడానికి అవసర హిందూ మస్లిం సఖ్యత, అహింసాతత్వం దేశంలో యేర్పడలేదుగాన మరల సత్యాగ్రహం నడుప నంగీకరించనని గాంధిజీ వర్కింగు కమిటీవారికి తెలిపినాడు.

★

సెప్టంబరు 26 తేదీన గాంధిజీ వైసాాయిగారిని దర్శించి వర్కింగు కమటీ తీర్మానము గురించి తెలిపినాడు.

✶

అక్టోబరు 3 వ తేదీన రాజేంద్ర ప్రసాదు, జవహరిలాల్ గారలు వైసాయిని దర్శించి కాంగ్రెసు నాయకులు తయారుచేసిన ప్రణాళికను అందజేశారు. 4 వ తేదీన పటేలుగారు కూడా వైసాాయిని దర్శించారు. 5 తేది మరల గాంధిజీ కలుసుకున్నాడు. జిన్నాగారు కూడా వైసాాయితో మాట్లాడారు.

మొత్తం 52 మంది ప్రముఖులతో వైసాాయి సంప్రతింపులు సాగించాడు.

★

ఇదేసమయములో సంస్థాన ప్రజా మహాసభ జరిగింది. దీనికి గాంధి, జవహరిలాల్ గారలు కూడా వెళ్లారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటి వారు యుద్ధవిషయమై గావించిన తీర్మానాన్ని మహాసభవారు బలపరచారు.

ఈపరిస్థితుల్లో అక్టోబరు 3 వ వారంలో వైస్రాయి గారొక ప్రకటనగావించి యుద్ధానంతరం అన్ని విషయాలలో ఆలోచించుకోవచ్చుననీ, భారతరాజకీయ క్రమపరిణామం ఎప్పటికైనా అధినివేశ ప్రతిపత్తేననీ, యుద్ధం కావడంతోటి ఇండియాలోని పార్టీలతో సంప్రతించి రాజ్యాంగవిధానాన్ని నిర్ణయిస్తారని, ప్రస్తుతం ఒక సలహా సంఘాన్ని యేర్పాటు చేస్తాననీ తెలిపినాడు.

ఇదే వారంలో ఇండియా మంత్రి జట్లండు ప్రభువుకూడా ఒక ప్రకటన గావించి భారతీయుల్లో అభిప్రాయభేదాలు తొలగనిది ఇండియాకు స్వపరిపాలన ప్రసాదించుట సులభముగు పనికాదని స్పష్టంగా తెలిపినాడు.

★

అక్టోబరు 22-వ తేదీన వార్ధాలో వర్కింగు కమిటీవారు సమావేశమై వైసాాయి, ఇండియా మంత్రి ప్రకటనలను గురించి దీర్ఘంగా చర్చించి 8 రాష్ట్రాలలోవుండే కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా యివ్వాలని తీర్మానించారు.

ఈ రోజున్నే అఖిలభారత ముస్లింలీగు ఢిల్లీలో సమావేశమై వైసాాయిగారి ప్రకటనతో కొంతవరకు అంగీకరిస్తూ, మరికొన్ని విషయాలు స్పష్టీకరించమని కోరారు. ఈస్పష్టీకరణం జరిగిన మీదట జరుగవలసిన దానికి జిన్నాగారికి సర్వాధికారం యిచ్చారు.

★

వర్కింగు కమిటీ తీర్మానం ప్రకారం కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా యిచ్చారు. మొదట మద్రాసు మంత్రివర్గం 27-10-39 తేదీన యిచ్చినది. కాంగ్రెసు మంత్రివర్గాలస్థానే ఇతర మంత్రివర్గాలను గవర్నరులు యేర్పాటు చేయజాలక పోయిరి. ఇండియాచట్టం సెక్షన్ 93-వ ప్రకారం గవర్నరుకే అధికారం స్వీకరించి సలహాదార్లతో ప్రభుత్వం సాగిస్తున్నారు.

★

26-10-39 తేదీన బ్రిటిషు కామన్సుసభలో సామ్యుయల్ హోరు ఉపన్యసిస్తూ మైనారిటీల సమస్య ఉన్నంత కాలం భాధ్యతాయుత ప్రభుత్వం యివ్వబడదనీ, కాంగ్రెసు శాసనోల్లంఘనం అవలంబిస్తే పరిపాలన ఆగదని తెలిపాడు.

★

నవంబరు మొదటివారంలో వైస్రాయిగారు గాంధి, రాజేంద్రప్రసాద్, జిన్నాగారలను ఆహ్వానించి సంప్రతింపులు జరిపారు. వైస్రాయిని కలుసుకోకపూర్వము, తరువాత గాంధిజీ, రాజన్‌బాబూ, జిన్నాగారలు సమాలోచనలుసలిపారు మరునాడు జవహరిలాల్, అజద్ గారలుగూడా జిన్నాగారితో సంప్రతించారు. కానిసామరస్యం కుదురలేదు. వైస్రాయి సంప్రతింపులు విఫలమైనాయి.

ఈ సంప్రతింపులు విఫలమైనా సామరస్యం కుదర్చడానికి తాను ప్రయత్నిస్తానని వైస్రాయి తే 5 దిన గావించిన ప్రకటనలో తెలిపాడు.

ఇంగ్లాండు ప్రభువుల సభలో నవంబరు 7 తేదీన ఇండియా కార్యదర్శి జట్లండుప్రభువు గావించిన ప్రకటనలో బ్రిటనుకూ భారతదేశానికీ దీర్ఘకాలంనుంచి సంబంధ మున్నందున భారతీయ భావిపరిపాలనా విధానాన్ని నిర్మించడంలో బ్రిటను శోక్యం కలిగించు కోకుండా వుండజాలదన్నాడు.

ఒక్కసారికాదు 101 సారులైనా వైస్రాయి గడప త్రొక్కుతానన్న గాంధిజీకికూడా నిరాశ కలిగింది. బ్రిటీషువారు మైనారిటీ సంఘాలతో ఏకమై కాంగ్రెసుపై కత్తి కట్టారని ప్రకటించాడు.

వెంటనే పోరాటంపెట్టి సత్యాగ్రహం ప్రారంభించవాలని ఫార్వర్డుబ్లాకు మొదలగు లెఫ్టిస్టులు ఆందోళన మొదలుపెట్టారు. కాని భారతీయుల్లో దౌర్జన్యరాహిత్యం బుజువుపరచినంతవరకును, నిర్మాణ కార్యక్రమం పూర్తిగా అవలంబించు నంతవరకును శాసనోల్లంఘనం ప్రారంభించడానికి వీల్లేదన్నాడు గాంధిజీ. ఈ అభిప్రాయంతో బోసు పార్టీవారు ఏకీభవించలేదు.

★

నవంబరు 4 వ వారంలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం అలహాబాదులో 5 రోజులు జరిగింది. బ్రిటిష ప్రభుత్వంవారు సామరస్య ధోరణి వదలివేసినా కాంగ్రెస్ యింకా సామరస్యంకోసమే సర్వవిధాలా ప్రయత్నిస్తుందనీ, ఇండియా రాజ్యాంగ విషయంలో కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీ యేర్పడాలనీ, కాంగ్రెస్‌లో అవిధేయత యేమాత్రం వుండకూడదని తీర్మానించింది.

★

నవంబరు ఆఖరువారంలో కాంగ్రెస్ యీవిధంగా తీర్మానిస్తే డిసంబరు మొదటివారంలో జిన్నా యిందుకు ప్రతిగా డిసంబరు 22 వ తేదీన ముస్లిముల మోక్షదినాన్ని జరిపి, వివిధరాష్ట్రాల్లో కాంగ్రెసుమంత్రులు వలని బాధలు తొలగినందుకు సంతోషం వెలిబుచ్చుమన్నాడు. దీనితో తృప్తిపడక కాంగ్రెసుమంత్రుల చేతుల్లో ముస్లిములు పడినకష్టాల గురించి విచారణ గావించడానికి బ్రిటిషుప్రభుత్వంవారు ఒక రాయల్ కమీషన్ కూడా నియమించాలన్నాడు. ఈ ప్రకటనతో మైనారిటీ సమస్యా పరిష్కారానికై జిన్నాగారితో జరుపుమండిన సంప్రతింపులు యేమాత్రం సాగించడానికి వీలులేదని జవహరిలాల్ ప్రకటించాడు.

ఈవిధంగా 1939 సంవత్సరం జరిగిపోయింది.

★

1940 జనవరి 10 తేదీన వైస్రాయిగారు బొంబాయి ఓరియంటు క్లబ్బులో ఒక ఆశాజనకమగు ప్రకటన గావించాడు. ఇండియాకు అధినివేశ ప్రతిపత్తి సాధ్యమైనంత త్వరలో యివ్వబడుతుందన్నాడు. దేశంలో యేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనను తొలగించమని నాయకులను కోరాడు. వైసాాయిగారి యీ పలుకులవలన సమరసం కలుగవచ్చుననే సంచలనంమరలకలిగింది.

★

జనవరి 2-వ వారంలో వైసాాయిగారు బొంబాయిలో బూలాభాయిదేశాయి, జిన్నాగారితోను మరి 40 మంది బొంబాయిలోని ప్రముఖులతోను సంప్రతించారు.

★

వర్కింగు కమిటీవారు జనవరి తే 19 దీన సమావేశమై వైస్రాయిగారితో సంప్రతింపులు జరుపడానికి గాంధిజీకి అధికారమిచ్చారు.

★

జనవరి 26 తేదీన స్వాతంత్ర్య దినం ఉత్సాహంతో దేశమంతటా జరిగింది, స్వాతంత్ర్య ప్రమాణంలో మాలువదుకు నిర్బంధక్లాజు చేర్చడంవల్ల లెఫ్టిస్టు సంఘాలవారు దీన్ని ఆక్షేపించారు.

★

ఫిబ్రవరి 1-వ వారంలో వైస్రాయి, గాంధిజీ సంప్రతింపులు మరొకసారి జరిగాయి. ఈమాటు ఫలితం కలుగవచ్చుని అనేకులు ఆశించారుగాని, ఆశంతా నిరాశఅయింది. వైస్రాయి పలుకులు కొంతవరకైనా కాంగ్రెసు కోరికను తృప్తిపరచడం లేదనీ గాంధిజీ తిరిగివచ్చేశాడు.

తే 6 దీన జిన్నాకూడా వైస్రాయిని దర్శించాడు.

★

ప్రతిష్టంభన తొలగడానికి సర్దార్ పటేలు ఒక సూచనగావించాడు. అన్ని శాసనసభల సభ్యుల్ని సమావేశపరచి ముఖ్యసమస్యలను పరిష్కరించు కోవచ్చుని సూచించాడు. ఈసూచన బాగావుందని ఆగాఖాన్ అన్నాడు. కాని ప్రభుత్వంవారుగాని, జిన్నాగాని దీన్ని అంగీకరించలేదు.

కొరవ 13-వ పేజీలో—

# పలాసా అ. భా. రైతుమహాసభ

## ఆచార్య రంగా విజ్ఞప్తి.

14 తేదీ ఢిల్లీనుండి పలాసాకు వస్తిని. ఇందులో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘములవారు నిర్ణయించిన ప్రకారంగానైనా వివిధజిల్లా రైతుసంఘాలవారు తమతమ వంతులు ప్రకారముగా ధనసహాయము చేయలేదని వినుటకు ఆశ్చర్యం కలిగింది. ధనంలేనిదే యేపనులు సాగవు, అందునా వ్యవధి లేకనే సభాయేర్పాటులు అసలే పూర్తికాజాలవు. కనుక యిప్పటికైన వివిధ రైతుసంఘాలవారు అభివానులు ఆలస్యమేమాత్రము చేయక శ్రీ శ్యామసుందరరావు, పలాసా, కాశీబుగ్గ పోష్టునకు పంప ప్రార్థితులు.

## రైతురక్షణ యాత్రలు.

వివిధజిల్లాల రైతుసంఘాలు తమతమ తాలూకా, ఫిర్కా ప్రత్యేక రైతు సభలను పలాసా సభలోపలనుజరిపి అఖిలభారత రైతువుద్యమము యందు తమకున్న విశ్వాసమును ప్రకటించుతూ తమకున్న అవసరాలకు, కల్గుచున్న రాచకీయార్థిక ఆలోచనలను, ఆశయాలను పలాసాసభకు అందచేయుట మంచిది. అంతటితో తృప్తిచెందక వీలైనంతమంది ప్రతినిధులను సభకు పంపించవలెను.

ఉత్తర దక్షిణ విశాఖపట్టణజిల్లా రైతులు తప్పక వేలకువేలుగా యాత్రలపై బయలుదేరి సభనాటికి పలాసాకు దయచేయ కోరెదను. బొబ్బిలి, విజయనగరం, చీకటి, పిఠాపురం, మందసా, టెక్కలి, తుని, పర్లాకిమిడి వగైరా జమీందారీరైతులు తమ ప్రత్యేక రైతుయాత్రల సాగించుట మంచిది. యీజిల్లాలోని గ్రామాలన్ని యాత్రలతో మార్మ్రోగిపోవాలి.

ఆహ్వానసంఘపు యేర్పాట్లు చురుకుగా సాగుచున్నవి. పాకలువేయడం ప్రారంభమైనది. లక్షమంది ప్రజలకై ఏర్పాటులు జరుగుచున్నవి.

ఆంధ్రరైతులీ మహత్తరావకాశాన్ని వుపయోగించుకొని అఖిల భారతదేశమునకు తమసంఘ నిర్మాణ, వుద్యమ నిర్వహణ సమర్థతల ప్రకటించుకొందురుగాక! యీసభద్వారా ఆంధ్రరైతాంగము నూతనశక్తి, ఆదర్శముల పొందుగాక!! యీనాటి రాచకీయమందు అఖిలభారత రైతులకొక నూతనసందేశ మీసభలో అందుగాక.

*

## ఆహ్వాన సంఘాధ్యక్షుడు పి. శ్యామసుందరరావు ప్రకటన

అకాల వర్షములు కురియుటవలన "పారిశ్రామిక ప్రదర్శనము" మానుకొనబడినది. మహాసభ జరుగు స్థలముపేరు 'రంగాపుర'మని పెట్టుటకు నిశ్చయింపబడినది. మరి 3 ద్వారములపేర్లు కీర్తిశేషులైన రైతుసేవకులైన శెట్టిపల్లి, సుబ్బమ్మ సూరయ్యాగార్లను సంస్మరించుటకై నామకరణము చేయబడినవి. పందిళ్ళు, క్యాంపులు నిర్మాణము చాలా చురుకుగా జరుగుచున్నవి. అన్ని పనులు 22-వ తారీఖులోగా పూర్తియగును.

ఇతర రాష్ట్రములనుండి యీక్రింది రైతునాయకులు (1) ఆచార్యరంగా (2) స్వామి సహజానంద (3) యిందులాల్ యాజ్ఞిక్ (4) కె. ఎం. బుఖారీ (5) ఆచార్య నరేంద్రదేవ్ (6) మాలతి దేవ్ (7) బంకిమ్‌ముఖర్జీ (8) సత్యకృష్ణచౌదరి (9) ఆర్. డి. భారద్వాజ్ (10) నారాయణనాయర్ (11) యం. ఆర్. శేవార్ 23-వ తారీఖున విచ్చేసెదరని రూఢివార్తలు వచ్చినవి. వివిధప్రాంతములనుండి వాలంటీర్లువచ్చారు. దక్షిణ కలకత్తా జిల్లా కాంగ్రెసు సేవాదళ లెఫ్టినెంటుయగు కామ్రేడ్ మనిలాల్ ముఖర్జీ గారును, డి. సూర్యనారాయణరెడ్డిగారును వాలంటీర్లకు ట్రెయినింగు యిచ్చెదరు.

ఎర్రజండాను ఎగుర వేయుటకు మఖానుచంద్రబోసుగారిని ఆహ్వానించడమైనది.

★

## రాష్ట్రరైతుసంఘ సాధారణసమావేశం

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సాధారణ సమావేశం 24-3-40 తేదీ మధ్యాహ్నం 4 గం॥లకు ఉత్తర విశాఖపట్నంజిల్లా పలసా గ్రామంలో జరుగును.

---

## ఒంగోలు బాపట్ల ఉప్పుచేసుకొనే బీదరైతుల మహాసభ.

పై మహాసభ శివరాత్రినాడు చినగంజాంలో శ్రీమతి భారతీరంగాగారిఅధ్యక్షతన జరిగింది. ప్రారంభోపన్యాసకులు బాచిన సుబ్బారావుగారు. వాశిరెడ్డి శివలింగప్రసాద్‌గారు ఎర్రజండాను ప్రతిష్ఠించారు. సత్రం వద్దనుండి రైతు జాతీయ జండాలతో గీతాలతో బ్రంహ్మాండమగు వూరేగింపు జరిగింది. భారతీదేవిగారు రైతులందరును ఐక్యమత్యంతో నడుములు బిగించి శాంతియుతమైన పోరాటానికి తయారుకావాలని వుపన్యసించిరి, భార్యకువిద్య, స్వాతంత్ర్యం ఉన్ననాడే భర్తకు సౌఖ్యముండగలదనిరి. అడుసుమల్లి శ్రీనివాసరావు, నాగినేని వెంకయ్యగారలు కూడా వుపన్యసించారు.

---

## కృష్ణజిల్లాలో నజరానా వసూళ్లు- రైతుసంఘ హెచ్చరిక

నజరానా వసూళ్లు అశాస్త్రీయమైనవని, రైతులు భరింపరానివని 20 యేండ్లుగా రైతులు ఆందోళనచేస్తున్నా తొలగించకుండుట అన్యాయమనీ, మార్చి నెలాఖరులోగా కృష్ణజిల్లాలో రు 14 లక్షలు చెల్లించాలి గనుక చెల్లించలేని ఆర్థిక పరిస్థితుల్లో వున్నారుగాన ప్రభుత్వంవారు రద్దుచేయాలనీ, ఇది రద్దు అగు వరకును రైతులు నిరంతరాందోళన సాగించాలని జిల్లా రైతుసంఘాధ్యక్షుడు కామినేని వెంకటప్పయ్యగారు ప్రకటిస్తున్నారు.

---

## కోవూరుతాలూకా రైతుసంఘం

పై సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం 16 తేది జరిగి అధికార్లవద్దకు డెప్యుటేషన్ వెళ్ళడానికి ఏప్రెల్ 2 వ తేది అల్లూరులో సమావేశమగుటకు తీర్మానించిరి. 24-2-40 తేది కోవూరు తహశీలుదారుగారు పురిణీక్యాంపులో ఎట్టివానితమ్మని కొట్టినందులకు వారి చర్యను ఖండించుచూ, పైఅధికారులు విచారణ జరిగించవలెనని కోరిరి.

---

## మద్రాసు కౌన్సిలు ఎన్నికల్లో కాంగ్రెసు అఖండవిజయము.

---

స్వార్థపూరితమగు కొందరు కాంగ్రెసును గురించి ఎంత ప్రతికూలంగా ప్రవర్తించినా దేశం కాంగ్రెసు పట్లనేవుందని ఇటీవల జరిగిన మద్రాసు కౌన్సిలు ఎన్నికలవలన ప్రపంచానికి తెలియగలదు. 12 స్థానాలకుగాను 4 గురు కాంగ్రెసువారు పోటీలేకనే ఎన్నుకొనబడి యుండిరి. మిగత 8 స్థానాలలో కృష్ణజిల్లాలో తప్ప మిగిలిన 7 స్థానాలు కాంగ్రెసుకే లభించినవి. కృష్ణజిల్లాలోగూడ కాంగ్రెసు అభ్యర్థి గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఓడవలసిన వారుకారు. కాని ఇటీవల జరిగిన జిల్లాబోర్డు ఎన్నికల్లో వీరి ప్రవర్తన దీనికి కారణమైయుండగలదు.

పోటీలోగెలిచిన కాంగ్రెసు అభ్యర్థులు:- చెంగల్పట్టు - సి. యస్. ముత్తురంగ మొదలియారు (2) తంజావూరు - కే. నటరాజన్ (3) సేలం - యస్. కె. కడగోప మొదలియారు (4) ప. గోదావరి - ఎ. గోవిందాచారి (5) తూ. గోదావరి - బి. వీరాస్వామి (6) కడప - డి. రామసుబ్బారెడ్డి (7) కర్నూలు - యన్. శంకరరెడ్డి.

క్రిష్ణ:- గోపాలకృష్ణయ్య (ప్రజామిత్రపార్టీ)

---

## చిత్తూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సమావేశము

పై సమావేశం 15 తేదీన జరిగి కామ్రేడ్ యస్. నారాయణ ప్రధాన కార్యదర్శిగను, డి. శీతారామయ్య సంయుక్త కార్యదర్శిగను, ఏ. వి. నగజం ఆర్గనైజరుగను ఎన్నుకొనబడిరి.

ఏప్రెలు 1 తేదీనుండి 20 రోజులు పుప్పంలో ఆర్థికరాజకీయ పాఠశాలను, వాలంటీరు ట్రెయినింగు కాంపును నడుపవలెనని, కామ్రేడ్ సుందరరాజయ్యంగారు పాఠశాల ఆర్గనైజరుగా వుండాలని. తీర్మానించిరి మరికొన్ని తీర్మానాలు గావించబడ్డాయి.

---


శ్రీ కృష్ణాశ్రమం.



స్థాపితం 1920

కుష్టురోగులకు వరప్రసాదము

డాక్టర్ యం సుబ్బారెడ్డిగారి గ్యారంటీ మందులనే వాడుడు,

వివరములకు:—

రెడ్డి & కో గోపాలపురం పోస్టు తూ. గో.

బ్రాంచీలు:— (1) వాస్తేరు ఆర్ యస్ పోస్టు
(2) గాంధినగరం- బెజవాడ.

---

## ఉన్మాదము లేక పిచ్చి!

అన్నిరకముల పిచ్చిలను మొదలంట నిర్మూలించుటలో "ఉన్మాద గజకేసరి" సాటిలేనిదని పెక్కురచే కొనియాడబడుచున్నది. 5 రకముల మందులు, వెలకు రూ 8 మాత్రమే. పోస్టేజి వేరు. ఆర్డరుతో రూ 3/ అడ్వాన్సు బంపుచు రైత్యముదను తప్పక తెలుపవలెను. క్యాటలాగు ఫ్రీ. ప్రతియూర యేజంట్లు కావలెను. వివరాలకు నేడే కార్డు వ్రాయండి.

ఉన్మాద గజకేసరి కుటీరము.
చెయ్యేరు. తూ. గోదావరిజిల్లా.


---


★ ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ సహాయార్థం ★

నెల్లూరు క్రొత్తహాలులో ✻ తే 30 ది రాత్రి 9½ గం॥

బళ్లారి ఆర్టులవర్స్‌లీగువారు బళ్లారి రాఘవాచారిగారు రచించిన

## ✻ సరిపడని సంగతులు ✻

అనే తెలుగు సాంఘిక నాటకాన్ని ప్రదర్శింతురు.

భీమసేనరావు (వకీలు) — బి. యస్. ఆర్.

శ్రీధర (వకీలు గుమాస్తా) — టి. రాఘవ.

లీలావతి (వకీలుభార్య) — శ్రీ బాసుమతిదేవి,

తార (వకీలు అక్కకూతురు) — శ్రీమతి పద్మావతి.

భాస్కర్ (సాంఘిక సేవకుడు) — జే. దొడ్డన్నగౌడు.

మధురెపిళ్లె (హెడ్‌కానిస్టేబిల్) — టి. యన్. చారి, (అడ్వకేటు)

కథాసంగ్రహము:—వకీలు భీమసేనరావు సనాతన ధర్మపరుడు. వీరి ఇంట్లోవారి అక్కకుమార్తె నివసించు వుండును. ఆమెయే మన కథానాయకి తారాభాయి. తార రూపలావణ్యరాసి. వకీలుగారి కుమారుడు రాజారావునకు ఆమెకు స్నేహముగలిగి ఆమెకు గర్భముకలిగినందున వకీలుగారి యింటినుండి ఆమెను తరిమివేయుదురు. ఆమె దిక్కుగానక వూరిబయటనుండు ఆంజనేయాలయములోనున్న భావిలోపడి ఆత్మహత్య గావింపబోవును. వకీలుగారి గుమాస్తా శ్రీధరుడు ఆమెను ఆ పాపకార్యమునుండి వారించి తన పోషణలోనుంచుకొనును. వకీలు దీనిసెరిగి శ్రీధరుని గుమాస్తా పనినుండి నిలిపివేయును. శ్రీధరుడు పిదప రాజా వీరన్న శెట్టిగారి దుకాణములో గుమాస్తాగా చేరును. ఒకనాడు వీరన్న శెట్టిగారి కుదువనగలలో చంద్రహారము చోరిపోవును. శ్రీధరుడు తారను పోషించుట చూచి సహింపక తన పురోహితుడైన విద్యాలంకాచార్యులవారి సలహాపై వకీలు భీమసేనారావు చోరీకేసును శ్రీధరునిపై మోపించును. విచారణలో వకీలుగారి మోసకృత్యము బయటపడును. తాను శిక్షను తప్పించుకొనుటకై భార్య లీలావతి మాట వినుసరించి, తారను తన కుమారునికి వివాహముజేయుటకు ఒప్పుకొనును. రాజారావునకు తారకును వివాహము జరుగును.

కట్నాలు: రు 5, 3, 2, 1, 0-8-0 స్త్రీలకు 2, 1, 0-8-0.

ఇ. యం. గాన్, ఐ. సి. యస్, (జిల్లాకలెక్టరు) ప్రెసిడెంటు.

రా॥ సా॥ సి. సుబ్బయ్యశెట్టి, గౌరవ కార్యదర్శి.

# కథ

## "నా హేమ"

—చంద్రశేఖరం.

ఆనాడు సోమవారం. మా రిజల్ట్సు తెలిసే రోజు. నా గుండెలు దడదడ మంటున్నాయి. కాయో, పండో అని. తెల్లవారే లేచి ఎట్లాగో గుక్కెడు కాఫీనీళ్లు నోట్లో పోసికొని నేనూ మా విశ్వేశ్వరం బ్రతుకుజీవుడా అంటూ రౌను హాలు చేరాము. పేపరు చూచాము. అందులో మా యిద్దరి నెంబర్లు లేవు. సరే బి. ఎ. క్లాసు మాకిద్దరకే ఖాయమయింది. నాకు వళ్ళే తెలీలేదు. చక్కా యిరువురమూ రూముకు వచ్చి కూరుచున్నాము. మా రావు గాడు పిగరెట్టీ బోయ్యాడు. వద్దన్నాను. రూమంతా మూడు నిముషాల సేపు నిశ్శబ్దమైంది. ఇంతలో ఎవరో తలుపు తెరచినట్లయింది, తిరిగి చూచాను. ఇంకెవరు?... ప్రత్యక్షమయ్యాడు మానాన్న. మొఖమంతా కళ్లు చేసుకొని గగ్గయ్యలాగా. మా రావుగాడి నాన్న జనార్దనరావుగూడ వెనకున్నాడు ధర్మరాజు లాగా. మావార్ని చూడ్డంతోటే నా గుండెలో పిడుగుబడ్డట్లయింది. ఎందు కొచ్చిన బ్రతుకురా దేవుడా! అనుకొన్నాను. మాకంటే ముందుగా వాళ్లు పేపరు చూచి యీ వార్తలకు శివరమైంది, యిక ఎక్కడికి పలాయనమంత్రం పఠిస్తామోనని వచ్చారు. ఏమోయ్! రిజల్ట్సు తెలిసాయా అన్నాడు ప్రళయకాల పర్జన్య గర్జాను కారంగా. ఆ దెబ్బలో మా నాన్న నోటినుండి పిడుగులు రాలాయి. నేను జవాబివ్వలేదు. సరే! శివర మైనట్లేనా? యిక తగులడు కొంపకు అన్నాడు. నేను గది విడిచి చక్కా యింటికి దోవ బట్టాను. మానాన్న నన్ను వెంట వంటు తున్నాడు, హరి నెదిరించే హిరణ్యాక్షునిలాగా.

ఎట్లాగో తల్లి గనక యింత వరిగుగ్గిళ్లు నా విస్తట్లో వడేసి ప్రక్కనుంచొంది. ఇంతలో మా భీముడుగారు వచ్చి ఏమే? ఈ వెధవకు యిన్ని దినాలనుంచీ యిన్నివేలు తగలేసి చదివించిన దానికిప్పుడు సముద్రంలో చక్కెర గలిపినట్లు శేసేశాడు. పోనీ మూడువేల డౌరీతో ఒచ్చిన ఆ పిల్లను కేసేద్దామంటే వీడు నాకు కానివాండ్ల యిండ్లల్లో దూరి ఆ హేమతో గుసగుసలాడి వాగ్దానాలు చెయ్యడానికి మొదలెట్టాడు సరి గదా, మొన్న ఆ హేమకు నిశ్చితార్థాని కోసం పెట్టిన కాసులపేరు నేను తీసుకొన్నానని తెలిసి నన్నడగకనే వాళ్ళు పిడికిచ్చిన గడియారంచైను యిచ్చివేశాట్ట ఆ రాఘవుడిగాడికి. వాణ్ణి యింత వరకూ తెచ్చింది నువ్వే. ఇక వాడు ఎక్కడ ఆడుక్కుతిని ఏ హోటలు కప్పులు గడుగుతాడో చావ్మను అని గంభీరోపన్యాసం వెళ్లబోశాడు. వెంటనే మా అమ్మ అంత ఉడుకుమోతులేనం ఏం టండీ! తినవిచ్చి తరువాత మాటాడకూడదూ. అంత కోపంతో— అదేగదూ యీ సచరాచర ప్రపంచాన్ని వుయ్యాలలూగించే మాతృప్రేమ.

అసలు మా తండ్రిగారు డబ్బయి, యినప్పై కలకు ఆస్తి గడించిపోశాడు. (వరుల కొంపల్ని ముంచేశాండి!) మాట నా మొతక నాన్న ముక్కునా యిల్లాతన్న నాహాన్ని బోశాడు. ఆ ఇంట్లో మా అమ్మ తప్పితే యిక నా కెవ్వరూ అడ్డం వచ్చే వాళ్ళే లేరు. మా నాన్న ఏటికి ఎదురీదే కాటికి అశేశం మనిషి. మద్రాసునుండి వ తేలుతో ఒక పిల్ల నిస్తామని వచ్చారు. మానాన్న అందుకొప్పు కున్నాడు. కాని మాయింటికెదుటనే మా మేన మామ రాఘవరావుగారి గృహం. ఆయనకూతురు హేమలత వుంది. నాకు S. S. L. C. దాకా Classmate ఆ అనుపమాన సౌందర్యరాశికే నా హృదయగృహంలో ప్రేమపీఠ మమర్చాను. ఆ ప్రేమమూర్తికే నా దైనందినారాధన చేస్తున్నాను. కాని, మానాన్నకు మామామకు గల మన స్పర్థతే మా రాగజ్యోతికి ఝంఝూవాతమైంది. హేమను వివాహమాడేదానికి మా అమ్మ ఒప్పుకుంది. కాని, డబ్బయి యేండ్ల సనాతనుడైనా మా నాన్న పట్టువదలని విక్రమార్కుడయ్యాడు.

సాయంకాలం బీచిలో కలిశాడు రావు. అరే! రావ్! ఇది మహారాజులకు కాలంగాని విద్యావంతులైన మన బోటి వాళ్లకు కాదు. ఇక్కడ యిక ఒక్క పూటైనా వుప్పుపుట్టదు మనకు. మా నాన్న ఎల్లుండే ముహూర్తం నిశ్చయించాడు. కనుక నా కొకే ఆలోచన తట్టుతోంది. కాంగ్రెసు జండా ఎత్తుదాం. రేపు జరగబోయే సత్యాగ్రహానికి పల్లెల్లో ప్రచారం చేద్దాం. మనబోటి భ్రష్టులైన యువకులను యిల్లాంటి కష్టపరిస్థితుల్లో గాంధీదేవుని తత్త్వాని మించిందె దొరకదు. ఇదే కర్తవ్యం, ఏం చెప్పు రావ్? అన్నాను. సరే అన్నాడు రావ్. అట్టే మాట్లాడుకొంటూ ఇండ్లదారి బట్టాం.


మాగుమ్మం ఎక్కబోతూన్నాను మోహన్! అన్న ధ్వని వినవచ్చింది. వెనక్కు తిరిగాను. మా మామగారు... గబగబా వెళ్ళి మామయ్యా నమస్కారం అన్నాను. నన్ను ఇంట్లోకి తీసుకవెళ్ళి కుర్చీ చూపించారు. అమ్మాయ్! హేమం! కాఫీ బట్టుకురా, మీ మా మొచ్చాడు అన్నారు. రెండుచేతుల్లో రెండు ప్లేట్లను బట్టుకొచ్చింది. లక్ష్మిలాగా మా హేమం. చెంపకు చేరడేసి కండ్లు, ఆజుంపే లోలక్కులు, నిగనిగలాడే ఆ చెక్కిళ్ళు, రోజారంగుగల ఆ మొఖం, మన్మథ సైన్యాన్ని దోశే ఆ కుటిలాలకాలు. అబ్బ... ఇంకెందుకు లెండి. యిక యే పెద్దనో, యే శ్రీనాథుడో పుట్టుకురావాలి. అబ్బాయ్! నీపెండ్లి ఎల్లుండేటగా! నువ్విలాగున్నావేం? మమ్మల్నిమరచే పొయ్యావుగదా అన్నాడు జాలి చూపుల్తో. నేను తలొంచాను. మోహన్! నువ్వు చదువుకున్నవాడివి. నీకేం చెప్పాల్సింది లేదు గదా ఇక నీయిష్టం. మీ నాన్నగారేమో పట్టిన పట్టు వదలటంలేదు అంటూ లేచి గుమ్మంవేపు వెళ్ళాడు.... నా బంగారు తీగ ఎదుటనే వుంది.

హేమా! అంటూ చేయి పట్టుకొన్నాను. హేమలతకు వికాసం తప్పింది. ఇంకేమి హేమండీ! రేపాక యింటివారు కాబోతారుగా అని కండ్లలో నీరుబెట్టింది. హేమా! నా కంఠంలో ప్రాణాలుండగా నిన్నుదప్ప యింకొకర్ని పెండ్లాడను. మానాన్న నన్నేమి చేసినా సరే! అని రెండు చేతులూ పట్టుకొన్నాను. పాపం హేమ గుటకలు మ్రింగుతూ మీ పెండ్లి పూరేగింపులోగూడా నా శవంగూడా వూరేగ బోతోంది......అని గిఱ్ఱున తిరిగి వెళ్లిపోయింది.

ప్రచారం సాగిస్తున్నాం పల్లెల వెంబడి. మాతో ప్రచారం చేశేవాళ్లందరూ మహాగంభీరోపన్యాసాలిస్తూన్నారు......8 నెల్లయింది. పోలీసువారు నన్ను మా మామయ్య యింటి మీదుగా తీసుకపోతున్నారు. నేను వంచిన తల యెత్తలేదు. మా రావుగాడికి కోసినా నెత్తురు చుక్కలేదు మొఖంలో. మామగారి గుమ్మంలో నుండి అక్కా! బావయ్యోవ్! అంటూ లోనికి పరుగెత్తాడు హేమ తమ్ముడు గిరి. హేమ గబగబా వరండాలోకివచ్చి నన్నుచూచి మోహన్ అని బిగ్గరగా అరిచి నేలకూలింది. నేనూ యీ దృశ్యాన్నే దుఃఖజలపూరిత నేత్రాల్తో చూస్తూ పోయాను....నాహృదయారామంలో బంగారు తీగ వాడిపోయింది.

కాలచక్రం రెండేండ్లకు గిఱ్ఱున తిరిగింది. మమ్మల్ని విడుదల చేశారు. మా రావు గాడు నాకు గుడ్ బై గొట్టి యింటదారి బట్టాడు. నేనూ మామగారి యింటివద్దకే వెళ్ళాను ఎట్లవున్నారో కనుగొందామని. గిరి బైట గోలీలాడుతున్నాడు. అరే గిరీ మామయ్య వున్నాడురా! అన్నాను గుమ్మం లోనుంచొని. నా కళీరముఖం చూచి ఎవరయ్యా నువ్వు? అన్నాడు...... శివ! దీనికి నా అప్పయ్యారన్నే కారణమనుకొని ఇంటిలో ప్రవేశించాను. ఇల్లు కళారహితంగావుంది. మిద్దెక్కా, మంచంలోవుంది హేమ...ప్రక్కనే వున్న మా అమ్మ ఎప్పుడొచ్చావురా అబ్బాయ్! ఎన్నాళ్లకు చూడగలిగానురా నాయనా! అంటూ అప్యాయంగా నన్ను కౌగలించుకొంది...మా అమ్మ మొఖాన కుంకం లేదు... మోహనరావ్! అంటూ ఆలింగనం చేసుకొన్నాడు మా మామయ్య. అబ్బాయ్! ఇప్పుడేనా విడుదల అంటూ కొంగు కొన కంటికి చేర్చించి, మా అత్తయ్య. మామయ్య గుటకలు మ్రింగుతున్నారు కన్నీటితో. హేమ! అని అరచి అమంచంమీదనే కూలాను. అమ్మా! హేమం! మోహన్ ఒచ్చాడే చూడవూ? అదిగో! చూడు, అంది. చిక్కి శల్యమై ఇప్పుడో ఇంకొంచేపటికో అని ఉన్న హేమ ఆతురతతో ఆ! వచ్చారా! ఎక్కడ? అని లేచి నన్ను కౌగిలించుకొని దుర్బలంతో ఆక్టేపడిపోయింది. ఆ కౌగిలింతతో నా ఒళ్లు పులకరించింది. మచ్చెమట్లు పోశాయి. కండ్లలో యిల్లు గిఱ్ఱున తిరిగింది. అబ్బ... హేమం! హేమం! అని అరచాను సంరంభంతో. హేమ పలుకలేదు... మూడుకేలు అలంకారమిస్తామని వచ్చిన వరుల్ని విడిచి నన్నే పెండ్లాడాలని, నిరంతరమూ నాస్మరణ చేసికొంటూ కడకు నావియోగం వల్లనే వంచానబడిన నా హేమయొక్క కోమలమైన ప్రాణవాయువులు కడకు పాంచభౌతిక దేహంవిడచి అనంతమైన యీ ఆకాశగోళంతో విలీనమైపోయాయి.

—

1 గంటలో యౌవ్వనము ఉత్కృష్టమైన సౌఖ్యమును పొందు భాగ్యము మా సుప్రసిద్ధ

'రమణ విలాసిని'

వలన కలుగును. ఒక గంట ముందుగ పాలతో ఒక మాత్రను సేవించినంతట వృద్ధుడు సయితము నవయౌవ్వనుడగును.

వెల రూ. 1/-

రాజవైద్య నారాయణజీ కేశవ్‌జీ.

(7) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.

హోమియోపతి మందులు·

శాస్త్రీయమైన, నమ్మకమైన అమెరికన్ హోమియోపతిక్, బయోకెమిక్ మందులు సరసమైన ధరలకు దొరకును. ఆంధ్రదేశ మంతటను ప్రఖ్యాతిగాంచిన ఔషధాలయము. క్యాటలాగు ఉచితము.

పాప్యులర్ హోమియోఫార్మసీ,
(ట్రెయినింగుకాలేజి సందుఎదుట)
రాజమండ్రి.

చర్మరోగ నివారిణి-

పొడలు - తామర - ఎంగిలిచిడుము - కరపాణి - తీట - అడుసు పుండ్లు - కత్తికాటు మంగలికత్తి వలన - పుండ్లు 64 చర్మవ్యాధులకు దివ్యామృతము.

వలయువారు:— డబ్బి 1-కి 0-4-0.
కనుపర్తి వెంకటసుబ్బయ్య,
జమీన్‌రైతు పవర్ ప్రెస్, నెల్లూరు.

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, కొరి, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. కేటలాగు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు: బి. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

డాక్టర్. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడవారి.
దివ్యౌషధులు



## ఆంధ్ర రైతాంగ విద్యాలయం.

ఏప్రెల్ 1 నుండి 30 వరకు
ఇడుపులపాడులో

---

ప్రారంభకులు — సుభాసు బోసు
ప్రిన్సిపాల్ — ఆచార్య రంగా

భోజనాది వసతులకుగాను విద్యార్థి నెల 1-కి రు 10 యిచ్చుకోవాలి. 200 మందికి మించి చేర్చుకోబడరు. కావున చేరదలచుకొన్నవారు యీనెల 25 తేదీలోగా దరఖాస్తులను డబ్బుతోటి క్రింది అడ్రసుకు పంపవలెను.

పుల్లెల రత్తయ్య,
ఆంధ్ర రైతాంగ విద్యాలయ కార్యదర్శి,
ఇడుపులపాడుపోస్టు (వయా) వేటపాలెం.

★

## దాపట్ల ఒంగోలు నర్సారావుపేట తాలూకాల రైతులకు విజ్ఞప్తి.

ఈ సంవత్సరం ఆం॥ రా॥ రైతాంగ విద్యాలయం మన ప్రాంతంలో ఇడుపులపాడు గ్రామంలో జరుగనున్నది. జిల్లా రైతునాయకులగు శ్రీ లక్ష్మీనారాయణగారు నిర్బంధింపబడిన రోజుల్లో రైతులోకము మిన్నకుండిన నూతన దరిద్రదేవతను ఆహ్వానించుటయగును. విద్యాలయం జయప్రదంగా జరుగుటకు రు 1000 లు కావాలి. కాన అన్ని ప్రాంతాల రైతులు విరివిగా తోడ్పడాలి.

ఇట్లు
పుల్లెల రాఘవయ్య, అంబటి సుబ్బయ్య, లావు అంకమ్మ, కారుమంచి వీరనాగయ్య, అంబటి రామయ్య, చెరుకూరి కోటయ్య, బొచ్చిన సుబ్బారావు, పోతిన వెంకటసుబ్బయ్య. పుల్లెల సుబ్బరాయుడు.

---

## నెల్లూరు వార్తలు.

---

26 తేది పురమందిరాన నెల్లూరు వర్ధమాన సమాజము వారి యాజమాన్యాన శ్రీ బెజవాడ గోపాలురెడ్డిగారధ్యక్షతన తిక్కన జయంతి మహోత్సవం జరుగును. ఈసమయమున స్వవిరచిత "అమృతకర" వ్యాఖ్యాన సహిత "యోగరత్నాకర" సంపాదకులు, "భారతతీర్థ పండిత" "ఆయుర్వేద భూషణ" శ్రీమాన్ యేబూరు శ్రీనివాసాచార్యులవారు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారొసంగు కృతి సన్మానము స్వీకరింతురు. "అమృతోదయము" అనునాటకం ప్రదర్శింపబడును.

★

నెల్లూరు స్వదేశీ, వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనముప్పుడు సంగీత, నాట్యకళ పోటీ పరీక్షలు, కచ్చేరీలు జరుగును. ప్రదర్శన ప్రారంభోత్సవం 23 తేది ఉ॥ 8కి గం. మాజీమంత్రి రామనాథన్ గారిచే జరుపబడును.

★

అల్లూరు వాలంటీరు శిక్షణశిబిరాన్ని ఏప్రెలు 2 నుంచి 16 వరకు జరుపుటకు కోవూరు తా. కాం. కార్యవర్గంవారు తీర్మానించారు.

★

గూడూరు ఆదివెలమ విద్యార్థి సంఘ పునః ప్రారంభోత్సవము ఏప్రెల్ నెలాఖరున జరుగనున్నదిగాన, జయప్రదంగా జరుగుటకు పెద్దలు సాయం చేయాలని జె. వి. రావుగారు గూడూరు నుంచి వ్రాయుచున్నారు.

---




గ్రామరస్తాలను బాగుచేయుటకు అనంతపురం జిల్లాబోర్డువారు కర్నూలుబోర్డునుండి రు 1 లక్ష అప్పుచేయుటకు నిశ్చయించి నటులను, రెండు జిల్లాబోర్డుల అధ్యక్షులు కలసి ఆలోచించెదరని తెలియుచున్నది. దీనికై ప్రతిబండిపైన ఒక రూపాయ పైసెన్సు రుసుము విధించుటకు పేరియాడికల్ కాన్ఫరెన్సులో చేసిన సూచనను జిల్లాబోర్డు అధ్యక్షుడు సభ్యుల అభిప్రాయానికై ఒక సర్క్యులరు పంపిరి.

---

## ఏలం ప్రకటన.

---

నెల్లూరు జిల్లాకోర్టు O. P. 72/39 లో మైనరు చావకూరు సుబ్బయ్య ప్రాపర్టి గార్డియన్ శ్రీ యస్. రంగస్వామి అయ్యంగారు బి. ఏ. బి. ఎల్. వాండ్ల పవర్సు మైనరుకు సంబంధించిన గూడూరు తాలూకా మొమిడిగ్రామం లో షుమారు ... ఎకరములలోని వాటా పుల్లో నమిష్టిన ... బహిరంగముగా 4—4—40 తేదిన ఏలం వేయుబడును. ఏలపు నిబంధనలు ... గురించి పాట పెట్టువారు సదరు ప్రాపర్టి గార్డియన్ వారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును. ఏలము గూడూరు తాలూకా ... పట్నం గ్రామంలో జరుగును.

యస్. రంగస్వామి అయ్యంగార్,
బి. ఏ. బి. ఎల్. వకీలు,
నెల్లూరు.

జమీన్ రైతు

22-3-1940

## కిం కర్తవ్యం?

రాంఘురు కాంగ్రెసు గాంధిమహాత్ముని నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించి, దేశీయ పోరాట సారధ్యం ఆయనచేతిలో పెట్టింది. మహాసభలో వర్కింగు కమిటీవారి పాట్నాతీర్మానం అత్యధిక మెజారిటీతో ఆమోదించ బడింది. ప్రతికూలురు 16 మంది మాత్రమే. ఈతీర్మానానికి తేబడిన సవరణలమీద దేనికిగాని, వెయి ఓట్ల కంటె అధనంరాలేదు. సోషలిస్టు పార్టీ వారు సంపూర్ణంగా గాంధిజీ నాయకత్వంపట్ల విశ్వాసం ప్రకటించారు.

తన నాయకత్వంపట్ల సంపూర్ణ విశ్వాస మున్నట్లు ఋజువు అయితేనేగాని, పోరాటం ఆరంభించనని గాంధిజీ యిటీవల చెబుతూ వచ్చాడు. కాంగ్రెసు మహాసభలో యిచ్చిన ఉపన్యాసాలలోకూడా యిదే షరతు నొక్కి చెప్పినాడు. రాంఘురు కాంగ్రెసు యీ సందేహాన్ని తొలగించింది. కాంగ్రెసు వారంతా పోరాటానికి, గాంధిజీ నాయకత్వానికి సరిత పిస్తున్నారని, పోరాటానికిదేశం సిద్ధంగావుందని స్పష్టమయింది. ఇంకను పరీక్షించాలని గాంధిజీచెప్పడానికీల్లేదు.

ఫార్వర్డుబ్లాకువారుగూడ గాంధిజీ పోరాటం ఆరంభిస్తే ఆయన నాయకత్వాన్ని శిరసావహించి రంగంలోకి దుముకు తామంటున్నారు. ఇరువురికిని భేదాభిప్రాయం ఎప్పుడు పోరాటం ఆరంభించుటాయను విషయంగురించి మాత్రమే. పోరాటం అనవసరమని ఎవరును తెల్పుటలేదు. రాజీ ప్రతికూల సభ వారు ఏప్రెలు తే 6 దీ నుండి అఖిల భారత పోరాటం ప్రారంభించడానికి తీర్మానించారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి కాంగ్రెసు కోర్కెను బ్రిటిషు ప్రభుత్వంవారు ఆమోదించు సూచనలు కనుచూపు మేరలో లేవు. కాబట్టి పోరాటం రాకతప్పదా?

## పళాసా రైతు మహాసభ

అఖిల భారత రైతు మహాసభ ఉత్తర విశాఖజిల్లా పళాసాగ్రామంలో ఈనెల 23 తేదినుండి 27 వరకు జరుగనుండుట ఆంధ్రులు గర్వింప తగింది. కాని మనరాష్ట్రంలో యీ మహాసభ జరుపబడని వుప్పొంగి గర్వించిన లాభం

## 5-వ అఖిల భారత రైతు మహాసభ - పళాసా.

కార్యక్రమము:

| | | |
|---|---|---|
| 23—3—40 | తేది | ఉ॥ 9 గం॥కు అధ్యక్షునిరాక ఊరేగింపు ఉ॥ 10 గం॥కు వాలంటీరు రాలీ. |
| 24—3—40 | ,, | అఖిలభారత కిసాన్ కార్యనిర్వాహకసంఘ సమావేశం. |
| 25—3—40 | ,, | ఉ॥ 8 గం॥ నుండి 12 వరకు, సా॥ 3 నుండి 8 వరకు క్రొత్తగా ఎన్నుకోబడిన అఖిల భారత కిసాన్ సభ సభ్యుల సమావేశము (సబ్జక్టు కమిటి) |
| 26—3—40 | ,, | ఉ॥ 8 గం॥ నుండి 10 వరకు సబ్జక్టు కమిటీ. 10 గం॥ సు భా సు చం ద్ర బో సు గా రి చే పతాకోత్సవం. సా॥ 3 గం॥ నుండి 8 గం॥ వరకు మహాసభ |
| 27—3—40 | ,, | ఉ॥ 8 నుండి 12 వరకు, సా॥ 3 నుండి 8 వరకు మహాసభ. |

లేదు. అందరును అన్నివిధాలా సాయంచేసి మునుపటి మహాసభల కన్నను మిన్నగ జరిపించగలిగి నపుడే ఆంధ్రుల కీర్తి, కార్యోత్సాహము, వెల్లడికాగలదు. ఆచార్య రంగాగారి ప్రకటన వలన వివిధజిల్లాలు ఆర్థిక సహాయంచేయడంలో తగిన వుత్సాహం చూపడం లేదని తెలుస్తున్నది. భారతజాతీ యోద్యమం తోపాటు రైతుఉద్యమం కూడా నేడు పరీక్షా సమయంలోవుంది. మహాసభ కధ్యక్షు డుగనెన్నుకోబడ్డ కామ్రేడ్ రాహులు సాంకృతాయనగారు దేశరక్షణ చట్టం క్రింద అలహాబాదులో యీనెల 15 తేదిన అరెస్టు చేయబడ్డారు. దీనికి సరియైన జవాబు పళాసా మహాసభ యివ్వవలసి యున్నది. మహాసభ జయప్రదంగా జరగాలంటే అన్ని జిల్లాలు శక్త్యానుసారం ధనసహాయం చేయాలి. అన్ని ప్ర దే శా ల నుం డి రైతులు తండోప తండాలుగా పళాసాకు రైతుయాత్రలు సలిపి మహోత్సవంలో పాల్గొని తమ కార్యశూరత్వాన్ని ప్రకటించాలి. ఏనాడైతే వీరు చైతన్యంపొంది ముందుకు రాగ లుగుదురో అనాడు వీరికి మోక్ష ప్రాప్తి చేకూరగలదు. కాబట్టి ఆంధ్ర రైతాంగము ఈసదవకాశమును జారవిడువక, పళాసా మహాసభ దిగ్విజయంగా జరుగుటకు నడుములు బిగించవలెనని కోరుచున్నాము.

## ఏప్రెలు 6 పోరాటం.

### రాజీ ప్రతికూలసభ తీర్మానం.

బోసుగారధ్యక్షతన జరిగిన రాజీ ప్రతికూల మహాసభ ప్రధానతీర్మానంలో "అఖిల భారత కార్యాచరణ సంఘమొకటి యేర్పాటు చేయాలని, ఏవిధంగా జరగాలో సలహా సూచనలిస్తా మన్యవేక్షణ చేయాలని, ఏప్రెలు 6 వ తేదినాడు వివిధరాష్ట్రాల్లోను, జిల్లాల్లోను స్థానిక వుద్యమాలను తీవ్రతరం చేయాలని, ఆనాడే అఖిలభారత దేశంలో జాతీయపోరాటం ప్రారంభం కేయాలని తెలుపబడింది.

## లఘు విమర్శలు:

—:○:—

14 వ పేజీ కొరవ.

### పట్టాభికి ఓదార్పు:

కాలంబాగులేనపుడు దెబ్బపైదెబ్బ తగులుతుందని అంటారు పెద్దలు. సామెతలు వూరకే నేపుట్టలేవా? చూడండి పాపం పట్టాభి విషయం. రాష్ట్ర అధ్యక్షతపదవి, దానివెంబడి వర్కింగు కమిటీ సభ్యత్వం రెండుపోయినాయి. ఇక నేమిసంభవించునందో. వెలుగులొన్నాళ్లు, చీకటిలొన్నాళ్లు.

వర్కింగుకమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానం పంపుతారనుకుంటా?

★

### వరదాచారి ఆంధ్రుడేనా?

మద్రాసు ప్రభుత్వంవారు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రు 3½ లక్షలు గ్రాంటు యివ్వడంవల్ల వరదాచారిగారు కడుపుమండి, కడుపు పట్టలేక యీ గ్రాంటు అనవసరమని ప్రకటించాడు. తిరుపతి ప్రాచ్యవిద్యాలయ ఖర్చు లక్షలు లక్షలు సహించినవీరు, ఆంధ్రవిశ్వవిద్యాలయంవిషయంలో యీ విధంగా ప్రవర్తించడంవల్ల వీరిలోని ఆంధ్రత్వం ఎటువంటిదో బయట పడిపోయింది. ఏ ముఖంతో యింకా నేనూ ఆంధ్రుడ నేనని ఆచారి చెప్పుకుంటాడు?

★

### సత్యమూర్తి ఆంధ్రాభిమానం.

మదరాసులో తెలుగువారు అత్యధికంగా వున్నందువ ఎన్నికల ఓటరుల జాబితాలు తెలుగులోకూడా ప్రచురింప వాలన్న నగరఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘంవారికోర్కెను కార్పొరేషన్ లో ఆమోదించ బడియుండగా, యీ సూచన "సహేతుక మైనదిగా కనబడదు" అని మేయరు సత్యమూర్తిగారు ప్రభుత్వంవారికి వ్రాసినటుల తెలియుచున్నది. నెల్లూరులో యిటీవల శ్రీ గోపాలరెడ్డిగారు రుపన్యసిస్తూ కార్పొరేషన్ కమీషనరు పనికి ఆంధ్రుడగు పుల్లారెడ్డిగారు నియమించబడడానికి కారకులు సత్యమూర్తిగారేనని ఆంధ్రులపై వారికి చిన్న మాపులేదని వారిపై కురిపించబడిన విమర్శలకు తావులేదని సత్యమూర్తిగారిని పైకెత్తి పెట్టినాడు. నాటిసభలో నుండిన సత్యమూర్తిగారిని చూచి ప్రేక్షకులు అయ్యో పాపం! అని జాలిపడ్డారు. కానినేడు సమయం వచ్చినపుడు సత్యమూర్తిగారు ఆంధ్రులమీద ఎంతదెబ్బ తీశాడో చూడండి. దీనివల్ల మద్రాసులో ఆంధ్రులను అణిచిపెట్టడానికి తమిళులు సర్వప్రయత్నాలూ చేస్తారని స్పష్టమవుతూవుంది రానున్న కార్పొరేషన్ ఎన్నికల కోలాహలం ఆంధ్రులు, తమిళులమధ్య బహు తీవ్రంగా వుండగలదు.

—

************************

## లాహోరులో కాల్పులు

లేరకతూగావట్టి నిబంధనలను నుల్లంఘించి పాయుంధ వుత్సవమునకై బయలుదేరిన 150 మంది ఖాక్సార్లపై పోలీసులు తుపాకులు కాల్చిరి. పోలీసువారిపైబడి ఖాక్సార్లు కొట్టినమీదట తుపాకులు కాల్చబడినవని పంజాబు ప్రభుత్వం ప్రకటించింది. హతులైనవారి సంఖ్యమొత్తం 30 మంది అందులో ఇద్దరు పోలీసులున్నారు. గాయపడినవారు 39 మంది.

************************

## దేశరక్షణ చట్టం

నిర్బంధ పరంపరలు.

### చెన్నపురి.

14 తేది మంగుళూరులో పోలీసులు యస్.వి. ఘాటే గారిని అరెస్టుచేసి వెల్లూరుకు పంపినారు.

17 తేది "స్వతంత్రభారత" కరపత్రములు దొరకుతవనె వుద్దేశ్యంతో పోలీసువారు దర్శి చెంచయ్య, డాక్టరు పువ్వులపల్లి రామచంద్రయ్య ఆంధ్రపత్రికలోని కార్మికుడు మల్లిఖార్జునరావు, చెన్నపురి విద్యార్థి సంఘకార్యదర్శి పి. తిరుమలరావు, మరికొందరి యిండ్లు సోదాలు చేసినారు. ఎవరివద్దను కరపత్రములు దొరుకలేదు. కొన్ని పుస్తకములను పోలీసులు తీసుకొనిపోయిరి.

### బొంబాయి:

మార్చి 15 తేది రాత్రి 10 గం॥ లకు గిర్ని కాంగారు యూనియనుయొక్క ప్రధాన కార్యదర్శియగు యస్. వి. దేశపాండే గారు అరెస్టుచేయబడిరి. వారిటీవల అభ్యంతరకరమగు రెండుపన్యాసములను గావించిరట. ఎర్రవాడ జైలుకు పంపిరి.

మార్చి 16 తేదీన శాసనసభ్యుడు, సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీకి చెందినవాడునగు ఎస్. వి. పరులేకరువారు అరెస్టుచేయబడిరి. ధార్వాడలో యుద్ధప్రతికూలమగు నుపన్యాసము నిచ్చినారట. అందుకై వీరిపై కేసునడుస్తున్నది.

### అలహాబాదు.

15 వ తారీకున పలాసాలో జరుగనున్న అఖిలభారత రైతుమహాసభ అధ్యక్షుడుగా నెన్నుకోబడిన రాహుల సాంకృత్యాయనగారిని పోలీసులు అరెస్టుచేసిరి.

డాక్టరు జడ్. ఎ. అహమదుగారి యిల్లును సోదా చేసినారు. "భారత దేశము,యుద్ధము" అను పుస్తకా కరపత్రములను పోలీసులు తీసుకపోయిరి.

### చిట్టగాంగు: 17 వ తేది.

ఇటీవల విడుదలపొందిన రాజకీయ ఖైదీలు నల్గురు తిరిగి నిర్బంధచర్యకు గురియైనారు. 3 మాసముల వరకు వారు స్వస్థానముల వదలిపోరాదు. వారి రాజకీయమిత్రులతో సంప్రతింపులు జరుపరాదు. తమ రాజకీయ భావములను వెల్లడించరాదు. ఆయుధముల నుంచుకొనరాదు.

19— అహాపుద్దీను చౌదరీ, అహమదుచౌదరీ త్రైలోక్య చక్రవర్తి, మధానుదత్త గార్లకు 1 సం॥ విడిశైదు విధించబడినది.

ఇంకను దేశంలో అనేక నిర్బంధాలుజరిగినవి.

—

## నెల్లూరు స్వదేశీ ప్రదర్శనంలో సంగీత కచ్చేరీలు

23 తేది:- సి. యస్. క్రిష్ణఅయ్యర్ (గాత్రము) ఈరోడు విశ్వనాథ అయ్యర్ (ఫిడేలు), కొత్తంగూడి శ్రీనివాసన్ (మృదంగం)

24 తేది:- మాస్టరు టి.ఆర్. మహాలింగం(ఫ్లూటు) ఈరోడు విశ్వనాథఅయ్యర్ (ఫిడేల్) కొత్తంగూడి శ్రీనివాసన్ (మృదంగం)

25 తేది:- నాట్యగాన పోటీ.

26 తేది:- బి. నరసింహారావు భరతనాట్యము.

# నామాట శిరసావహిస్తే ఒక్క నెలలో జయమొందుతాము-

## కాంగ్రెసు కమిటీలు సత్యాగ్రహ కమిటీలుగా మారాలి.

### విషయ నిర్ణయసభలో గాంధిజీ ఉపన్యాసం.

రాంఘరులో విషయ నిర్ణయసభలో మార్చి 18 వ తారీకున గాంధిజీ ఉపన్యసించినాడు. ఫైజపూరు కాంగ్రెసు మహాసభలో మాట్లాడిన తర్వాత ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీలో ఆయన మాట్లాడడం యిదే మొదటిపర్యాయం. "ప్రజాపరిషత్తు అని పెద్ద పెద్ద మాటలు మీరుపయోగిస్తున్నారు. నానమ్మకం వకటే. చతుర్విధ కార్యక్రమము (1) ఖద్దరు గ్రామ పరిశ్రమలు (2) అస్పృశ్యతా నివారణ (3) మద్యనిషేధం (4) అహింసాతత్వంవల్లనే ఈదేశానికి స్వరాజ్య ప్రాప్తి గల్గుతుందని నా నిశ్చితాభిప్రాయము" అని ఫైజాపూరులో జెప్పినాడు.

ఇప్పుడు మళ్లీ ఆ ధోరణిలోనే ప్రారంభించినాడు. ఉపన్యాస సారాంశం:—

ఈసభలో మాట్లాడవలెనని నేనే కోరినాను. మీఅందరితో మళ్లీ పరిచయం గలుగజేసుకొనుటకై వచ్చినాను. తీర్మానానికి మీలో ఏడ్గురో ఎనమండుగురో తప్ప తతిమ్మావారందరు అనుకూలురుగానే వున్నారు. అందువల్ల నామీద వున్నభారం మరింత హెచ్చు అయింది... వాగ్వాదంలో మీరు చాలా అభివృద్ధి జెందియున్నారు. అది మంచిదే. సవరణలుకూడ అధికమవుతున్నాయి. (నవ్వు) ఇదీకూడ మంచిదే. ఒకరి అభిప్రాయాలు ఒకరికి, భిన్నభిన్నమైనవి తెలుస్తవి. తెలియవలె. ఇవ్వాళకాకపోతే రేపైనా ఆ అభిప్రాయాలు అంగీకారం పొందవచ్చు.

నేను మొదటినుంచీ చెబుతూ వున్నాను. నేను పనిచేయవలెనంటె నా శక్తికొలది నాకు తోచినరీతిగానే చేయగలను... ఇదివరలో నే చెప్పిన షరతులు అన్ని పూర్తికాకపోయినా, వుద్యమం ప్రారంభించడానికి పూనుకుంటున్నానని అన్నమాట వాస్తవమేగాని, ఈసారిమాత్రం తుచ తప్పక నేకోరిన షరతులు పరిపాలింపబడవలె. సేనాని తనసైన్యానికి తాను ఏపద్ధతుల మీద వారిని నడుపుతాడో వారికి తెలియజేయవలె.

మనత్రోవలో రెండు ఆటంకాలు వున్నాయి. ఒకటి ఎదుటిపక్షంవారినుండి, రెండవది మనలో మనకున్న కలతలు.

ఎదుటివారికి ఎంత విపులంగా జెప్పవలెనో అంత విపులంగానూ, స్పష్టంగానూ మనవైఖరిని తెలియజేశినాము. బ్రిటిషు ప్రభుత్వంవారు కూడ తమఅభిప్రాయాన్ని తెల్పినారు.

నేను మొదటినుంచి చెబుతూ వచ్చినాను. శాసనోల్లంఘనంలో మనపోరాటం చక్కని పద్ధతుల ప్రకారం సాగుతూవుంటె ఎదటివారివల్ల గలిగే చిక్కులగురించి ఆలోచించ నక్కరలేదు.

మనలో వున్న లోపమేమంటే రిజస్టరులో కాంగ్రెసుసభ్యులు చాలామంది వున్నారు. కాంగ్రెసుకు అధికారం వచ్చినతర్వాత, స్వలాభాపేక్షపరులై కాంగ్రెసులోచేరి సంస్థకు చెఱుపు జేసినారు. కాని బహిరంగమైన ప్రజాసంస్థల్లో కొత్తగా అలాంటివాళ్లను రాకుండా జేయటం గూడ కష్టమే. ప్రజాభిప్రాయం ఇంకా అంత చైతన్యవంతంగా లేదు.

వోట్లకొరకు మాత్రమే ప్రాథమిక సభ్యులను కాంగ్రెసులో చేర్పించినంతకాలం మనస్థితిఇంతే. కాంగ్రెసులో శిక్షణలేదు. వేర్వేరు కక్షలు. యీ కక్షలమధ్య పడి కాంగ్రెసుసంస్థకే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చింది. ప్రజాసత్వ మంటే ఇది అని నేనెన్నడూ అనుకోలేదు. కాంగ్రెసు ప్రజాసంస్థ కావడమేకాక పోట్లాడే పార్టీగూడాను. మనం సైన్యంగా వ్యవహరించినంతకాలం ప్రజాసత్వం వుండదు! సేనానివద్దనుండి వచ్చిన ఆజ్ఞల శిరసావహించి పోవలెను. చరిత్రలో నాకంటె బలహీనుడైన సేనాని మరొకడు వుండబోడు. మీప్రేమ విశ్వాసములే నాశక్తి. సంపూర్ణ స్వాతంత్ర్య శపథంలో జెప్పిన షరతులను పరిపాలించి తీరవలెను. లేకపోతే పోరాటం ప్రారంభించడం నావల్లగాదు. మీరు మరొక సేనానిని నియమించుకోవచ్చు.

1920 నుండి చర్ఖా, ఖాదీ కార్యక్రమం వున్నది. అహింసాతత్వం వున్నది. మీరు బహుశా వాటియందున్న నమ్మకం విసర్జించినారేమో? నాకుమాత్రం ఆపిచ్చి నమ్మకంపోలేదు.

రాజీ సమాధానానికి నేనెప్పుడు సిద్ధమేనని చెబుతున్నాను... కాని అసమాధానం దేశానికి నష్టం గలుగజేసేదిగా వుండదు. నేను భారత దేశాన్ని అమ్మివేయను. నేనేంజేసినా, ఈదేశం యొక్క బలాన్ని అభివృద్ధిజేయడానికే చేస్తాను.

తీర్మానంలో సత్యాగ్రహమనే పదానికి ముందు 'ప్రజ' అనేమాటలేదని కొందరాక్షేపించినారు. ప్రజాబాహుళ్యం జేసే శాసనోల్లంఘనానికి కాకపోతే, నేను మీవద్దకు రావడం దేనికి? మీరీవిషయాన్ని శ్రద్ధగా ఆలోచిస్తున్నారో లేదో, నాకుమాత్రం అదేఆలోచనగా వున్నది. మీఅందరి సహాయంవల్ల ఈగొప్పప్రయత్నం నెరవేరితే దేశానికేకాదు, లోకానికంతటికి శుభప్రదమౌతుంది.

కాంగ్రెసు కమిటీలన్నీ సత్యాగ్రహ కమిటీలు గావాలె. నేను చెప్పినట్లు తుచ తప్పక ఈ ప్రజాసంస్థ నడుచుకోవలె. లేకపోతే లక్షలమంది వృథాబాధపడిపోతారు. ఈ దేశానికి వచ్చిన అధికారాన్ని నిల్పడానికి నా ప్రాణాన్నిస్తాను. ఆశక్తి అహింసవల్ల వచ్చేది. నాకు తెలుసును ఆ సంగతి.

పోరాటం ప్రారంభించేవారికి నేనడ్డంరాను. ఇతర మార్గాలనుకూడ మీరు త్రొక్కవచ్చు. ఇక్కడ తీర్మానం ప్యాసైనంత మాత్రాన మీరంతా దానికే కట్టుబడిపోయినారని అనుకోనవసిన పనిలేదు. కాని కాంగ్రెసును వదలి ఆపని జేయండి. కాంగ్రెసులో వుండి, కాంగ్రెసును ధిక్కరించడం న్యాయంగాదు. నాపద్ధతి వక్కటే, పాతపద్ధతి. అది ఎవ్వరికి చెఱుపుచేయదు. ఇప్పటికైనా వారు హృదయపూర్వకంగా దాన్ని బలపఱచి సహకారంజేస్తే, ఒక్క నెలలోపలనే నేనేం చెయ్యగలనో చేసిచూపుతాను.

---

# అంతర్జాతీయ రంగం:

—చుండి జగన్నాథం.

విచిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నవి. పరమశత్రువులనుకొన్న సోవియటు జర్మనీ లేకమైనవి. అందుకు అలిగిపోయి, తాటస్థ్యంగా వున్న ఇటలీకూడ వారితోఏకమయ్యే పరిస్థితులు వచ్చినవి. సోవియటు శక్తి యిందువల్ల నానాటికి బలీయమౌతున్నది. ఈ బలమంతా ప్రస్తుతం ఇటలీ జర్మనీలకు మహోపకారి. ఆంగ్ల ఫ్రెంచి సామ్రాజ్యాలను ఛీకోవచ్చును. ఆమెరికావారికి తమ విశ్వరూప ప్రదర్శనంజేసి బెదరగొట్టి, రాజీ సమాధానికి లొంగగొట్టవచ్చునని వీరిఆశయము.

★

బ్రిటిషు మంత్రివర్గమువారి ఎత్తుకు పై ఎత్తు జర్మనీనియంత వేసినాడు. జర్మనీనుండి ఇటలీకి బొగ్గుసరఫరా మొదట నిల్పుచేయించి, తిరిగి నిరాటంకంగా బ్రిటిషు మంత్రివర్గం పోనిచ్చింది. అందువల్ల ఇటలీని మంచిజేసుకొని, జర్మనీనుండి మరింతదూరంగా ఇటలీని విడగొట్టవచ్చునని బ్రిటిషుప్రభుత్వం ఆశించింది. ఆ యాశ నిరాశ అయింది.

★

జర్మనీ సోవియటు- సంధిని భగ్నంజేసే నిమిత్తము ఫిన్లండు యుద్ధాన్ని ఆధారంగా ప్రయత్నం జేస్తామని ఆంగ్ల- ఫ్రెంచి ప్రభుత్వము లాశించినవి. ఫిన్లండుపతనం జర్మనీకే ఎక్కువ ప్రమాదకరమని ప్రచారం సాగించినారు. 'నిండా మునిగినవానికి చలేమిటి' అని హిట్లరు తర్ఫీదు పొందిన సేనానులను పంపించి, సోవియటుసేనల నడిపించి ఫిన్లండును లొంగదీసి సోవియటునకు హస్తగతం జేసినాడు. ఆమెరికా సోవియటు యూనియనువైపు జూపిన బెదిరింపులు, ఆంగ్ల, ఫ్రెంచి సైన్యసహాయము వృథాయైనది.

★

టర్కీని సోవియటునుండి విడగొట్టవలెనని ఆంగ్ల ఫ్రెంచిపాలకుల పన్నాగములును పూర్తిగ నెరవేరలేదు. సోవియటు కోర్కెప్రకారం డార్డనెల్సు జలసంధిలోకి ఆంగ్ల ఫ్రెంచియుద్ధనావలను రానీయకుండ వుండుటకు టర్కీ అంగీకరించలేదు. కాని సోవియటుతో ఎన్నటికీ తగువుకు దిగనని స్పష్టంగా జెప్పింది.

★

రుమేనియా సరిహద్దులందు సోవియటు శక్తి యొక్క ప్రమాదమును గురించి ఇటలీ భయపడుతూవచ్చింది. కాని ఎంతకాలమని భయపడి తటపటాయింపగలదు? కనక జర్మనీతో కలసి మధ్య, తూర్పు యూరపు రాజ్యాలందు తన ప్రాబల్యమును రక్షించుకొని, సోవియటు మైత్రిని కుదుర్చుకుంటే, ఇటలీకి యూరపులో రాజకీయ ప్రాబల్యం భద్రంగా వుంటుంది. తాత్కాలికంగా ఇంతకన్నా జేయవలసిన పని మరొకటి ఇటలీకి తోచటంలేదు. రాజ్యములతో కయ్యమునకుదిగి, మధ్య: తూర్పుయూరపీయను రాజ్యములందు తన ప్రాబల్యానికి ముప్పుతెచ్చుకోవడం దేనికి?

★

అదీగాక సోవియటు శక్తియొక్క వ్యాపకాన్ని మధ్య, తూర్పు యూరపు ఖండమునందు అరికట్టవలెనంటే, జర్మనీ తాను కలసి సమాధానానికి వస్తే సెలవ్వ మార్గం కనిపించడంలేదు.

★

ఇంక ఇపుడు సమ్మరువెల్సుగారి రాయబార ఫలితం ఏమవుతుందో? జర్మనీ రాయబారి పోపుకు నివేదించినట్లుగనే యుక్తియుక్తంగా సమ్మరువెల్సుగారికి హిట్లరు ముస్సోలినీ ద్వయం నివేదించివుంటారు. "యూరపులో బోల్షివిజ వ్యాపకాన్ని అరికట్టడానికి మేమిరువురము ఇక పూనుకున్నట్టే. మాకు కావలసినవి ఆంగ్ల, ఫ్రెంచి పాలకులవద్ద యిప్పిస్తే మాకింక తగాదేలేదు."

★

సమ్మరువెల్సుగారు వెళ్లి రూజువెల్టు గారికి ఏమని చెబుతారో? యుద్ధంలోదుమికి మిత్రమండలికి సహాయంజేసి ఇటలీ-జర్మనీ-సోవియటు త్రయమును ఓడగొట్టడానికి ప్రయత్నించడమే మంచిదని సలహాయిస్తారో? లేక మిత్రమండలి వారిని పిలిచి సమాధానపఱచి హిట్లరుకు యూరపులో స్థానం వదలిపెట్టి వలసరాజ్యాల్లో కొంతకు కొంతభాగం యిప్పించమని సలహా యిస్తారో?

అమెరికావారికి ముఖ్యంగా కావలసినది, యూరపులో శాంతి, పెట్టుబడి విధానం. ఇవి రెండు వున్నపుడే తమ వడ్డీ వ్యాపారతవానికి విలువవుంటుంది. తద్వారా లోకంలో తనమాట చలామణీ అవుతుంది. గ్రామంలోని పెద్దరెడ్డిగారి స్థానమే లోకంలో అమెరికా పొందియున్నది.

★

హిట్లరు కోర్కెలు నెరవేరినా తమ అజమాయిషీకేమీ లోటువుండదు. వాళ్లకు అప్పులుగావలసిందే. ఎంతఅప్పు ఇవ్వడానికైనా అమెరికాకు దబ్బున్నది. పైగా, సోవియటు రాజకీయశక్తి విజృంభించినా, ప్రపంచంలో సామ్యవాదవిప్లవం యిప్పట్లో వస్తుందని ఎవ్వరూ అనుకోడం లేదు. రష్యాను నాశనంజేస్తే తప్ప నిద్రబోగూడదని కంకణం కట్టుకోవలసిన అగత్యం అమెరికావారికేమీ వుండనక్కరలేదు. సోవియటు విజృంభణను మాత్రం అరికట్టాలనే కోరుతుంది. ఆ కోర్కె యిప్పట్లో ఇటలీ, జర్మనీలు వకటై, మధ్య తూర్పు యూరపులో కాపలా కాస్తే గాని జరగదు.

★

కనక యిప్పటి పరిస్థితుల్లో, జాగ్రత్తగా ఆలోచిస్తే ఎట్లాగైనా శాంతిసమకూర్చవలెననే సంకల్పం గలగడం సహజమైన విషయం.

కాని అన్నీ మనమనుకున్నట్టే జరుగుతున్నవా? యూరపు రాజకీయ చదరంగంలో ఎత్తుకుపై ఎత్తులు ఎట్లా పడుతవో? కాలగర్భంలో ఏమి దాగివున్నదో?

---

## గూడూరు తాలూకా ద్వితీయ రైతుమహాసభ

గూడూరులో 30-3-40

అధ్యక్షులు:- నంగల్ల కోదండరామరెడ్డిగారు
సభాప్రారంభకులు:- ఆచార్యరంగా గారు
జాతీయపతాకం:- శ్రీ రెబాల దశరధరామిరెడ్డి.

తాలూకా రైతులు ప్రత్యేకపెట్ట దలచుకున్న తీర్మానాలు తే 27-3-40 ది. సాయంత్రం లోపుగ సంఘ కార్యదర్శియగు యల్లంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారికి గూడూరులో అందజేయవలెను.

మహాసభ మధ్యాహ్నం 2-45 గం॥ నుండి శ్రీరామకృష్ణ సినిమాలో జరుగును.

జి. వి. చలపతినాయుడు,
ఆ॥ సంఘాధ్యక్షుడు.

# సినిమా పేజి:

## స్టూడియో వార్తలు.

కాళిదాస:

తయారైంది కాళిదాసు. హెచ్. వి. బాబు దీన్ని డైరెక్టు చేశాడు. ఏప్రెలు ప్రథమంలో రిలీస్ అంటున్నవి ప్రకటనలు. కన్నాంబ - కృష్ణవేణి - అద్దంకి- ఇందులో ప్రధానులు.

"కాళిదాస నవంకవయః
సకర్కరంపయః"

అన్నాడు,

★

జీవనజ్యోతి:

ఇదీకూడా జయాఫిల్మ్సువారి జీవనజ్యోతే! అయితే యిది సాంఘిక చిత్రం. కచదేవయాని డైరెక్టుచేసిన ద్రోణంరాజు చినకామేశ్వరరావే దీన్ని డైరెక్టుచేస్తున్నాడు! ఇందులో ప్రధాన రాణి కృష్ణవేణి. విడుదలకాస్తే ఆలశ్యం ఉన్నట్టు లేదు.

★

కాలచక్రం:

సర్వంసిద్ధం. విడుదలెప్పుడనేది ఇక పురోహితుని పంచాంగంలో ఉంది. "ఏరుముందా ఏకాసి ముందా" అన్నట్లు. కాలచక్రం ముందా కాళిదాసు ముందా అనేదే మీమాంస.

★

చండిక:

దీనికి గూడా వివాహ ఘడియలు సమీపించాయి.

నటులా! రాఘవాచారి - కన్నాంబ వంటి ఘటికులు. దగ్గరకుడా హాలీవుడ్‌లో కాలుపెట్టి వచ్చిన ప్రకాష్. ఇక రుచి ఏలా వుంటుందో మీరే చెప్పండి?

★

ఇల్లాలు.

మళ్లీపెళ్లి తీసుకొని రామబ్రహ్మం గర్భాన ఇల్లాలయిన కాంచనమాల ఏమంటున్నదో?

★

బిడ్డలు ఎలాపుడుతున్నారు?

ఈదృశ్యాన్ని ఏవిధమైన మరుగు లేకుండా చూపించే చిత్రం బ్రిటనులో ప్రదర్శింపబడు చున్నది. దీన్ని చూడడానికి 18 యేండ్లలోపు వారికి టిక్కట్లు అమ్మరు. ప్రేక్షకులలో ఎంతోమంది పురుషులు యీదృశ్యాలనుచూచి మూర్ఛపోయినారు.

★

గాంధిజీ జీవితంఫిల్ము.

గాంధిజీ జీవితచరిత్రను పూర్తిగా తెలుపు ఒక ఫిల్మును డాక్యుమెంటరీ ఫిల్ముల కంపెనీ వారు తయారుచేస్తున్నారు. 31 భాషలలో దీనిని ప్రదర్శిస్తారు.

★

## మీరాబాయ్‌లో మేకప్:

పత్రికల్లో పనిచేసేవాళ్లకు మేకప్ అంటే కూర్చబడిన వ్యాసాలను పేజీలుగా కట్టించటం.

ఆటపాటల్లో ఉన్నవారికి మేకప్ చేయటం అంటే ఒకరికొకరి మధ్యనున్న వ్యత్యాసాన్ని సరిచేసుకోవటం.

ఇక సినిమా ప్రపంచంలోకి వస్తే ఈమాటకుండే అర్థం ఏమైనా ఆటనిచేసేవాళ్లకే మాత్రం చాలా బాధ్యతఉన్నట్లు కన్పడుతుంది. మేకప్‌మన్ కేవలం విశ్వామిత్రుడి లాంటివాడని చెప్పవచ్చు. సృష్టికి ప్రతిసృష్టి చేస్తాడు. చనిపోయిన వాళ్లను బ్రతికిస్తాడు. బ్రతికిఉండగానే శవాకారాలను తయారుచేస్తాడు.

ఆ శాఖవారు సంతృప్తికరంగా పనిచేయకపోతే డైరక్టర్ అప్సరసలాగా తయారుచేసి చూపాలనుకున్న తార శూర్పణఖలాగా తయారయి కూచుంటుంది. పాత్రధారిలో ఉన్న వంకరటింకరలను కూడా కన్పడకుండా చేసి చాలా ముద్దుగా, అందంగా, దర్శనీయంగా చేయగల శక్తి ఈ మేకప్‌మన్ కొక్కడికే ఉంది.

అంతటి శక్తి సామర్థ్యాలు గల్లవారు మన భారతదేశంలో, అందులోనూ దక్షిణాదిన ఎవరన్నా వున్నారా?

ఉన్నాడొకాయన. ఆయనదృష్టి, అందువల్ల కలిగేఫలితాలను ఆంధ్రులు త్వరలోనే చూస్తారు. చూడ్డమేగాదు ఆశ్చెర్యపోందుతారు గూడ.

భవాని ఆలయంలో శివభక్తులు బారులు తీర్చి కూర్చున్నారు. కుంభరాణా రాజ్యంలో వ్యాపిస్తూన్న వైష్ణవమతాన్ని నామరూపాలు లేకుండా చేసి శివమతాన్ని రక్షించడానికి ప్రమాణం తీసుకోడానికి చేరినారు. నాయకుడు భానుసింహుడు ఈ తిరుగుబాటు బృందానికి నాయకుడు. అతడు కుంభరాణా సోదరుడు!


ఈ శివమత ధర్మరక్షాదక్ష కంకణధారులను ఉత్సాహపరచి పుషార్ చేసి పంపాలి. వారిలో నుంచే ఒకవిశిష్టమైన ఆవేశం పుట్టుకురావాలి.

శివం పెరగటానికి వీరంగం వాయిస్తూ వుంటారుగదూ? మనవారు. అలాంటిదే కపాలీనృత్యం... ఆనృత్యం చేసేవాడి ఆకారం ఎలా వుండాలో మీరు ఊహించండి. బాగా ఆలోచించుకోవాలి విగ్రహనిర్ణయం చేసుకోటానికి పూర్వం......

తరువాత నవ్యకళావారు త్వరలోనే విడుదల చేయబోతున్న మీరాబాయ్ చూడండి. మీకు చాలా క్రొత్తసంగతులు బోధపడతవి.

వర్ణించుదామంటే వాఙ్మయం గొడ్డుపోయినట్లు కన్పడుతుంటుంది మనకు. ఏమిచెప్పినా మన హరిబాబును అన్యాయం చేసినవాళ్ల మవుతాము.

క్రిందటివారమే ఈదృశ్యాలను షూట్ చేశారు. నరసింహారావుగారి దర్శకత్వం క్రింద నవ్యకళా వారి మీరాబాయ్ చిత్రానికి ఆ వర్తకునిలో ప్రతిబింబించే కళ, అతని మేకప్‌లో కన్పించే నొప్పితనం, చక్కగా చూపగల సమర్థుడే ఆ కపాలీనృత్యం సీమను క్రాంక్ చేశాడు. స్టైలస్ బోస్ ఛాయాగ్రహణంలో ఉన్న ప్రత్యేకత, విశిష్టత మీరాబాయ్‌లోనే చూడాలి.



వాహినీవారి "సుమంగళి" లోని ఒక దృశ్యము—

★

## సుమంగలి

అది ఎండా వానా!

గోట్టిదేవరకు ఇంత పసుపు కుంకుమా గుమ్మడిపూలు పెట్టి, నివేదనముందుపెట్టి చేతులుజోడించి ప్రార్థిస్తూవుంది. కిన్నరుల చెంపలు వాయించే కంఠంతో ఒక పల్లెటూరిపిల్ల. ఆ పవిత్ర సమయంలో ఆమె భావంలో ప్రత్యక్షమైనాడు ముద్దులబావ. బావంటే ఆమెకు ప్రాణంకంటే తీపి. అతని విజయం కోరుతూ ఆమె ఎన్ని తపస్సులో చేస్తున్నది. మాబావకి పరీక్షలో జయం కలిగించమని ఆదేవికి విన్నవిస్తున్నది. అంతలోనే జయము జయమని ఉపశ్రుతి. తలవెరిపిన ఆ బుడబుడక్కలాడు జోస్యం చెప్పాడు ఆమె హృదయంలోనుంచి తొంగిచూస్తున్న జీవిత రహస్యాన్ని - ఉటంకించాడు. వారికి వివాహం అవుతుందని ఆశీర్వదించాడు.

ఆమాటతో ఆమె పొంగిపోయింది. పరుగెత్తుకునిపోయి చేటెడు గింజలు దెచ్చి జోలెలో పోసింది "వస్తాడు మాబావ వస్తాడు" అంటూ రాగాలు తీస్తూ - మేడమీదికి వెళ్లి బావనుండునుంచుంది. తమరిద్దరూ ఏకాంతంలో చేసుకున్న బాసలన్ని గుర్తుకు తెచ్చింది. బస్తీనుంచి తనకు కావలసినవన్నీ తెస్తావా అని ప్రశ్నించింది. ఆ సంగతి తమమిత్రుల కందరికీ తెలుపాలి. వారికి ప్రాణమిత్రులు - ఇంట్లో తమతో పెరిగే పావురాలు-గొర్రె పిల్లలు - పిల్లికూన - పుష్పలతలు- వారంతా పరోక్షంగా ఆమె ఆనందాన్ని కోరుతున్నవారు. వారందరికీ పేరు పేరు వరుసలా పిల్చిచెప్పింది. తన పెళ్లిమాట కూడా సిగ్గుతో వెళ్లబెట్టింది. అత్తతో చెప్పి ఆమె ప్రియస్నేహితురాలు సరస్వతిని విందుకు పిలువబోయింది. కాని ఏం ఫలితం! నిర్మలమైన పూర్ణిమా రాత్రి వలె వుండె ఆమె బ్రతుకు. మంచుకప్పిన కలువ రేకులవలె ఆమె కన్నులు కన్నీరు వర్షిస్తున్నాయి. ఆమెను ఓదార్చింది. ఆమెకు పోగా మిగిలిన ఆశాకిరణం తన ఆనంద చంద్రికలను పారిస్తుందని తేలింది-ఆమరువాడే అనుకున్నట్టు బావ వచ్చాడు. అతడు కూడా ఆమెను పెళ్లి చేసుకోవాలని ఆమె ఆశాలతలను వలవంతంగా త్రెంచేశాడు. ఆమె బ్రతుకంతటి వర్షాకాలంలోవలె ఎండావానా అయిపోయింది. వాహినీవారి సుమంగళిలోని ఈదృశ్యం చాలా మనోహరంగా షూట్ చేశారు. మాలతి పల్లెటూరిపిల్ల పార్వతి చాలా అద్భుతంగా నటించింది. —వివేకి.

★

## ఢిల్లీలో గృహలక్ష్మిఫిలిం ప్రదర్శనం.

గృహలక్ష్మిని డైరెక్టుచేసిన హెచ్. యం. రెడ్డిగారు సందర్భవశాత్ ఢిల్లీవచ్చిన అవకాశంలో కొందరు మిత్రులు కోరారు గృహలక్ష్మిని యిక్కడ ప్రదర్శింప చేయమని. తక్షణమే ఫోకలో మాట్లాడి ఆరేంజి చేశారు.

తెలుగువారంతా లొట్టలుగొడుతూ గృహలక్ష్మి విందును కళ్లతో భుజించి త్రేపులు త్రేపారు. ఆంధ్రులు, తమిళులు, బొత్తరేయులు, ఫిలింవ్యాపారులు, అందరు బాగుందంటే బాగుందని మెచ్చుకొన్నారు.

ఇంటర్‌వెల్‌లో శ్రీ యండమూరి సత్యనారాయణగారు ఆంధ్రులగౌరవం రెడ్డిగారికి ప్రాప్తమినట్లు కలకత్తా రసికుల్ల పాశంలో రచించిన పద్యాలు చదివారు. పోస్టలు టెలిగ్రాఫ్ శాఖ డిప్యూటీ డైరెక్టరు జి. నరసింహులునాయుడు గారు రెడ్డిగారి కళాకౌశల్యాన్ని ప్రశంసించారు. అడిగినవెంటనే ఫిలింతెప్పించి ప్రదర్శింపజేసిన రెడ్డిగారి ఔదార్యానికి ఆంధ్రమహాసభాధ్యక్షులు, వ్యవసాయ పరిశోధనాలయ డైరెక్టర్ అయిన బి. వి. నాథ్‌గారు ధన్యవాదాలర్పించారు.

ఇతఢిల్లీలో గృహలక్ష్మి చిత్ర ప్రదర్శనా ధ్యాయః— —ఢిల్లీవాసి.

★

భవానివారి చండిక:

భవానివారి చండిక చిత్రం పూర్తి అయింది. ఏప్రెలు నె 12 దీన ఆంధ్రదేశంలోని 12 కేంద్రాలలో ఒకేనాడు ఒకేసమయంలో విడుదలకాబోతూవుంది.

ఒకస్త్రీ తన భర్తకొరకు ఎంతటి త్యాగం చేసి మగబిరుదుగట్టి మహాసంగ్రామాన్ని నడిపి స్త్రీలలో అణగి మణగియున్న ఒక మహాశక్తిని బహిరంగపరచి, రాజును, రాజ్యములో అల్లకల్లోలముచేసి తన అభీష్టసిద్ధికి తన జీవితమును ఎట్లుధారపోసినదో దానిని కనులకు కట్టినట్లు చిత్రించడమే యీచిత్రం యొక్క ముఖ్యోద్దేశము.

ఈచిత్ర విజయానికి తోడ్పడ్డ సెట్టింగులు, దుస్తులు, యుద్ధపుసీనులు యింతవరకు దక్షిణ ఇండియాలో తయారైన ఏ చిత్రాలలో లేవని చెప్పటం సత్యేతరంకాదు. ధనమును వెచ్చించుటకు వెనుదీయని నిర్మాతలు. సర్వవిషయములందారితేరిన సాంకేతికశాస్త్రజ్ఞులు అపారానుభవముగల దర్శకుడు. నేటి కళాసామ్రాజ్యమున దేదీప్యమానమున వెలుగుచున్న దీప్తతారలు. ఈ చిత్రవిజయానికి విశేషంగా శ్రమపడ్డారు. విక్రమ సంవత్సరారంభంలో వీరుల ధైర్యస్థయిర్యాలను ప్రదర్శించే ఒక మహాద్భుత వీరగాథను ఆంధ్రదేశమునకు అర్పించుచున్నందులకు భవానివారు సంస్తవనీయులు.

★

కృతజ్ఞత:

"1939 సం॥ ఫిలిం బాలెటులో అత్యధిక ప్రజాదరం కలిగిన నటునిగా నన్ను ఎన్నుకొన్నందుకు ఫిలిం ప్రేక్షకుల కందరికి ఇందుమూలకంగా నా కృతజ్ఞత అందజేస్తున్నాను. ఈ ఆదరానికి విశేషించి మీకు నాయందు గల ప్రేమే కారణం. నేను సర్వదా మీ ప్రేమకు పాత్రుణ్ణిగా వుండటానికి ప్రయత్నిస్తాను"

—మీవాడు నాగయ్య.

# మోపాడు ప్రాజెక్టు రైతులకు ప్రభుత్వం చేసిన అన్యాయం

## పొరుదల తొలగించుట - అక్రమ నీటి తీరువలు

అగస్త్యరాజు సుబ్బరాయుడు
[ నెల్లూరు జిల్లా రైతుసంఘ సభ్యుడు ]

(1) ప్రభుత్వమువారు ఉదయగిరి తాలూకా ఇసుక దామెర్ల గ్రామంలో ఉండు కొన్ని అనాధీనము భూములను మోపాడు ప్రాజెక్టు పారుదల యిచ్చెదమని ప్రకటించి 1922 సం॥ మొదలు 1927 వరకు అప్పుడప్పుడు బహిరంగ వేలములు జరిపి షుమారు 40 వేల రూపాయలను రాబట్టుకొనిరి. అసలు ఈతాలూకా ముఖ్యముగా మెట్టపయిర్లు కూడా సరిగా ఫలించక అరకడుపుతో జీవించె రైతులోకమంతా ఈప్రాజెక్టు తమరిని ఉద్ధరించునని ఆశపడి పెద్దలు శ్రమపడి సంపాదించిన తోట, దొడ్డి, నగనట్ర అమ్ముకొని అప్పసప్పు చెచ్చి మెట్ట క్రింద యు 1 కి రూ 4/- అయినా వెలచేయని భూములనుకొనిరి.

(2) ఇక ప్రాజెక్టు, దాని పారుదల యోచిస్తే ఈప్రాజెక్టుకు నీరువచ్చుటకు సరియైన వరవలే లేవు. దానికితోడు సకాలవర్షాలుకూడా లేనందున ఉద్దేశించిన పారుదలకంతా నీరు సప్లయిచేయ లేకపోయింది. 35 ఏండ్లలోపల 2 మార్లు మాత్రమే కాబోలు అలుగు పారువుండవచ్చునని జ్ఞాపకము. వరుసగా సప్లయి వచ్చివుంటే 10 సం॥ లోపుననే యావత్తు ఆయకట్టు పారుదలనువచ్చియుండెడిది. ఒక సం॥ నీరువచ్చినదనుకొనుడు. ఆ సం॥ ఎన్నాళ్లనుంచియో పెంచ్చుతగ్గగాయుండె ఈకొత్త భూములను సరిపరిచి అచ్చుకట్టువేసుకొనేసరికి ఆ అదను గడచిపోతుంది. ఇక మరుసటి సంవత్సరము నీరు వుండదు సప్లయిరావు ఇట్లా 4 లేక 5 సం॥ గడిచేవరకు మొదలువేసిన అచ్చుకట్టు గనిమెలు చదరమై యథాస్థితికి వచ్చే రకం తేలెను. నీటితో జరగవలసిన వ్యవసాయమాయెను. నీరురాకుంటే రైతు యేమిచేయగలడు? నోట్లో వేలువేసుకొని వున్నధాన్యము ధనము వ్యయపరచుకొని ఆకాశము జూడవలసినవాడయినాడు. ఈవిధమైన అవస్థలో వసతి వున్నంతవరకు భూములను బాగుచేసుకుంటూ కొద్ది నీటి సరఫరా వచ్చిన దానికి తగిన పరిమితి వ్యవసాయం చేసుకుంటూ కొత్త భూములకు సత్తువ ఎక్కించవజాలక, పైరు సరిగా కలుపుకోజాలక, భూముల క్రయానికి తెచ్చినదానికి వడ్డి కూడా తీర్చజాలక, రైతులు గుల్లలై దివాలాస్థితిలోకి వచ్చినారు.

ఉదా:- నాస్నేహితుడు బొల్లా నాగయ్య అనే రామాపురం కాపురస్తుడు 1924 సం॥గవర్నమెంటువారి బహిరంగ వేలములో ప్రాజెక్టుపారుదల భూమియని దీనివల్ల ఇంకా ఎక్కువ సుఖపడవచ్చునని ! ఇసక దామెర్ల గ్రామ సర్వే 237-1 రు యు 9-31 భూమిని రు 2700/లకు అప్పు తెచ్చికొన్నాడు. ఇక భూమిని ఫలవంతము చేయుటకు స్వగ్రామం వదలి ఆగ్రామంలో కాపురం చేరినాడు. నూతనముగా ఇల్లు వాకిలి నిర్మించుకొని భూమి సేద్యమునకు తగినట్టు అచ్చుకట్టు గనిమెలు గడ్డతీరులు సరిచేసి మరియొక రు 1000/ ఖర్చు చేశినారు. ఆ సం॥ ప్రాజెక్టుకు నీరులేదు. గత సం॥ స్వగ్రామంలోని వ్యవసాయ ఫలితం కర్చుపడినది. ఆ సం॥ పంట లేదు. ఆ సం॥ తొలిబ్రతున ఏట్లో గడచినది. మరుసటి సం॥ ఇదేస్థితి. పంట లేదు. గొడ్డుకు చెత్త లేదు. ఈ ప్రకారం సంవత్సరములు గడవగా విక్రయానికి అప్పు తెచ్చినదానికి, వ్యవసాయ కర్చులకు, మధ్యకాల జీవనానికి తెచ్చినదానికి వడ్డితోసహా అప్పు పెరిగి వేలంలో కొన్నది, అదివరకున్నది జారిపోయ్యే స్థితిలోకి వచ్చినాడు. ఇట్టి ! పరిస్థితులనుబట్టి నాగయ్యకు, అన్నలు, తిమ్మలు, వరుసలోకి రాగలుగువారెందరో కలరు. ఈవిధముగా ఈ ప్రాజెక్టువల్ల అనేక రైతుల పండువంటి సంసారములు బెండువంటి స్థితిలోకి వచ్చి భీభత్సు అయినవి.

(3) ఈస్థితు లిట్లుండగా "మూలిగే నక్కనెత్తిన తాటికాయ పడ్డట్లు ప్రభుత్వము వారు ప్రాజెక్టు నీటిసరఫరానుబట్టి ఆయకట్టును తగ్గించదలపెట్టి పూర్వమునుంచి రైతుల స్వాధీనంలో యున్న కొన్ని భూములతోకూడా ప్రభుత్వము గ్యారంటీగా పారుదలకు యిస్తామని ప్రజలను నమ్మించి వేలమువేశి డబ్బుపుచ్చుకొన్న భూములలో కొన్నిటిని తొలగించి వాటికి ప్రాజెక్టు నీరు తీసుకొనినయెడల నీటితీరువయే గాక అపరాధము సహా విధించబడునని ప్రకటించిరి. ఇట్లు తొలగించిన భూములు ఆ ఒక్క గ్రామంలోనే షుమారు 25 వేలు కొనుగోలుగల యు 315 రము భూమిగలదు. ఈకొనుగోలు మొత్తమునకు ఇప్పటివరకు న్యాయవడ్డి కట్టినచో 25 వేలును వ్యవసాయ ఖర్చులక్రింద రు 10 వేలు కుల్లు 60000 రూపాయల కిమ్మతుగల ఈ యు 315 లకు ప్రాజెక్టు పారుదలనిషేధించి ప్రభుత్వమువారు రైతులకు తీరరాని అన్యాయము చేసిరి. ఈనిషేధము స్థిరమైనచో ఈభూములు యకరా రు 2 కిమ్మతు కూడా చేయదు. ఇట్టిఅన్యాయపు వుత్తర్వుప్రకారం. 2-వ ప్యారాలో ఉదా:- చూపినభూమిలో ఈ సం॥ ఆ బీదరైతు యు 1-25 ట్లు ప్రాజెక్టు నీటిన పైరుచేస్తే ఉదయగిరి తాలూకా తహశీలు దారునింవారు తీర్వతో కూడా అపరాధం విధించినారు. ఈలాటి కేసులు ఇంకా కొన్ని గలవు. ఇట్లనే కావలితాలూకా వెలిగండ్ల, చింతలదేవి, కొండాపురం గ్రామాదులలో కూడా ఎంతమంది రైతులకో అన్యాయం జరిగినదని తెలియవచ్చినది.


(4) ప్రజలలో కలిగే అన్యాయములను సరిదిద్దవలసిన ప్రభుత్వంవారు మొదట అనాలోచితముగా అనుకున్నంత పారుదల చాలని జలాశయము (ప్రాజెక్టు)ను నిర్మించడ మెందుకు? నిర్మించినారుపో సరియైన పారుదల పరిమితి యోచించక క్రింద భూములకు పారుదల యిస్తామని ప్రకటించి బీదరైతుల భ్రమింపజేసి వేలంపెట్టి డబ్బు గుంజడ మెందుకు? గుంజినారుపో వసతి కొద్ది వ్యవసాయము చేసినంతవరకు తీర్వ తీసికొనక అపరాధము విధించడ మెందుకు! ఆయకట్టు పారుదలనుండి తొలగించడ మెందుకు? ఈతొలగించిన భూములలో ఇదివరకు పారుదల పైర్లు పెట్టలేదని ఈ ఉత్తర్వు చేయ్యవలసి వచ్చినదని ప్రభుత్వోద్యోగులు చెప్పుతారట? సబబేనా?

వరుసగా 5 సం॥ పాకైనా పారుదలకు నీరు సప్లయిచేశారా వీరు? ఎట్లా అంటారు వీరు ?

నీరులేకపోతే రైతు ఎట్లా భూములను బాగుచేసి పైరు పెట్టుతాడు? నీరు వచ్చిన సంవత్సరములో ఎందుకు పైరు పెట్టరాదంటే- ఒక్క సంవత్సరములో తూమవరాయకట్టు భూములకు, అచ్చుకట్టువేసి పైరుపెట్టుటకు రైతుకు సాధ్యమయ్యేపనేనా? అప్పుసప్పుచేసి భూములను బీడు పెట్టుకొనుటకు రైతు వుద్దేశించుకొన్నాడా? ప్రతిరైతు తన భూమిని బాగుచేసి ఫలింపుకు తెచ్చి సుఖపడవలెనని ఆశతో పనిచేస్తాడు. వసతిలేకుంటే నిరుత్సాహపడతాడు, అంతేగాని కష్టపడవలెనని అనుకోడు. ఇటు రైతును అటు ప్రభుత్వమును నష్టపరచినది పాజెక్టు పరిస్థితులు గాని ఇతరముకాదు. ఇందు రైతుదోషము లేదు. కాబట్టి ప్రభుత్వమువారు న్యాయం పరిశీలించి వారుచేసిన వాగ్దత్త ప్రకారం వేలములో కొన్న ఆసాముల తాలూకు భూములను తప్పక ఆయకట్టుక్రింద చేర్చుకోవలయును, ఆయకట్టు ఎక్కువయ్యే పక్షములో ప్రభుత్వమువారికి ఏ ప్రతిఫలము లేని ఇతరభూములకైనా తగ్గించవలెనేగాని ప్రభుత్వమువారి ప్రకటనలనమ్మి డబ్బుయిచ్చి కొన్న బీదరైతుల భూములను తొలగించరాదు.

ఏది లేకపోతే ప్రజలనుండి పుచ్చుకొన్న డబ్బు, దానికి వడ్డి మరమ్మతు కట్టియివ్వడం కనీసధర్మం.

ఈవిషయం ప్రభుత్వమువారు గమనించి న్యాయం కలిగించవలయునని నెల్లూరు జిల్లా రైతు సంఘమువారు ఈ రైతులకు తగుసలహాయిచ్చి న్యాయం పొందేటకు చర్య పుచ్చుకొనవలెనని కోరుచున్నాను.




వెలలు వెండికన్నను చాలాసరసము.

"యువర్ శిల్వర్" & "శిల్వరైట్"

అను నూతన లోహములో మాదేశములో తయారుకాబడు, టమ్లర్లు, తట్టలు, గిన్నెలు, గరిటెలు, స్పూనులు వగైరా పలువిధములైన సామానులు మావద్ద విక్రయించబడును. యివి గిల్టుసామానులు కావు. వెండితో సమానముగా వుపయోగపడు గ్యారంటీ సామానులు

సోల్ యేజంట్సు:—

సి. వి. శేషగిరిరావు అండు సన్సు,

సంతపేట, :: :: నెల్లూరు.

నెల్లూర్లో క్రొత్తహోటలు:

స్నానం, మంచి భోజనం, ఎంతమంది వచ్చినా హాయిగా పడుకొనే వసతి, గలదు—

విద్యార్థులకు సరసము, అవసరమైన వసతులు కలుగజేయబడును.

యన్. ఆదిశేషయ్య,
ప్రొప్రయిటరు

బి. శ్రీనివాసులు,
మేనేజరు

గోకుల విలాస్,
92 దండువారివీధి
నెల్లూరు.

## చిత్తూరుజిల్లా కాంగ్రెసు వ్యవహారాలు విచారించే దిక్కు లేదా?

గత సంచిక తరువాయి.

ఏకైన పరిస్థితులు సంభవించి ఆధీన సంఘము లను రద్దుచేసినప్పుడు, తిరుగ నూతన ఎన్నికలు జరుగువరకు ఒక ఉపసంఘమును నిర్ణయించడము ఖరవాలేదు. వెంటనే ఎన్నికల ఉప సంఘము తిరుగ ఎన్నికలు జరిపి తిరుగ కార్యనిర్వాహక వర్గము ఏర్పాటు చేయవలయును. కాని 6 వంద లమంది, అంటే 17 వేల ప్రాథమిక సభ్యులకు, 15 లక్షల ప్రజాసంఖ్యగలిగిన జిల్లాకు ఒకవ్యక్తి, పార్టీ పక్షపాతికి సర్వాధికారములొసగి "స్పెషల్ ఆఫీసరు"ను పేరుపెట్టి డిక్టేటరుగా చేయడం కాంగ్రెసు నియమావళిలో ఎక్కడుందో అతి మేధావంతులైన ఆంధ్రవృద్ధ నాయకుడు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య గారికే తెలియాలి. ప్రజాప్రతినిధి పరిషత్తు గురించి గ్రంథాలు, వ్యాసాలు, వుపన్యాసాలు చేసే శ్రీ వారికి బ్రిటిష్‌వాళ్ళు ఏ స్థానికసంస్థో పరిపాలన సరిగా లేకపోతే రద్దుచేసి ఏ కలెక్టరు స్వాధీనమో చేసి తిరుగ నూతన ఎన్నికలు జరుగువరకు అధికారిగా నియమిస్తారో అదే పద్ధతిని అవలంబించారు. అయితే వాళ్ళ పద్ధతి న్యాయం ఎన్నికల మధ్యకాలంలో మాత్రం. కాని పట్టాభిగారిలాగ ఆ ఉద్యోగం శాశ్వత మొనర్చరు.

రాంఘురు కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలొచ్చింది. రాష్ట్రకమిటి ప్రకటన మాత్రం ఒకటొచ్చింది. ఆప్రకటన ఎంతమందికి తెలుస్తుంది. ఏమీ తెలియదు. ఎన్నికలు, నియోజక వర్గాలు, ధరఖాస్తులు తేదీలు మరేమిన్ని లేవు. కాని 14 తేది ఆంధ్రపత్రికలో యం. యల్. ఏ. లు, యం. యల్. సి. లు వాళ్లకు సంబంధించే వాళ్లందరూ పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు అందరికీ ఆశ్చర్యం వేసింది. ఎన్నికల నియమావళి ననుసరించి ముందుగా నియోజక వర్గాలు ప్రకటించాలి. ఎన్నిక తేదీలు ప్రకటించాలి, సభ్యులందరికీ తెలిసేటట్లు చేయాలి, ఆధీనసంఘాలన్నిటికి తెలుపాలి. ప్రాథమిక సభ్యుడుగా చేరినవారికి ఆధారం (ధృడపత్రం పొందనది కాని ఓటుచేయు అధికారం లేదు. ఆటువంటివేవీ జరుగలేదు. జిల్లాలో ఒకటికి రెండు పత్రికలు నడుస్తున్నయి వాటిల్లోనూ ప్రకటింపబడలేదు. మరియే యితర వార, దినపత్రికల్లోగాని ప్రచురించలేదు. ఆఖరకు జిల్లాకార్యాలయములో నోటీసుబోర్డులో గూడా వేయలేదు. అంటే అంత రహస్యంగా నడిచింది నానుపురాని వ్యవహారము. కేవలం ఎన్నికల నియమావళికి విరుద్ధం.

అంతేకాదు. కాంగ్రెసు నియమావళి ననుసరించి జరిగిందా! అంటారేమో!! అదీలేదు. కాంగ్రెసు నియమావళి ననుసరించి లక్షమంది ప్రజలగల్ల ఒక సర్కిలుకు 500 మంది తక్కువకాని ప్రాథమిక సభ్యులు కలిగియున్నగాని ప్రతినిధి స్థానము లభించదన్న అఖిలభారత కాంగ్రెసు నియమావళికి బొంబాయి సమావేశ కాంగ్రెసు అమెండ్ మెండ్సు ప్రకారం జరుగవలసియుంటే మావాళ్లు అవన్ని ఏమాత్రం పాటించలేదు. తిరుత్తణి, పల్లిపట్టు, పుత్తూరు మూడు తాలూకాలలో చేరి 820 మంది ప్రాథమిక సభ్యులుంటే దానికి 3 ప్రతినిధి స్థానములు, 600 సభ్యులుగల్ల మదనపల్లి తాలూకాకు 2 స్థానములు, కుప్పం, పలమనేరు, వాయల్‌పాడు, పుంగనూరు నాలుగు తాలూకాలు వెస్ట లక్ష జనాభా 987 సభ్యులుగల్లిన దానికి 1 (ఒక) స్థానము 900 మించిన జనాభాలో కూడా కట్టింపుగాయున్న చంద్రగిరి తాలూకాకు 1 (ఒక) స్థానం ఎంత చక్కగా ఉందో, ఎంత న్యాయదృష్టితో జిల్లానాయకులు చేసిరో! దాన్ని రాష్ట్ర నాయకు లేవిధంగా అమోదించిరో!! ఆలోచించండి!!! కాళహస్త్రి తాలూకాకు అసలే లేదు. మూడుతాలూకాలు కలుపుకొని 3 సీట్లు ఏర్పాటు చేసుకొన్న పెద్దలు నాలుగుతాలూకాలు, అంతకన్న జనసంఖ్య సభ్యత్వసంఖ్య అధికంగానున్న కుప్పం, పలమనేరు, వాయల్‌పాడు, పుంగనూరు తాలూకాలకు 2 సీట్లు ఎందు కివ్వకూడదు. చంద్రగిరి, తిరుపతి టవున్, కాళహస్తి చేర్చితే 2 సీట్లు ఎంతో న్యాయంగా యివ్వచ్చే అవిధంగా ఎందుకు చేయకూడదు. అంతేకాదు 3 సంవత్సరముల సభ్యత్వ ధృడపత్రం ఒసగుటలో కూడా అన్యాయాలే! రెండురోజులు ముందుపంపిన యమ్. యల్. ఏ లకు సమయానికి ధృడపత్రాలు రాష్ట్రకమిటీ నుండి రావడం, పది పదిహేనురోజులు ముందు పంపిన అతివాదులకు (న్యాయానికి) రోజుకు అందకపోవడం, కొంతమందికి అసలే లేకుండా చేయడం ఎన్నిపర్యాయములు తంతిచేసినా జవాబు రాకపోవడం తటస్థించింది. ఉ॥ యం. శ్రీనివాసాచారి డిసెంబరు 17 డబ్బు పంపితే జనవరి 6 న్యూటికి రాక, జనవరి 4 తేదిని రాష్ట్ర కాంగ్రెసు రబ్బరు ముద్రవేసి 13 పోస్టుచేసి 14 కు చేర్చడం చూస్తే చాలు.

ఇంతా ఏమి మాగోడు తెలుసా. అన్నిజిల్లాలలో జిల్లాకాంగ్రెసు కమిటీలద్వారా కొద్దో గొప్పో ప్రచారం జరుగుతూఉంది. కాంగ్రెసు వ్యవహారములు, రాజీనామాలు, కార్యక్రమములు తదితరములు ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ రోజుల్లో ప్రచార అవసరమెంతో నేం చెప్పాలా! ఆటువంటప్పుడు మా జిల్లాకాంగ్రెసు బ్రతికుందో లేదో కూడ తెలియదు.

నూతనరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులయినా తగుశ్రద్ధ తీసుకొని జిల్లాపరిస్థితులు చీలిపోయిన వ్యవహారాలు చక్క చేయాలని కోరుతున్నాము.

—ఆర్. ఎం. రత్నం.

## ఉత్తర వి. జిల్లా కాంగ్రెసు కార్యసంఘ సమావేశం.

పైసమావేశం 14 తేది జరిగినది. (1) పలాసా రైతుమహాసభకు విరాళాలను విరివిగా పసూలు చేయాలనీ, (2) జిల్లాబోర్డు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిలపాలనీ, (3) ప్రభుత్వం వారు ఓటర్ల జాబితాలను తెలుగులో ప్రకటించాలనీ, (4) యుద్ధకమిటీలకు ఎన్నుకోబడ్డ కాంగ్రెసువారు ఆకమిటీ సభ్యత్వాలకు రాజీనామా నివ్వాలనీ తీర్మానాలు గావించబడెను.

*

## ఉ. వి. జిల్లా కాంగ్రెసు ఎన్నికలు.

జిల్లా కాంగ్రెసుసంఘ అధ్యర్థులుగా నిలువగోరువారు నామినేషనులు 1-4-40 తేది రు 1 రుసుముతోటి శ్రీకాకుళంలో ఎన్నికోద్యోగి శ్రీ గరిమెళ చంద్రయ్యనాయుడు గారివద్ద దాఖలుచేసుకోవచ్చును. ఈలోపుగ దాఖలు చేయగోరువారు తా. కాం. సం. అధ్యక్షులువద్ద దాఖలు చేయవచ్చును. కాని తా. అధ్యక్షులవారు 1 వ తేదికి శ్రీకాకుళంలో ఎన్నికోద్యోగికి అందచేయవలెనని గరిమెళ చంద్రయ్య నాయుడుగారు (ఎన్నికోద్యోగి) ప్రకటిస్తున్నారు.

*

## కెనడా పేపరు.

ఇండియాలో వార్తా పత్రికల కుపయోగించు కాగితం రెండుమూడు నెలలలో కెనడానుంచి దిగుమతి అవుతుందట. దీనివల్ల కొంతకరవు తీరగలదు.


నకలుమందులను చూచి మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




అమృతాంజనము




తామరమందు
సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

రామకృష్ణ ఖాదీభాండారం
★ ట్రంకురోడ్డు— నెల్లూరు. ★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీచేటు, రాజపాళెం, పొందూరు కనుపూరు, మున్నగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి గూడా యిస్తాం
రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

ఇంతకు మించినది భూలోకంలో లేదు—
★
వారం మందు రు 5 లు
★
బొమ్మా కేశవులు, సత్యవాణి ఫ్యానీస్టు, సంతపేట, నెల్లూరు.

పడిపోయిన కాళ్లు చేతులకు, కుయించిన వాతానికి అమోఘమైనమందు—
✽
పక్షవాతతైలం

సైన్టిఫిక్ టి. టి. మిస్త్రీ ఇంగువ
బహుమాన కౌపనులతో పౌను వెల రూ 1-14-0 లు.
మీరుకూడా కొని యీ లాభమును పొందుడు.

# రాంఘర్ కాంగ్రెసు కోలాహలం

## రాంఘర్ ప్రాశస్త్యము

ప్రస్తుతం కాంగ్రెసు జరిగే రాంఘరు గురించిన చరిత్రను ప్రతివారూ తెలిసికొనుట అవసరం. ఇది బీహారు ప్రాంతంలో హజారీ బాగ్ జిల్లాలో వుంది. చరిత్రవల్ల దీని వునికి క్రీ॥ శ॥ 1267 సం॥ నుండి వున్నట్టు తెలియు చున్నది. ఆదిలో సింహదేవు, భాగ్యదేవు అను యిరువురు సోదరులు బుందేలు ఖండం నుంచి వెళ్లి రాంఘరు రాజ్యం స్థాపించినటుల చరిత్ర తెలుపుచున్నది. ఈరాజ్యానికి మొదట "ఉరదా" "బడామ్" పట్టణాలు ముఖ్యపట్టణంగా వుండి తరువాత "రాంఘరు" ముఖ్య పట్టణమైంది. ఈస్టిండియా కంపెనీ తర్వాత మార్పులకు ఇతర రాజ్యాలవలెనే రాంఘరు రాజ్యంగూడా గురి అయింది. ఇదిపుడు పేరునకైనా స్వతంత్ర సంస్థానం కాదు. ఈనామా పశిష్టమైన సంస్థానానికి నేటి మహారాజా కామాఖ్య నారాయణ సింహుడు.

ఈ సంస్థానం వైశాల్యం 5 వేల చదరపు మైళ్లు. జనాభా 9 లక్షలు. రాబడి రు 15 లక్షలు నేటి మహారాజా వయస్సు 25 సం॥ నేపాలు శ్రీ జనరల్ శమశేరుజంగ్ బహద్దరు రాణా కొమార్తె ఈయన రాణి. జాతీయ కార్యాలపట్ల అభిమానంకలవాడు. సంస్థానపు వ్యవహారాల్లో జాగ్రత్త పడువాడు. గత బీహారు భూకంప నిధికి లక్ష రూపాయలిచ్చాడు.

★

## అధ్యక్షుని రాక.

14 తేదీన ఢిల్లీ మెయిలులో కలకత్తా నుండి బయలుదేరిరి. మెయిలుకు ఒక స్పెషలు బోగి బండిని తగిలించారు. ఈబోగి పూలమాలలతోనూ కాంగ్రెసు జండాలతోను అలంకరింపబడింది. బండి బయలుదేరేటప్పుడు అధ్యక్షుడు అబ్దుల్ కలామ్ అజద్ గారు ద్వారంవద్ద నిలబడి చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతను తెలిపారు.

రాంచీరోడ్డు స్టేషనులో దిగి రాంఘరుకు 3 మైళ్లు వెళ్లాలి. 15 తేది వుదయం 8¾ గంటలకు రైలు రాంచీరోడ్డు చేరింది. ప్రజలు స్టేషను వద్ద అఖండస్వాగత మిచ్చారు. నెమలివాహనం లాగ అలంకరించబడిన రథంలో బ్రహ్మాండమగు వూరేగింపుతో కాంగ్రెసు నగరం చేరారు. 3 మైళ్లు వెళ్లడానికి 2¼ గంటలు పట్టింది. అధ్యక్షుని రథానికి వెనుక ఒక మైలు పొడుగున మోటారుకారులు, బస్సులు నడిచినాయి. 2500 పైగా వాలంటీర్లు, 1000 పైగా ఆదిమవాసులు కూడా బ్యాండువాద్యాలతోను, యితర వాద్యాలతోను వూరేగింపు నడిపారు.

నారింజరంగు చీరలు ధరించిన స్త్రీ వాలంటీయర్లు కాంగ్రెసునగర ముఖద్వారం వద్ద అధ్యక్షుని సన్మానించారు. రథందిగిన తరువాత కొద్ది నిమిషాలు ఫోటోగ్రాఫరులకు దర్శనమిచ్చి తరువాత గాంధీజీవద్దకు వెళ్లారు.

★

## సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం.

అఖిలభారత సోషలిస్టుపార్టీ వర్కింగుకమిటీ వారు 16 తేదిన కాంగ్రెసునగరంలో సమావేశమై తమాభిప్రాయాన్ని మరొకమారు వెల్లడిచేశారు. కాంగ్రెసు వర్కింగుకమిటీ పోరాటం విషయమై యేమైనా తీర్మానం గావిస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఈలోపుగా మునుపు లక్నో సమావేశంలో గావించిన 7 విషయాలను (1) కాంగ్రెసు సంఘాలను మరుగు చేయడం (2) యుద్ధం, కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీల విషయంలో కాంగ్రెసువైఖరిని స్పష్టపరచడం (3) మైనారిటీలలో కాంగ్రెసు ప్రచారం (4) వాలంటీర్లను చేర్చుకొని తర్ఫీయతు యివ్వడం (5) కార్మిక కర్షకోద్యమాలను అభివృద్ధిపరచడం యీ అంశాలను మరల బలపరిచారు. వీటికి అనుగుణంగా యింకను వర్కింగుకమిటీ తీర్మానం గావించకపోయినట్లయితే సోషలిస్టుల్లో అసంతృప్తి పెరుగుట ఖండితం. కర్షక కార్మికవర్గాల్లో తీవ్రమగు సంచలనం బయలుదేరగలదు కూడాను.

★

## వానదేవునకు మ్రొక్కుబడి

వానవలన కాంగ్రెసుకు యిబ్బంది కలుగకుండుటకై బాజామేళాలతో పచ్చని ఆకులను కాంగ్రెసు పతాకాలను పట్టుకొని అనేకవందల మంది ఆదిమవాసులు కాంగ్రెసునగరంలో అన్ని వీధులవెంట తిరిగి మ్రొక్కుబళ్లను చెల్లించి దేవున్ని ప్రార్థించారు.

★

## సంగీతశాలలు - వినోదశాలలు.

ప్రేక్షకులకు వీలైనన్ని సౌకర్యాలు గలుగ జేయబడుచున్నాయి. వినోదాలను జరిపే అనేక శాలలు కట్టారు. విఖ్యాత సంగీతవిద్వాంసుల పాటకచ్చేరీలు జరుగుతాయి. సుప్రసిద్ధ కవులు తాము రచించిన గీతాలను పాడుతారు.

★

## నూలువడుకు పోటీ.

నూలు వడకు పోటీపరీక్ష జరిగింది. మొదటి బహుమతి బంగారు పతకంమీద ఒకప్రక్కను గాంధీజీ బొమ్మ, రెండవప్రక్కన రాట్నంబొమ్మ వుంది. ఈ బహుమతి బీహారు రాష్ట్రానికి చెందిన శ్రీమతి దేవయానిదేవిగారికి లభించినది. 2-వ బహుమతి వెండిరాట్న పతకం గుజరాతుకు చేరిన ఖురలుచంద్ గారికెని, 3-వ పతకం బీహారుకు చేరిన శ్రీమతి జవానీదేవిగారికిని యిచ్చారు.

★

## ఖద్దరు ప్రదర్శనం.

ప్రత్యేకంగా నిర్మించబడిన ప్రదర్శనశాలలో ఖద్దరు గృహపరిశ్రమల ప్రదర్శనాన్ని తే 14 దీన గాంధీజీ తెరిచాడు. చుట్టుపట్ల అనేకగ్రామాల నుండి ఆదిమవాసులున్ను, రైతులును యీవుత్సవానికి వచ్చియుండిరి.

గాంధీజీ వుపన్యాసంలో గ్రామాలలో గృహపరిశ్రమలు అభివృద్ధికెందితే ప్రజల దారిద్ర్యం పూర్తిగా తొలగిపోతుందనీ, గ్రామాలలో ప్రజలకు ప్రపంచపరిస్థితులను బాగా తెలియజేయాలనీ, నిజమైన భారతదేశం 7 లక్షల గ్రామాలేగాని బొంబాయి, కలకత్తా మొదలగు నగరాలు కావనీ, వార్ధా విద్యావిధానంవల్ల సాంఘిక సమస్య తొలగుతుందనీ, గృహపరిశ్రమలవల్లనే స్వరాజ్యంకూడా వస్తుందనీ, గ్రామాలలో పనులు లేకపోవడానికి కారణం ప్రజల అజ్ఞానమేయనీ, గృహపరిశ్రమ లన్నిటిలోను ఖద్దరు పరిశ్రమ ముఖ్యతమమైందనీ తెలిపిరి.

గాంధీజీ వుపన్యాసం ముగియగానే ఆదిమవాసుల తెగకు చేరిన ఒక ముసలామె లేచి వచ్చి తాను స్వయంగా వడికిన నూలుతో నేసిన ఖద్దరుబట్టను గాంధీజీకి సమర్పించగా గాంధీజీ స్వీకరించాడు.

ఈ ప్రదర్శనశాలలో మొత్తం 163 దుకాణాలున్నాయి. వీటిలో 63 ఖద్దరువి. ప్రదర్శనశాల ప్రధాన ద్వారానికి ఎదురుగుండా ఖద్దరునూలును ప్రదర్శించే అరుగువుంది. దీనికి సూత్రవేది అని పేరు పెట్టారు. వివిధ రాష్ట్రాలలో వడుకబడిన సన్నపూలు రకాలను దీనిమీద అమర్చారు. ఖద్దరు ఆవరణ మధ్యభాగంలో ఖాదీ భవనంవుంది. దాని చుట్టూ ఖద్దరు దుకాణాలున్నాయి.

కిరసనాయిల్ అవసరం లేకుండా నువ్వుల నూనె, కొబ్బరినూనె, మొదలగు నూనెలతోనే, హరికేను లాందరువంటి ప్రకాశంతో వెలిగే లాందరును భారతగ్రామ గృహ పరిశ్రమల సంఘం వారు ప్రదర్శించారు. దీనికి 1 గంటకు 1¼ ఔన్సుల నూనె ఖర్చువుతుంది.

మందులను చేయడానికి కావలసిన వస్తువులుకూడా ప్రదర్శింపబడ్డాయి.

ప్రదర్శనశాలకు దగ్గరగా గాంధీజీ బహిరంగంగా ప్రతిరోజూ ప్రార్థనలు జరపడానికి ఒక ప్రత్యేక ఆవరణ నిర్మించబడింది.

★

కాంగ్రెసు నగరమంతటను, కుటీరాలలోను అనేకవందల ఎలక్ట్రిక్ దీపాలు అమర్చబడినాయి. చేరువునవుండే కొండల మీదినుండి చూస్తే కాంగ్రెసునగరు గొప్ప ప్రకాశవంతమగు గంధర్వనగరంలాగు కనపడుచున్నది.

★

## ఆదిమ వాసుల నృత్యగీతాలు

ఆదిమవాసుల తమనృత్యగీతవాదములచే ప్రజలను నానందింప చేస్తున్నారు. వీరు పాటలు పాడుచు కనుగూర్కి తిరిగిలేచి పాటలుపాడుదురు. కాంగ్రెసునగరులో గాంధీజీ ఒకవీధిలోకి పోగా ఆయన పాదస్పర్శచే పవిత్రమైన భూజరమును ముసలికాపు గుడ్డలోకట్టుకొని పోయెను. ప్రతిరోజూ నాయకులశిబిరంలో దేశసేవకులు వంతులు మార్చుకొను ఉత్సవము కన్నుల పండువుగా వుండును. సార్వభౌముని ప్రసిద్ధనగరము బకింగ్ హాం పాలెసులో జరుగు ఉత్సవాన్ని జ్ఞాపకానికి తెస్తూవుంటాయి.

★

ప్రజలు వీధులలో నడచునపుడు నిర్ణీత నియమాలు పాటింపవలసియున్నది. లేనిచో సరియైన మార్గము చేరుకోవాలంటే చాలాదూరం మరలి వెనుకకుపోవాలి.

★

## ప్రయాణీకుల సత్యాగ్రహం.

తాతానగర్ స్టేషన్‌వద్ద స్పెషల్ ట్రెయినులో రాంఘర్‌కు బయలుదేరిన ప్రయాణీకులకు స్థలం లేకపోయింది. అందుమీదట ప్రయాణీకులు రైలును కదలనివ్వకుండా ఇంజనుఎదుట కూర్చొని సత్యాగ్రహం ఆరంభించారు. రైల్వేఅధికారులు వారికి సమాధానం చెప్పి ఆరైలును వెళ్లిపోనిచ్చి రెండవరైలు వేశారు.

★

## ఇండూరునుంచి దొంగలు.

కాంగ్రెసుసమయంలో దొంగతనాలు చేయడానికిగాను ఇండూరునుంచి దొంగల ముఠా వచ్చింది ప్రజలు విడిచిపెడ్తున్న బట్టలు, సొమ్ము ఇతర సామానులను వుంచి స్నానానికి నదిలోనికి వెళ్లినపుడు దొంగతనం చేయడానికి వీరు కనిపెట్టుకొనివుంటారట. పోలీసువారు 18 మందిగల జట్టును పట్టుకోగా వారివద్ద 4 చేతి గడియారాలు, 4 పౌంటెన్ పెనాలు, అనేక యితర సామానులు, రు 500 రొఖం వుండినవి.

## నవ్యమానవ సభ్యత ఏలా వుండాలి?

"నవ్యమానవ సభ్యత ఎలా ఉండాలి" అనే విషయం గురించి 11 తేదిన కొవ్వూరులో చర్చ ప్రారంభింపబడినది. శ్రీయుత వంకేశ్వర శర్మగారు చర్చనుప్రారంభిస్తూ ప్రస్తుతం జరుగుచున్న యుద్ధపుఘోరాలు వెల్సుపండితుని వ్యాససారాంశాలను తెలిపి నవ్యమానవ సభ్యత ఎట్లుండవలెనో ఆయన ప్రతిపాదించిన ప్లానులను వివరించిరి. విశ్వమంతయు ఒక్క ఆత్మస్వరూపమే అను ఆధ్యాత్మిక సాంప్రదాయములో పుట్టి పెరిగిన భారతదేశము భారతిని విశ్వమయంగా ఉపాసించుచున్న రవీంద్రుని అహింసా సాధనాలవలన మానవ కల్యాణమును చేకూర్చుటకై వాస్తవిక జగత్తులో ప్రశంసనీయంగా పరిశోధన చేస్తూన్న గాంధీజీకన్న భారతదేశమే నవ్యమానవ సభ్యతా సిద్ధికి అధికముగా తోడ్పడగలదని తెలిపిరి. వెల్సుగారు మున్నగు పండితులు చేసిన ప్రతిపాదనలను, వాటిపై వ్యాఖ్యానలతో శ్రీ శర్మగారు ముందు వ్యాసరూపంగా ఆంధ్రలోకానికి సమర్పించుకొంటారు.

ఈచర్చా సందర్భములో జాగ్రత వహించడానికి యీ క్రిందివారితో ఒక ఉపసంఘము ఏర్పడింది. మున్ముందు యిందును గూర్చి, ఒక సమావేశముకూడ జరిగి, దానివలన తేలే ఫలితాలను, ఆంధ్రుల కానుకగా వెల్సు పండితునకు పంపుతారు.

### ఉపసంఘ సభ్యులు.

(1) శ్రీయుత ర. వంకేశ్వర శర్మగారు (రాజ్యాంగ వివేకాదిగ్రంథకర్త, (2) యస్. జగన్నాథరావుగారు ఎల్. ఎల్. బి. (సుప్రసిద్ధ కాంగ్రెసు ప్రముఖులు) (3) టి.ప్రకాశరాయుడుగారు యమ్.ఏ. (4) యస్. లింగయ్యగారు బి.ఏ. బి. ఎల్. (5) కె. పురుషోత్తంగారు ఎం. ఏ. ప్రిన్సిపాలు ఆ. గ. విద్యాపీఠం. (6) చామర్తి సత్యనారాయణగారు బి. ఏ. బి. యి. డి (సెక్రటరీ ఆంధ్రసంఘం.) (7) బి. యస్. మూర్తి గారు యమ్. యల్. ఏ.

—స్వ. విలేకరి.

---

కార్వేటినగరం రాజాగారగు రాజా వేంకట పెరుమాళ్ రాజాగారు 13 తేది రాత్రి రెండు గంట వైద్యశాలలో మరణించిరి.

---

## త్రిపురినుండి రాంఘర్ వఱకు సింహావలోకనం.

4-వ పేజీ కొరవ.

ఫిబ్రవరినెలలో రాంఘర్ కాంగ్రెస్ ఎన్నికలు జరిగినాయి. కాంగ్రెసు అధ్యక్షతకు అబ్దుల్ కలామ్‌ఆజదు, యం. యన్. రాయిగారిలుపోటీచేయగా ఆజదు గారుఅత్యధిక మెజారిటీతో గెల్చారు.

★

వర్కింగుకమిటీ పాట్నాలో సమావేశమై బ్రిటిష్ ప్రకటనలు సామ్రాజ్యవాదతత్వ పూరితమైయున్నాయనీ, సామ్రాజ్యతత్వ పూరితమైన యుద్ధంలో ఇండియా పాల్గొనజాలదనీ, ఇండియా భావిరాజ్యాంగాన్ని కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీయే నిర్ణయించాలని తీర్మానాలు గావించింది.

ఇండియారక్షణ చట్టంక్రింద దేశంలో అరెస్టులు జాస్తి అయిపోతున్నాయి. రాంఘరు కాంగ్రెసు దీనికి సరియైన జవాబు చెబుతుందని దేశమంతా ఎదురుచూస్తున్నది.

# మళ్లీ పెళ్లి

సంగం జానకిరామయ్య.
బి. ఏ., బి. యల్.,

సర్వతోముఖమై నిర్దుష్టమైన సాంఘికచిత్రాలను సృష్టించవలెనంటే ఈ కాలంలో చాలా కష్టతరమైన విషయం. ఎందువల్లనంటే ఇది మనుష్యవ్యవహారానికి సంబంధించిన విషయం, దేవతా విషయం కాదు. ఏ కృతయుగంలోనో పాలించిన చక్రవర్తుల విషయంకాదు. "ఈపురవైభవ మెన్న నద్భుతము" అని నలమహారాజు చిందులు త్రొక్కితే మనకదో వింతగా కన్పించదు. పాము కఱచిన లోహితాస్యుడు "జాగర్యోనని కొట్టునో గురుండెచట" యను సీసపద్యమును రాగయుక్తముగా జరిపిన "Once more" అనుటకు కూడా మన కలికాలపు కఠినహృదయాలు ఒప్పుకుంటవి. అవొక పాములు, అవొక కాటు. ఇదే పాముకాటు సాంఘికచిత్రంలో తటస్థిస్తే అదే లోహితాస్యుడు చొంగవేసి చచ్చినట్లు పరుండాలి, ప్రక్కనున్న బాలుడు సమీపంలోవుండే రైలుస్టేషనుకు వెళ్లి పాముల వరసయ్యకు టెలిగ్రాం పంపాలి. స్టేషనుమాస్టరువద్ద పాటగాని పద్యంగాని పాడితే పిచ్చివెధవలనో బిచ్చగాండ్రనో చెప్పవచ్చునంటాడు. అదొక లోకం. ఇదొక లోకం. అదొక ఫక్కి. ఇదొక ఫక్కి. ఇక్కడ పగలైతే అక్కడ రాత్రి. అక్కడ మనుష్యులు బుర్ర క్రిందపెట్టి నడుస్తారు, గిరీశం చెప్పినట్లు.

పండుగనాడుకూడా పాత మొగుడేనా అన్నట్లు డబ్బిచ్చి కొనుక్కున్న తెరమీది చిత్రాలకు కూడా వ్యవహారం మాటల్లోనేనా అనుకొనే మనం పోషించవలసిన చిత్రాలల్లో పాటల్లేకపోతే ఏలాగు చెప్పండి. స్వాములవారు శలవిచ్చినట్లు అట్టిచిత్రాలు ధర్మార్థ కామ మోక్షమను చతుర్విధ పురుషార్థాలలో ధర్మం, మోక్షము మాత్రం సాధించగలవు, అర్థాన్ని సాధించలేని చిత్రాలు ఎందుకో చెప్పండి.

మళ్లీ పెళ్లి బాగుందని ఒకమతం, బాగులేదని ఒకమతం, సూక్ష్మంగా విచారిస్తే రెండుమతాల్లో సత్యముంది, బాగుందని చెప్పేవారు చెప్పేదేమంటే! పాత్రధారులందరు ఆయా పాత్రలను నిపుణతతో నిర్వహించారు. మట్లు బాగులేకున్నను పాటలు శ్రావ్యంగానే పాడారు. అంతర్నాటకం తప్ప మరొక అనవసర ప్రసంగంలేదు. ప్రధానపాత్రలయొక్క నటనలో ఎంతచూచినా ఒక్కలోపమైనా లేదు. సుందర్రావు చిరుబొజ్జ విషయంలో తప్ప నటకుల నిర్ణయం బాగానే వుంది అనే ఇత్యాదులు. ఇక బాగులేదనే మతం వారు చెప్పేదేమంటే:- (1) ఏ భజనపరులకో, గాయత్రోగికో తప్పతక్కినవారికి పాటలు, పద్యాలు ఎందుకండీ? ఏ నిరుద్యోగపు పట్టభద్రుడికైనా ప్రక్కయింటిసుర్రి విధవరాలిని కామించే ఉద్యోగం దొరికితే డైలాగ్సు పాడుతాడా? ఏదో ఒంటరిపాటున వున్నప్పుడు కూనిరాగాలు తీస్తాడు గాని. పోనీలెండి ఇంతమాత్రం లోపంచేస్తే చేశారుగాని ప్లీడరుకు ఆయన భార్యకు కూడా పాటలు, పద్యాలు పెట్టలేదు. అంతే చాలు.

(2) ఇందులో అంతర్నాటకం కేవలం అప్రసంగంగాదా? ఈకాలపునాటకప్రదర్శనాలపై నవ్వుతీయాలంటే ఒక చిన్న ప్రహసనాన్ని తయారుచెయ్యండి. కాంప్లిమెంటరీ టిక్కెట్లు ఇచ్చిన పత్రికావారినే ప్రదర్శనంలో ఒకరంగం చూపించకపోయిందేనా? ద్వ్యాభ్యాసమేతంగా కథకున్న ఈ అంతర్నాటకానికిన్నీ యేమీసంబంధంలేదుకదా?

(3) కథావిధానంలో ఒకలోపముంది. బర్మా బ్యాంకును కొల్లగొట్టిన నేరంతో పరారియైన ఒక మాంచి తెలివిగల నేరస్థుడు. దివామైథున స్వామికాదు. కలియుగానందస్వామి ఎడిటరు అను పేరుతో ఒకగ్రామం ప్రవేశించాడు. సనాతన ధర్మమును ముముక్షువుల కుపదేశింపుచు వారుచేయు భిక్షలగైకొనుచు, పూర్వసువాసినీగణసేవితుడై కాలం గడుపుచున్నాడు. ఉపవాసులును తినే శరీరంకాబట్టి ఏదో శాస్త్రవచనగానే వెంకమ్మతో. సుఖంగా కాలం గడిచిపోతున్నది. పారిపోయి మారువేషంతో సంచరించేవాంగ, కాలపితంగుల్లపై కార్యం వహించి విరోధిబలగాన్ని వృద్ధిచేసుకుంటాడా? సుందర్రావు పై కేసు బనాయిస్తాడా? ఎవరెల్లా చస్తే తనకేమి తన అజ్ఞాతవాసానికి లోటురాకుంటే. ఈనకే సహాలనం స్వాభావికం కాదుగదా? పైగా బదరీనారాయణలో తగులుకొన్న ఆషాడభూతి ఒకవంక తన పూర్వాశ్రమాన్ని జ్ఞాపకపరుస్తున్నాడుగదా?

(4) వెంకట్రావు కమల ఒకరినొకరు ప్రేమించారు. కమల అన్న సుందర్రావుకు ఆ దాంపత్యం ఇష్టమే. ఇదంతా నవనాగరిక సంఘం వేశ్యాభ్రాతవలె సుందర్రావు వకాలతుతీసుకొని చెల్లెలితరఫున ప్రపోజు చేసేదానికంటే వెంకటరావు, కమల మాట్లాడుకొని వివాహమాడడానికి తీర్మానించుకొని ఆ నిర్ణయం వెంకటరావే సుందర్రావుతో చెప్పి అంగీకారాన్ని పొందియుంటే బాగుంటుంది కదా?

(5) కారాగృహంలో వుండే ఖైదీలకు పాటలెందుకండీ? అందరు ఖైదీలకు గడ్డంపెరిగితే సుందర్రావుగారికెందుకు పెరగలేదు? వీరు గ్రాడ్యుయేటని A క్లాసు యిచ్చారా? ఇస్తే చెట్లకు నీళ్లు పోయడమెందుకు? కైలు దరసు ఎందుకు?

(6) బర్మాదేశంనుండి తప్పించుకొని తప్పించుకొనివచ్చిన నేరస్థుణ్ణి సి.ఐ.డి.ఆఫీసరువారంటుమీద పోల్చి అరెస్టుచేస్తే యిక్కడ కోర్టులో చార్జిషీటు దాఖల్ చేసేదేమిటి? స్వాములవారు కోర్టుకురావడమెందుకు? అనే మొదలైనవి.

ఇక నేను చెప్పేదేమిటంటే మొత్తానికి ఇంతకు ముందువెలువడిన ఆంధ్రసాంఘిక టాకీలకంటే ఇదే ధర్మ అర్థ పురుషార్థ సిద్ధికి ఎక్కువగా వుపకరిస్తుంది. పాటల మట్లు బాగాలేవు కాని పాట శ్రావ్యంగా వున్నది. శాస్త్రులవారు తీర్చిదిద్దిన రంగస్వామి నటన అద్భుతంగావుంది. పాటకూడాపాడి కళాప్రపూర్ణులనిపించుకున్నాడు సమాహాధ్యాయి వరదరావు. రామచంద్రమూర్తి, పెల్లంకొండ సుబ్బారావు స్టైలో పాడిన పద్యంమాత్రం శ్రావ్యంగావుంది. పట్టపగటింటి సూర్యునివలె నాట్యరంగమున మిట్టపడు మదపుటేనుగును పట్టి, బంధించి, మచ్చిక జేసి 70 ఏండ్ల ముదుసలిని చేసినాడు డైరక్టరు. అభావ చేష్టలతో నారితేరిన కాంచనమాలకు మబ్బుగప్పిన చంద్రమండలమువలె వైధవ్యమిప్పించినాడు. ఒకరకం మళ్లీపెళ్లి మంచిదనిన్నీ, ఇంకొకరకం మళ్లీపెళ్లి మంచిది కాదనిన్నీ యీ ఫిలిం బాగా బోధించింది.

తగిన నటకుల నేరికొని, తర్ఫీదుచేసి, పాటలు పద్యాలు లేకుండా అప్పారావు గారి కన్యాశుల్కాన్ని ఫిలింతీయుమని నా సలహా.

# లఘు విమర్శలు:

—పి. వి. యస్.

## గాంధిజీ హృదయపరివర్తనం:

బ్రిటిషు ప్రభుత్వానికీ, కాంగ్రెసుకు రాజీ కుదర్చడానికి గాంధిజీ సర్వవిధాలా ప్రయత్నించాడు. కాని బ్రిటిషువారిలో యేమాత్రం మార్పు కనబడనందున గాంధిజీకి విసుగెత్తి తన అభిప్రాయం మార్చుకొన్నాడు. ఈ విషయం గత వారహరిజనవ్యాసంలో గాంధిజీ స్పష్టపరిచాడు. సామ్రాజ్యమునంటి తొలగిపోవు హక్కుతో అధినివేశ ప్రతిపత్తి యొసంగినట్లయితే అంగీకరిస్తానని 1937 లో పోలక్ గారికి ఉత్తరమువ్రాసిన గాంధీ, నేడు వెస్టుమినిస్టరు స్టాచ్యూటురకపు అధినివేశ ప్రతిపత్తికూడ భారతదేశానికి తగదనీ, ఇతరులు జోక్యంలేకుండ భారతీయులు తమ రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించుకొనే అధికారాన్ని బ్రిటిషువారంగీకరించాలనీ వ్రాశాడు.

★

## సత్యాగ్రహము:

ఇటీవల గాంధిజీ గావించే ప్రకటనలను పరిశీలిస్తే త్వరలోనే సత్యాగ్రహము ప్రారంభించడానికి గాంధిజీ వుద్యుక్తుడైనట్లు కనపడుచుంది. అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి జయప్రకాశ్ నారాయణను ఇండియా డిఫెన్సు ఆక్టుక్రింద అరెస్టుచేసినందుకు విమర్శిస్తూ ఈ నెల 16 తేది హరిజనపత్రికలో వ్రాసిన వ్యాసములో యిల్లా వ్రాశాడు—"మొదటిసారి సత్యాగ్రహం మహమ్మదాలీ, షౌకతాలీ గార్ల అరెస్టుతో ప్రారంభమైంది. అలాగే ఇప్పుడు నారాయణగారి అరెస్టుతో ప్రారంభం కావాలని ప్రభుత్వంవారి వుద్దేశ్యమా? లేక ఇది ఎవరో ఒక వుద్యోగి తెలివితక్కువవల్ల జరిగిందా? ఇదొక వుద్యోగి తెలివితక్కువ వల్లనే జరిగివుంటే అధికారులు నారాయణగారిని వెంటనే వదిలివేసి తమ తప్పును దిద్దుకోవాలి"-

ప్రభుత్వంవారు జయప్రకాశ నారాయణను యింతవరకు విడుదలచేయనూలేదు, గాంధిజీ ప్రకటనకు ఏలాటిజవాబు ప్రకటించలేదు. కాబట్టి గాంధిజీ చేయునదేమియునువది నేటిప్రశ్న.

ఆదేతేది హరిజనపత్రికలో ఇంకోవ్యాసంలో ఈవిధంగా వ్రాశాడు:—"భారతీయుల భవిష్యత్తును నిర్ణయింపవలసినవారు బ్రిటిషువారు కారు, భారతీయులని కాంగ్రెసువారనుచున్నారు. సరసమగు యీకోర్కెను అంగీకరింపనిచో కాంగ్రెసువారేమి చేయవలెను?"

విషయనిర్ణయసభలో గాంధిజీ గావించిన ఉపన్యాసంలో కాంగ్రెసుకమిటీలన్ని సత్యాగ్రహకమిటీలు గావాలనీ, తాను చెప్పినట్లు ప్రవర్తిస్తే ఒక్క నెలలోపుగనే తమాషా అంతా చూపుతాననీ అన్నాడు.

కాబట్టి గాంధిజీ సత్యాగ్రహం ఆరంభించే ప్రయత్నంలోనే వున్నాడని తెలుస్తున్నది.

★

## వైస్రాయికి కాంగ్రెసు తీర్మానం:

పోరాటం ఆరంభించబడుతుందని నమ్మడానికి మరికొన్ని కారణాలు కూడా వున్నాయి. 1930 లో గాంధిజీ దండీయాత్ర సాగించడానికి ముందు కాంగ్రెసు నిశ్చయాన్ని వైస్రాయికి తెలియజేయుడానికి రెజినాల్డు రైనాల్డ్సు ద్వారా ఒకలేఖ పంపాడు.

1932 లో గాంధిజీ లండను నుండి ఇండియాకు మరలవచ్చిన తరువాత వైస్రాయి వెల్లింగ్డన్ ప్రభువుగారికి కాంగ్రెసు తీర్మానాన్ని అందజేశాడు.

ఈమాటు రాంఘర్ కాంగ్రెసు తీర్మానం అధ్యక్షుని ద్వారా అధికారరీత్యా వైస్రాయికి అందజేయ బడుతుందని తెలుస్తున్నది. దీనివల్ల సాంప్రదాయ ప్రకారం మరల పోరాటం ఆరంభించబడుతుందా అని వూహించవల్సింది.

★

## ప్రభుత్వ ముందడుగు:

ప్రభుత్వంవారు అనేక రోజులనుండి వరుసపెట్టి అరెస్టులు సాగిస్తున్నారు. కమ్యూనిస్టు నాయకులను నిర్బంధం చేయవలసిందని ప్రకటించారు. దీనివల్ల కాంగ్రెసుపోరాటం తప్పక ఆరంభిస్తుందని నిశ్చయించుకొని, ప్రతిఘటించడానికి ప్రభుత్వం తయారుగా వున్నదన్నమాట.

★

## రాంఘర్ వాన:

ఉదయం జరిగిన బోసుగారి గారి ప్రతికూలసభ వానలేకుండా నిర్విఘ్నంగా జరుగడమున్ను, కాంగ్రెసుమహాసభ కుంభవర్షంవల్ల భగ్నం కావడమూనా? రాజీప్రతికూలసభవారు మైనారిటీ కాబట్టి దేవతలు చల్లనిచూపు చూచారు. కాబోలు!

గాంధిజీదీనికికారణంఏమన్నాడంటే ఇకముందు స్వాతంత్ర్యం పొందాలంటే ప్రజలు యెన్ని బాధలుపడాలో భగవంతుడు యీవిధంగా రుచి చూపుతున్నాడన్నాడు. కుంభవర్షం కురిసినా కాంగ్రెసు పెండాలులోనుంచి ఒక్కరుకూడా కదలలేదు కాబట్టి గాంధిజీకి పరమానందం కలిగివుండాలి.

★

## అజదు సర్వీసు:

నేటి కాంగ్రెసు అధ్యక్షుడంటే ఎవరనుకుంటారో? 1923 లో అసాధార కాంగ్రెసుమహాసభకు అధ్యక్షత వహించి, ఆనాటినుండీ వర్కింగు కమిటీ సభ్యత్వం కలిగివున్నాడు. ఇకన 8 ఏండ్లు పోతే సిల్వర్ జూబిలీ పండుగను చేసుకోవచ్చు.

★

## ఈమాటు ఏమౌతుంది?

త్రిపురి కాంగ్రెసులోగాని, రాంఘరు కాంగ్రెసులోగాని ఒక్కతీర్మానమే గావించబడింది. త్రిపురి తీర్మానం ఫలించి ఒక్క నెల రోజుల లోనే బోసు అధ్యక్షత పదవికి రాజీనామా యిచ్చాడు. రాంఘుర్ తీర్మానం బ్రిటిషు ప్రభుత్వంపై గురిచేయుబడింది. గత సంవత్సరం మాదిరే నెలలోపుగ ఫలిస్తుందా?

★

## సమ్మెలు:

దేశీయ అవసరాలకోసం విదేశాల్లో కార్మికులు శెలవులుకూడా త్యాగంచేసి, ఎక్కువ గంటలు పనిచేస్తూంటే భారతదేశంలో సమ్మె నినాదాలు మార్మ్రోగుచుండడం విచారకరం.

కొరవ 8 వ పేజీలో—

నమ్మకమైన నగల వర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

# రాజీ ప్రతికూల మహాసభ

## సుభాసుబోసు అధ్యక్షోపన్యాసం.

కాంగ్రెసు మహాసభ జరుగు సమయాన్నే 19 తేదీన రాజీప్రతికూల మహాసభ నొకదాన్ని కాంగ్రెసునగరుకు కొద్దిదూరంలో సుభాసుబోసు యేర్పాటు చేసినాడు. 2 లక్షల ప్రజలు కూర్చొన డానికి వసతిగల ప్రత్యేక పెండాలు వేయబడింది. ఈ మహాసభకు అధ్యక్షులు సుభాసుబోసుగారు, ఆహ్వాన సంఘాధ్యక్షులు స్వామి సహజానంద సరస్వతిగారు.

సుభాసు బోసుగారు 18 తేదీన కలకత్తా నుండి రాంచీరోడ్డు రైలుస్టేషనుకు వచ్చారు. ఆం. సంఘాధ్యక్షుడు స్వామి సహజానంద గారును, ప్రజలున్ను స్టేషనువద్ద స్వాగత మిచ్చారు. అత్యద్భుతంగా అలంకరింపబడిన యెడ్లబండిలో, గొప్ప వూరేగింపుతో రెయితునగరానికి తీసుక వెళ్లారు. 100 మంది సైకిళ్లమీద ఎక్కిన వారు కాంగ్రెసుపతాకము లెత్తుకొని ఊరేగింపు ముందు నడిచారు. తరువాత కిసానులు నడచిరి. వీరివెంట ఎడ్లబండిలో సమాధాన వ్యతిరేక ప్రతినిధులు వచ్చారు. వారివెంబడి మరికొందరు కిసానులు, ఆదిమవాసులు పాడుకుంటూ వచ్చారు. అధ్యక్షుని రథము ఎర్రని గుమ్మటము పూలతో అందంగా అమర్చబడింది.

ఆహ్వానసంఘాధ్యక్షుడు స్వామి సహజానంద సరస్వతిగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసు వర్కింగు కమిటీవారు పాట్నాలో గావించిన తీర్మానాన్ని తీవ్రంగా విమర్శించాడు. గాంధిజీ కడపటి హరిజనవ్యాసం పోరాటానికి ఆశలన్నిటినీ పోగొట్టిందనీ, ఏకవ్యక్తి నాయకత్వం తుట్టతుదకు గందరగోళంగా అంతంకాక తప్పదనీ, అలాంటి నాయకత్వంమీద దేశం ఆధారపడడం ఉపద్రవమైన విషయమనీ తెలిపినాడు.

### బోసు అధ్యక్షోపన్యాసం.

అతివాదులలో ఒకపక్షంవారు యీ సమావేశాన్ని బహిరంగంగా నిరశిస్తూ, దానిని భగ్నపరచడానికి కూడా ప్రయత్నించడం అన్నిటికంటే ఆశ్చర్యంగానూ, వినాశకరంగానూవుంది. కాని యీలాంటి విచిత్ర పరిణామాలు దేశచరిత్రలో క్రొత్తకాదు.

వర్కింగుకమిటీ పాట్నా తీర్మానం రాజీ ప్రతికూల వైఖరిని అవలంబించినటుల మనదృష్టికి కనిపించేలాగు చేయబడింది. ఇటీవల గాంధిజీ శాసనోల్లంఘనం గురించి గావించిన ప్రకటన యిప్పుడు పోరాటానికి సమయం వచ్చినట్లు మనకేవిధమగు ఆశకూడా చూపదు. ఇంతకూ ఆరు మాసాల నుండి అతివాదుల ఒత్తిడి లేకుంటే పాట్నాతీర్మానం వంటిదికూడా జరిగియుండేదికాదేమో.

సామ్రాజ్య తత్వంతో రాజీపడే ఆలోచనలన్నిటిని పూర్తిగా విడిచిపెట్టినట్లు కాంగ్రెసు వర్కింగు కమిటినుండి ఒక విస్పష్టమైన అసందిగ్ధ ప్రకటనకోసం దేశం ఎదురు చూస్తుంది. ఇటువంటి ప్రకటన ఎపుడు వస్తుందో?

కాంగ్రెసే అన్నిటికన్నా పెద్దదగు రాజీప్రతికూల సమావేశమనడం పరిహాసాస్పదముగు విషయం. యుద్ధమారంభమైన నాటనుండి కాంగ్రెసు కమిటీ ఒక కృత్రిమ కాన్‌స్టిట్యుయంటుఅసెంబ్లీ కోసం తనకోర్కెను ప్రకటిస్తూ అసలు ప్రధాన సమస్యను అనగా పూర్ణ స్వరాజ్య కోర్కెను వెనుక పెట్టినది.



బ్రిటిషుప్రభుత్వం కాంగ్రెసును ఎక్కువగా పాటించడం మానివేసి, కాంగ్రెసువాదులు ఎంత తీవ్రంగా మాట్లాడినా, పోరాటానికిమాత్రం దిగరనే అభిప్రాయపడుతున్నారు. గడచిన 6 నెలల నుండీ మనం మాటలతోనే వారికి ఒత్తిడి చేశాము. అందుకు వారు హిందూ, ముస్లిం సమస్య నిలిచివున్నంతకాలం పూర్ణస్వరాజ్యం ఆలోచించవలసింది కాదని జవాబిచ్చారు.

గత సెప్టంబరు నెలనుండి భారతదేశం మునుపెన్నడు అనుభవించలేనట్టి విషమావస్థలో వుంది ప్రజల మనస్సులు, సందేహానికి, జంకుకు లోబడిపోయినాయి. మొట్టమొదటి నాయకులే ఇందుకు లోబడి పోవడంచేత యీసంశయ వాతావరణం దేశమంతటా ప్రాకిపోయింది.

ఇప్పుడు మనం నూతన శకాన్ని ప్రారంభిస్తున్నాము. సామ్రాజ్య తత్వయుగం అంతమై స్వాతంత్ర్య, ప్రజాస్వామిక, సామ్యవాదయుగం ప్రారంభం కాబోతున్నది. కాబట్టి నేడు భారతదేశం రెండుత్రోవలకు మధ్యలోవుంది. ఈ సందిగ్ధావస్థలో మనం ఆత్మవిశ్వాసాన్ని పోగొట్టుకుంటే గొప్ప అనర్థం వాటిల్లుతుంది.

నేడు మననాయకులు ఒక నిశ్చయానికి రాలేకుండా వూగులాడుతున్నందున కొందరు అతివాదులలో ఏకమత్యం చెడిపోయి, ధైర్యంతో జాతీయ పోరాటం నడపవలసిన అవసరాన్ని మరచిపోయినట్లు కనుపిస్తున్నది. అతివాద శక్తులకు నేడు కఠినపరీక్ష రాబోవుచున్నది. ఈ పరీక్షకు నిలువజాలనివారు నిజమైన అతివాదులు కారని తెలిసిపోతుంది.

మన ప్రస్తుత వుద్యమం సామ్రాజ్య తత్వాన్ని అంతం చేసి జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించడమే. రాజీ పడగోరుచున్నవారు అతివాదులు యెంతమాత్రం కాజాలరు.

భారతదేశం యింకా మితవాదుల చేతి క్రిందనే వుంటుందా లేక అతివాదతత్వానికి బక్కసారిగా మారుతుందా అనేదే నేటిసమస్య.

రాజీ పడడానికి ఇంకా ఆలోచిస్తున్నవారు ప్రస్తుత ఐర్లాండు చరిత్రనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. సామ్రాజ్యతత్వంతో రాజీపడినయెడల భారత దేశంలో సామ్రాజ్య తత్వ ప్రతికూల జాతీయ పోరాటం త్వరలో అంతఃకలహంగా మారగలదు. కాబట్టి సమయం మించిపోకముందే మనం జాగ్రత్తపడి సామ్రాజ్య తత్వానికీ, దాని భారతీయ మిత్రులకు హెచ్చరిక చేయాలి.


# విడుదలకు సిద్ధంగావుంది

మెట్రో పాలిటన్ పిక్చర్సువారి సుప్రసిద్ధ తెలుగుటాకీ.




అత్యద్భుత నటనాకౌశల్యముకలిగి శ్రవణానంద కరంగా వుంది- హృదయాకర్షణగల పాటలు. గంభీరమగు ఆనందదాయకమగు సంభాషణలు గలవు- చూచి ఆనందించవలసిన అసమానరమణీయమగు దృశ్యాలు ఎన్నోగలవు.

తారాగణమా? సుప్రసిద్ధమైనది:- భానుమతి, పుష్పవల్లి, సుభద్ర, కల్యాణి, శ్రీనివాసరావు, నారాయణరావు, కామేశ్వరరావు, సుబ్బారావు, శివరావు ఇతరులు—

## మీ అభిమాన థియేటర్లలో

విడుదల తేదీ ఎదురు చూడండి

డైరెక్టరు: సి. పుల్లయ్య- ప్రొడ్యూసరు: బి. యల్. ఖేంకా.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:—

గుడ్విన్ పిక్చర్సు కార్పొరేషన్, బెంగుళూరు సిటీ.

## నెల్లూరు - చిత్తూరు - కడప జిల్లాల ఆదివెలమ సంఘం.

—:o:—

మార్చి నెల 1 తేదిన కడపజిల్లా ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన మహాసభలో యీ క్రిందివారిని స్థాయిసంఘమున కెన్నుకొనిరి.

అధ్యక్షులు రాజేంద్రరావుగారు, ఉపాధ్యక్షులు యస్. వెంకటనర్సయ్యనాయుడుగారు. గ్రిద్దలూరు రామయ్యనాయుడుగారు. ఈదూరు పిచ్చయ్యనాయుడుగారు, ప్రధాన కార్యదర్శి. గ్రిద్దలూరు వెంకట చలపతినాయుడుగారు, సం॥ కార్యదర్శులు కె. పి. ధర్మయ్య - నెల్లూరు వెంకట్రామానాయుడుగారలు, కమిటీ సభ్యులు:— (1) ఆకేపాడు కోదండరామయ్య (2) యస్. వెంకటనర్సయ్య (ప్లీడరు) (3) సోమరాజుపల్లె రాఘవులునాయుడు (4) రాయసం రామయ్య (5) కె. వెంకటయ్య, బి. ఎ. (6) మైలపల్లి రామయ్య (7) పెనుబల్లి చెంచయ్య (8) పెనుబల్లి రామకృష్ణయ్య (9) దువ్వూరు బస్వినాయుడు (10) కొల్వ వెంచలునాయుడు (11) పెద్దూరు రామసుబ్బయ్య (12) యస్. కృష్ణయ్యనాయుడు (13) తూపిలి రంగనాయకులునాయుడు (14) వల్లటూరు నరసింగరావు (15) వల్లటూరు కోండయ్య (16) పెన్నేపల్లి చెంచుసుబ్రహ్మణ్యం (17) రాయసం సుబ్బరామయ్య.

ఈ సంఘాన్ని రిజిష్టరు చేయించుటకు యీ క్రిందివారిని ఉపసంఘంగా వేయబడినది. (1) బి. వి. చలపతినాయుడు (2) జి. రాజేంద్రరావు (3) ఈదూరు పిచయ్య (4) యస్. వి. నాయుడు (5) నెల్లూరు వెంకట్రామానాయుడుగారలు.—

—ప్రధాన కార్యదర్శి.

— —

12 తేదీన రాత్రి 10 గంటలప్పుడు శ్రీ ... ఆగ్నేయంలో సముద్రంలోనుంచి నీరు 16 అడుగుల మట్టుకొలతగల ఒక నీటిస్తంభంలాగు లేచి ఆకాశం అంటింది. దీని డయామీటరు 5 అడుగులు. అరగంటసేపు యీ విధంగానే వుండినది.


# శ్రీ కురుకూరి సుబ్బారావుగారి అధ్వర్యమున తయారైనది:



భవాని వారి

# చండిక

కన్నాంబ
లలిత
గగ్గయ్య
లక్ష్మయ్య
ఆరణి
మునుకుట్ల

డైరెక్టరు
ఆర్. ప్రకాష్

★ ★ ★

ఒక్క స్త్రీ శక్తిని అరికట్టడానికి,

వీరాధి వీరులగు రాజులు
విక్రమసింహులగు సైనికులు
పరాక్రమ వంతులగు ప్రజలు
పడినపాట్లు చూడండి

✻

ఏప్రియల్ 12 తేదీన ఆంధ్ర దేశమందలి పన్నెండు కేంద్రాలలో ఒకేనాడు ఒకే సమయంలో విడుదల గాబోతుంది

✻

బెజవాడ - - - - - దుర్గాకళామందిరం
తెనాలి - - - - సత్యనారాయణటాకీస్
విజయనగరం - - - -శ్రీకృష్ణాసినిమా
ఏలూరు - - - - - -రామకృష్ణాటాకీస్
కాకినాడ- - - - - - - - -క్రౌన్ టాకీస్
బందరు - - - - - -బృందావన టాకీస్
సికింద్రాబాద్ - - - - రాజేశ్వరీ టాకీస్
బెంగుళూరు - - - - - -సాగర్ టాకీసు
నెల్లూరు - - - - - -వినాయక సినిమా
విశాఖపట్టణం - - - - పూర్ణాథియేటర్

✻

— తారాగణం —

కన్నాంబ, లలితాదేవి, వై. రాజు, గగ్గయ్య
రాఘవాచారి, ఆరణి, చంద్రమౌళి,
— మొదలగువారు. —

✻

ప్రొడ్యూసర్సు: భవానీ పిక్చర్సు,
బెజవాడ — నెం. 5 డాక్టరు నాయర్ రోడ్డు, త్యాగరాజనగరం మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్సు: సరస్వతీటాకీసు లిమిటెడ్,
బెజవాడ.


Printer, Publisher, and Editor: N.V.Ramnaidu, Zamin Ryot Power Press, 168 Dandavari St., Nellore.